LGTV

# లోకల్ గైడ్

జాతీయ దినపత్రిక

LOCAL NEWS GOBAL FOCUS

తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్

ప్రచురణ :, తెలంగాణ సంపుటి 14, సంచిక ,239 పేజీలు -12 సోమవారం -29 - జూన్ - 2026 వెల రూ.2/-

PUBLISHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal,



లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094




## జులై 2న జీరాంజీపై తుది నిర్ణయం

- వీబీజీ రాంజీ చట్టాన్ని అమలు చేయకపోతే, కేంద్రం ఉపాధిహామీ పథకానికి సంబంధించిన నిధులను నిలిపివేసే అవకాశం ఉంది
- ప్రత్యేక చట్టం, ఇతర ప్రత్యామ్నాయాల పరిశీలన
- "వీబీజీ రాంజీ చట్టాన్ని న్యాయ, రాజ్యాంగపరంగా వ్యతిరేకించాలని తీర్మానించాం
- ఉపసంఘం సమావేశంలో మంత్రుల వెల్లడి

హైదరాబాద్: తెలంగాణలో జీరాంజీ పథకం అమలు మిగతా 2 లో

## స్థిరంగా బంగారం ధరలు.. తెలుగు రాష్ట్రాల్లో రేట్లు ఇలా!

భారత మార్కెట్లో స్థిరంగా బంగారం, వెండి ధరలు



2లో

హైదరాబాద్‌లో రూ.1,43,950 వద్ద 24 క్యారెట్ల బంగారం రూ.1,31,950 వద్ద కొనసాగుతున్న 22 క్యారెట్ల పసిడి కిలో వెండి ధర రూ.2,45,000 వద్ద నిలకడ

## శ్రీవారి సేవలో అనంత్ అంబానీ..

## టీటీడీకి రూ.27.5 కోట్ల భారీ విరాళం

తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న అనంత్ అంబానీ



2లో

టీటీడీకి రూ.27.5 కోట్లతో 25 ఎలక్ట్రిక్ బస్సులు విరాళంగా ప్రకటన

బస్సుల నిర్వహణ, డ్రైవర్ల జీతాలు కూడా తామే భరిస్తామని వెల్లడి

# అధికారులు ధైర్యంగా ప్రక్రియ పూర్తి చేయాలి

## సర్‌పై ప్రతిపక్షాలవి అనవసర ఆందోళనలు

- మజ్లిస్ పార్టీ కనుసైగల్లో సర్వే నడవదు
- గతంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు కూడా అనేకసార్లు జరిగింది
- అనర్హులు, చనిపోయిన వారి పేర్లు, డూప్లికేట్ పేర్లను ఓటర్ల జాబితా నుంచి తొలగించడమే దీని లక్ష్యం



హైదరాబాద్: కాంగ్రెస్, భారాసలు 'సర్' ప్రక్రియపై అనవసర ఆందోళన వ్యక్తం చేస్తున్నాయని, మజ్లిస్ పార్టీ కనుసైగల్లో 'సర్' నడవాలంటే కుదరదని కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. 'కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(సర్) ఓటర్ల జాబితాను మరింత పారదర్శకంగా, విశ్వసనీయంగా మార్చే కార్యక్రమం. ఇది గతంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు మిగతా 2 లో



## ప్రజావేదిక కూల్చివేతతోనే వైసీపీ విధ్వంసం మొదలైంది

- అమరావతిపై వైసీపీ కక్షగట్టింది: మంత్రి నాదెండ్ల మనోహర్
- అమరావతిపై వైసీపీ కక్షగట్టిందన్న మంత్రి నాదెండ్ల మనోహర్
- రైతులపైకి దండయాత్రలా వెళ్లి రాళ్ల దాడికి పాల్పడ్డారని ఆరోపణ
- అమరావతిలో పనులు వేగవంతం కావడంతో ఓర్వలేకపోతున్నారన్న నాదెండ్ల
- రాజధానిలో అలజడి సృష్టించేందుకు వైసీపీ కుట్ర చేస్తోందని ఆరోపణ

## ఫిఫా ప్రపంచకప్‌లో సంచలనం..

## 52 ఏళ్ల తర్వాత కాంగో తొలి చారిత్రక విజయం!

ప్రపంచకప్‌లో కాంగో తొలి చారిత్రక విజయం



2లో

ఉజ్బెకిస్థాన్‌పై 3-1 తేడాతో ఘన విజయం

గ్రూప్ దశ దాటి నాకౌట్‌కు అర్హత సాధించిన కాంగో

రౌండ్ ఆఫ్ 32లో ఇంగ్లాండ్‌తో తలపడనున్న ఆఫ్రికా జట్టు

# కువైట్, బహ్రెయిన్‌లపై విరుచుకుపడిన ఇరాన్..

ట్రంప్ హెచ్చరికతో యుద్ధ మేఘాలు!

అమెరికా స్థావరాలపై ఇరాన్ క్షిపణి దాడులు

కువైట్, బహ్రెయిన్ లక్ష్యంగా డ్రోన్ల ప్రయోగం

ఇరాన్ ఉనికిని తుడిచేస్తామన్న డొనాల్డ్ ట్రంప్

ప్రాంతీయ శాంతి ఒప్పందానికి తీవ్ర విఘాతం

ఢిల్లీ: పశ్చిమాసియాలో యుద్ధ జ్వాలలు మరింత తీవ్రరూపం దాల్చాయి. తమ భూభాగంపై అమెరికా జరిపిన వైమానిక దాడులకు ప్రతీకారంగా ఇరాన్‌కు చెందిన ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జిసి) సంచలన చర్యకు పూనుకుంది. కువైట్, బహ్రెయిన్ దేశాలలో ఉన్న మిగతా 2 లో





2లో

## గల్ఫ్ దేశాల్లో హై అలర్ట్

## గల్ఫ్‌లో సైరన్ల మోత..

- పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరోసారి తీవ్రరూపం దాల్చాయి
- దక్షిణ ఇరాన్‌లోని సిరిక్ , బందర్-ఎ-లెంగెహ్, ఖిష్మ్ ద్వీపం ప్రాంతాల్లో ఉన్న సైనిక లక్ష్యాలపై దాడులు
- జలసంధిపై తమ ప్రభావాన్ని వదులుకుంటే, అమెరికా మరోసారి దాడులు చేసేందుకు అవకాశం కల్పించినట్లే అవుతుంది
- ఇజ్రాయెల్--లెబనాన్ కాల్పుల విరమణ ఒప్పందంపై ఇజ్రాయెల్ జాతీయ భద్రతా మంత్రి ఇటమార్ బెన్-గ్వీర్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు



2లో

## జులై 15 నుంచి కొత్త ఆరోగ్య పథకం

- తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త..
- ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు మెరుగైన, నగదు రహిత వైద్యమే లక్ష్యం
- ఉద్యోగ దంపతుల్లో ఒకరి జీతం నుంచే కంట్రిబ్యూషన్ వసూలుకు నిర్ణయం
- త్వరలోనే ఆసుపత్రుల జాబితా, ప్యాకేజీ రేట్లను ప్రకటించనున్న ప్రభుత్వం

# పవన్ కు కులం రంగు పులిమారు... అనితను మేకప్ పేరిట అవమానించారు

## పవన్, అనితపై వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన సీఎం

- ప్రత్యర్థి పార్టీపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రస్థాయిలో ధ్వజం
- రాజధాని నిర్మాణాన్ని అడ్డుకునేందుకే వైసీపీ కుట్రలు చేస్తోందని ఆరోపణ
- వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసే బాధ్యత తనదేనని స్పష్టం చేసిన చంద్రబాబు
- నదుల అనుసంధానంతో రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేస్తామని హామీ




అమరావతి: విజయవాడలో జరిగిన ఓ ఘటనకు కులం రంగు పులిమి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై విమర్శలు చేయడం, హోంమంత్రి వంగలపూడి అనిత మేకప్‌పై అవమానకరంగా మాట్లాడటం వంటి చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నానని సీఎం చంద్రబాబు అన్నారు. మహిళల మేకప్ గురించి మాట్లాడటానికి గొడ్డలి పార్టీ వారికి సిగ్గు అనిపించడం లేదని, పోలీసులపై ఇష్టానుసారంగా వ్యాఖ్యలు చేస్తున్నారని, ఇవన్నీ చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. మార్కాపురం జిల్లా గిద్దలూరు మిగతా 2 లో

## జులై మొదటివారంలో

# భారీ వర్షాలు

## పుంజుకుంటున్న రుతుపవనాలు..

- రుతుపవనాల విస్తరణకు సానుకూల పరిస్థితులు
- ఉత్తరాదిలో కొనసాగుతున్న పొడి వాతావరణం
- బంగాళాఖాతంలో అల్పపీడన ద్రోణి లేకపోవడమే కారణం



ఢిల్లీ: ఉత్తర భారతదేశంలోని పలు ప్రాంతాలు తీవ్రమైన ఎండలు, ఉక్కపోతతో మిగతా 2 లో

# అది ప్రభుత్వమా, గూండాల రాజ్యమా?

## చంద్రబాబుపై వైఎస్ జగన్ ఫైర్

- అమరావతిలో వైసీపీ నేతలపై జరిగిన దాడిని ఖండించిన జగన్
- చంద్రబాబే ఈ దాడిని ఉసిగొల్పారని తీవ్ర ఆరోపణ
- ఈ దుష్ట సంప్రదాయానికి రెట్టింపు స్పందన ఉంటుందని హెచ్చరిక



అమరావతి: రాష్ట్రంలో ప్రభుత్వం నడుపుతున్నారా లేక గూండాల రాజ్యాన్ని కొనసాగిస్తున్నారా? అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిపై మిగతా 2 లో

## సత్తుపల్లి పట్టణం ప్రభుత్వ ఆసుపత్రి లో

# ప్రభుత్వ ఆసుపత్రి లోపోలియో.



(లోకల్ గైడ్. సత్తుపల్లి) చుక్కలుకార్యక్రమం ను ప్రారంభించి స్వయంగా చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన.....సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ గారు...ఈరోజు పిల్లలు అందరికి పోలియో చుక్కలు వేపించాలి అని తల్లి తండ్రులకు తెలియజేసిన.మీరూ రాగమయి దయానంద్.ఈ కార్యక్రమం లో సత్తుపల్లి మున్సిపల్ కమీషనర్, మున్సిపల్ చైర్మన్ రిహన బేగం కమల్ పాషా, వైస్ చైర్మన్ బొంతు సుమలత వేణు, సత్తుపల్లి ్ాపీజ చైర్మన్ దోమ ఆనంద్,మున్సిపల్ కౌన్సిలర్స్, పట్టణ అధ్యక్షులు గాదె చెన్నారావు,సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహ రావు, చల్లగుళ్ల కృష్ణయ్య, పింగళి సామెలు,సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రి సూపరడెంట్ సురేష్ నాయక్, ఆసుపత్రి డాక్టర్స్, సిబ్బంది, ఆషా వర్కర్స్,ప్రజలు, చిన్నారులు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పల్స్ పోలియోచుక్కల కార్యక్రమంలో పాల్గొని ప్రారంభించిన సర్పంచ్ గుగులోత్ మణి ఉప సర్పంచ్ మట్లకిషోర్



లోకల్ గైడ్ మహబూబాబాద్ మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం సంతులాల్ పోడ్ తండా గ్రామపంచాయతీ,నేటి నుండి ఈ నెల 30 వతేది వరకు మూడు రోజుల పాటు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న పల్స్ పోలియో చుక్కలను 5సం" రాల పిల్లందరికీ వేయించే కార్యక్రమంలో సంతులాల్ పోడ్ తండా గ్రామపంచాయతీ, అంగన్వాడి సెంటర్లో పల్స్ పోలియో కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొని స్వయంగా పోలియో చుక్కలు వేసిన సర్పంచ్ గుగులోత్ మణి ఉపసర్పంచ్ మట్లకిషోర్ కార్యదర్శి ఈ చుక్కల్లో వేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు అంగన్వాడి టీచర్లు పిల్లలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు

## మంత్రి పొంగులేటి చొరవఅ: తిరుమలాయపాలెం తహసీల్దార్ కార్యాలయానికి రూ.2.25 కోట్లు మంజూరు!



లోకల్ గైడ్. తిరుమలాయపాలెం.ఖమ్మం : రాష్ట్రంలో సొంత భవనాలు లేక ఇబ్బంది పడుతున్న రెవెన్యూ కార్యాలయాలకు మహర్దశ పట్టనుంది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 10 ఆర్డీఓ, 107 తహసీల్దార్ కార్యాలయాల నూతన భవన నిర్మాణాల కోసం తెలంగాణ ప్రభుత్వం రూ. 263.25 కోట్ల భారీ నిధులను మంజూరు చేస్తూ +.ా.ౕ.చీశ.375 ఉత్తర్వులను జారీ చేసింది.ఈ ఉత్తర్వుల ప్రకారం ఖమ్మం జిల్లాకు మొత్తం 4 తహసీల్దార్ కార్యాలయాలు (తిరుమలాయపాలెం, సింగరేణి, మధిర, ముదిగొండ) మంజూరయ్యాయి. ఇందులో భాగంగా పాలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రత్యేక చొరవ, కృషితో తన సొంత నియోజకవర్గ పరిధిలోని తిరుమలాయపాలెం మండల తహసీల్దార్ కార్యాలయానికి రూ. 2.25 కోట్ల నిధులు కేటాయించారు.తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో అత్యాధునిక హంగులతో ఈ నూతన భవనాన్ని నిర్మించనున్నారు. సుదీర్ఘ కాలంగా వసతులు లేక ఇబ్బంది పడుతున్న ఈ కార్యాలయానికి ప్రత్యేక శ్రద్ధతో నిధులు మంజూరు చేయించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి తిరుమలాయపాలెం మండల ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

## బాసర జ్ఞాన సరస్వతీ అమ్మవారిని దర్శించుకున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

ఆలయ అభివృద్ధి పనులపై సమీక్ష

టెండర్ల ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశం



నిర్మల్ జిల్లా ప్రతినిధి జూన్ 28(లోకల్ గైడ్)బాసర, జూన్ 28: పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదివారం బాసరలోని శ్రీ జ్ఞాన సరస్వతీ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న మంత్రికి ఆలయ అధికారులు, అర్చకులు మంగళవాయిద్యాలు, పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు.అనంతరం ఇటీవల చోరీ జరిగిన మహంకాళి అమ్మవారి ఆలయాన్ని మంత్రి సందర్శించి ఘటనపై ఆరా తీశారు. ఆలయ భద్రతా ఏర్పాట్లపై అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.అంతకుముందు ఇంద్రప్రస్థ గెస్ట్ హౌస్‌లో బాసర శ్రీ జ్ఞాన సరస్వతీ అమ్మవారి ఆలయ అభివృద్ధి పనులు, టెండర్ల ప్రక్రియ పురోగతిపై జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, ఎస్పీ జానకి, ఆలయ ఈవో అంజనాదేవితో మంత్రి సమీక్ష నిర్వహించారు. టెండర్ల ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి, భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్‌రావు పటేల్, బాసర సర్పంచ్ వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు ఎన్కతల సర్పంచ్ పటేల్ గారి శ్రీకాంత్ గౌడ్



లోకల్ గైడ్, వికారాబాద్ జిల్లా :మోమిన్ పేట్ -: పిల్లల నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు తప్పని సరి వేయించాలని ఎన్కతల సర్పంచ్ పటేల్ గారి శ్రీకాంత్ గౌడ్ అన్నారు.ఆదివారం మోమిన్ పేట్ మండల పరిధిలోని ఎన్కతల గ్రామంలోని గ్రామపంచాయతీ లో, ఎన్కతల బస్టాండ్ లో పల్స్ పోలియో కార్యక్రమాని ప్రారంభించారు.చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... దేశం నుంచి పోలియో వ్యాధిని తరిమి కొట్టాలనే ఉదేశ్యంతో ప్రభుత్వం ప్రతి సారి పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు.పోలియో రహిత సమాజమే లక్ష్యమని అన్నారు.0-5 సంవత్సరాల చిన్నారులకు రెండు పోలియో చుక్కలు వేయించాలని గ్రామస్తులకు తెలియజేశారు.గ్రామస్తులంతా పల్స్ పోలియో చుక్కలు తమ తమ పిల్లలు వేయించుకునేలా కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ లంబాడి సరోజ,సురేష్,ఏఎన్ఎం విజయ లక్ష్మి,ఆశ వర్కర్ మేనేపల్లి సుజాత, బేగరి అనిత డప్పు అండాలు తదితరులు ఉన్నారు.

## పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రామారావు పటేల్



నిర్మల్ జిల్లా ప్రతినిధి జూన్ 28 లోకల్ గైడ్భైంసా పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో నిర్వహించిన పోలియో చుక్కల కార్యక్రమాన్ని ముధోల్ ఎమ్మెల్యే శ్రీ పవార్ రామారావు పటేల్ గారు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రతి ఐదేళ్లలోపు చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని, ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తుమోళ్ళ దత్తు గారు గారు.వైద్యాధికారులు, ఆరోగ్య శాఖ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## డాక్టర్ హెలెన్ కిల్లర్ అవార్డు పురస్కారం అందుకున్న మారవేణి చంద్రశేఖర్ యాదవ్



కుత్బుల్లాపూర్ జూన్ 28 (లోకల్ గైడ్ ప్రతినిధి)రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహించిన హెలెన్ కిల్లర్ 147వ జయంతి సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ దివ్యంగ విద్యార్థి నాయకుడు విశ్వవిద్యాలయాల దివ్యాంగుల ఫోరం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు మారవేణి చంద్రశేఖర్ యాదవ్ కి , ఫ్రెండ్లీ ఎన్విరాన్మెంట్ ఫర్ ది డిసేబుల్డ్ చైర్మన్ గంగారం సార్ డాట్ రైజ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ కే. శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా డాక్టర్ హెలెన్ కిల్లర్ అవార్డు పురస్కారం అందుకోవడం నాకు ఎంతో గౌరవంగా, ఆనందంగా ఉంది అని. ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారాన్ని నాకు ప్రదానం చేసిన గంగారం కి డాక్టర్ కే. శ్రీనివాస్ రెడ్డి కి , కార్యక్రమ నిర్వాహకులకు ఫ్రెండ్లీ ఎన్విరాన్మెంట్ ఫర్ ది డిజేబుల్ జనరల్ సెక్రటరీ నాగభూషణం సార్ విశ్వవిద్యాలయాల దివ్యాంగుల ఫోరం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సందర్భంగా నన్ను అభినందించిన ప్రతి ఒక్కరికీనాహృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.ఈ అవార్డు నా బాధ్యతను మరింత పెంపొందించి . దివ్యాంగుల హక్కులు, సంక్షేమం, సాధికారత కోసం, సామాజిక కార్యక్రమాలుమరెన్నోచేయాలనిమరింతఅంకితభావంతో సేవ చేయడానికి ఇది నాకు స్ఫూర్తినిస్తుంది. అని చంద్రశేఖర్ యాదవ్ ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయాల దివ్యాంగుల ఫోరం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ అశోక్ పాల్గొని చంద్రశేఖర్ యాదవ్ కు అభినందనలు శు భాకాంక్షలు తెలియజేశారు

## బిమాచవరం ప్రవీణ్ కుమార్ కి ఎక్సైన్స్ ఇన్ కార్పొరేట్ కమ్యూనికేషన్ అండ్ బ్రాండింగ్ లీడర్షిప్ అవార్డు




కుత్బుల్లాపూర్ జూన్ 28 (లోకల్ గైడ్ ప్రతినిధి)ఇన్సైడ్ సక్సెస్ మీడియా వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రైడ్ ఆఫ్ సదరన్ ఇండియా అవార్డ్స్ 2026లో మాచవరం ప్రవీణ్ కుమార్ కి ఎక్సెన్స్ ఇన్ కార్పొరేట్ కమ్యూనికేషన్ అండ్ బ్రాండింగ్ లీడర్షిప్ అవార్డు, ప్రముఖ నటి మాజీ రాజ్యసభ సభ్యురాలు జయప్రద చేతులమీదుగా అవార్డు అందుకోవడం జరిగింది. మాచవరం ప్రవీణ్ కుమార్ గత 30 సంవత్సరాలుగా అటు బిజినెస్ రంగంలో ఇటు ఐటీ రంగంలో వివిధ హోదాల్లో రాణిస్తున్నారు. ప్రస్తుతం కోర్ ట్రాక్టర్ ఐ.టి. ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థకి వైస్ ప్రెసిడెంట్ గా సేవలు అందిస్తున్నారు. శనివారం 27 జూన్ 2026న పార్క్ హోటల్ రాజ్ భవన్ రోడ్ లో జరిగిన అవార్డుల ప్రధానోత్సవంలో వీరికి కార్పొరేట్ కమ్యూనికేషన్ మరియు బ్రాండింగ్ రంగానికి చేసిన సేవలకు గుర్తింపుగా ఈ అవార్డు ఇవ్వడం జరిగింది. మాచవరం ప్రవీణ్ కుమార్ ఇటు కార్పొరేట్ బిజినెస్ రంగాల్లోనే కాకుండా తెలుగు సినిమా రంగంలో కూడా రచయితగా మరియు గీత రచయితగా తమ ప్రతిభను చూపుతున్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు వత్తులు పాల్గొని మాచవరం ప్రవీణ్ కుమార్ కు అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు

## డాక్టర్ ఎస్.ఎ. కుమార్ ఎన్.వై.ఎస్, సెక్సాలజీలో డిప్లొమామాజీ

వైద్య అధికారి కి బాలీవుడ్ నటి, మాజీ రాజ్యసభ సభ్యురాలు జయప్రద చేతుల మీదుగా ప్రైడ్ ఆఫ్ హెల్త్‌కేర్ ఎక్సలెన్సీ అవార్డు ప్రధానం చేశారు




కుత్బుల్లాపూర్ జూన్ 28 (లోకల్ గైడ్ (ప్రతినిధి) పార్క్ హోటల్, హైదరాబాద్ నగరంలో జరిగిన కార్యక్రమంలోబాలీవుడ్ నటి, మాజీ రాజ్యసభ సభ్యురాలు జయప్రద చేతుల మీదుగా ఘనంగా "ప్రైడ్ ఆఫ్ సదరన్ ఇండియా అవార్డ్స్--2026" ప్రధానోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగాడాక్టర్ ఎస్.ఎ. కుమార్ .ఎన్.వై.ఎస్, సెక్సాలజీలో డిప్లొమామాజీ వైద్య అధికారి కి బాలీవుడ్ నటి, మాజీ రాజ్యసభ సభ్యురాలు జయప్రద చేతుల మీదుగా ఘనంగా "ప్రైడ్ ఆఫ్ సదరన్ ఇండియా అవార్డ్ ప్రధానం చేయడం జరిగింది దేశవ్యాప్తంగా వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన ప్రముఖులను సత్కరించేందుకు నిర్వహించిన "ప్రైడ్ ఆఫ్ సదరన్ ఇండియా అవార్డ్స్--2026" కార్యక్రమం శనివారం హైదరాబాద్లోని ది పార్క్ హోటల్లో అత్యంత వైభవంగా జరిగింది. ఈ ప్రతిష్ఠాత్మక అవార్డుల ప్రధాన అతిథిగా బాలీవుడ్ ప్రముఖ నటి, మాజీ రాజ్యసభ సభ్యురాలు జయప్రద పాల్గొని వివిధ రంగాల్లో విశేష కృషి చేసినవైద్యులు,పారిశ్రామికవేత్తలు, విద్యావేత్తలు, సామాజిక ప్రైడ్ ఆఫ్ హెల్త్‌కేర్ ఎక్సెల్లెఅవార్డులు అందజేశారుసేవకులు, వ్యాపారవేత్తలు, యువ పారిశ్రామికవేత్తలు తదితరులకు అవార్డులు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా జయప్రద మాట్లాడుతూ, సమాజ అభివృద్ధికి తమ తమ రంగాల్లో అంకితభావంతో సేవలందిస్తున్న వ్యక్తులను గుర్తించి సత్కరించడం అభినందనీయమని అన్నారు. ఇటువంటి అవార్డులు ప్రతిభను వెలికితీసి, మరింత సేవ చేయాలనే స్ఫూర్తిని కలిగిస్తాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ఎస్.ఎ. కుమార్ .మాట్లాడుతూ ఈ అవార్డు అందుకోవటం చాలా సంతోషంగా ఉందని ఈ అవార్డు ఆ బాధ్యతను మరింత పెంచిందని సామాజిక సేవ కార్యక్రమాలు చేయడానికి మంచి ప్రోత్సాహాన్ని ఉత్సాహాన్ని ఇచ్చిందని డాక్టర్ ఎస్ ఏ కుమార్ తెలిపారు . ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు వక్తలు డాక్టర్ ఎస్సై కుమార్ కి అభినందనలు శుభాకాంక్షలు తెలిపారుకార్యక్రమంలో అవార్డు గ్రహీతల విజయ ప్రస్థానాన్ని ప్రత్యేకంగా పరిచయం చేయగా, వారి సేవలను సభికులు ప్రశంసించారు.

## మధిర నియోజకవర్గం - చింతకాని మండలం - జగన్నాధపురం గ్రామం లో .



( లోకల్ గైడ్. చింతకాని)30-06- 26 మంగళవారం నాడు ముఖ్య మంత్రి శ్రీ రేవంత్ రెడ్డి భారీ బహిరంగ సభ సందర్బంగా ఈరోజు మంత్రివర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో కలిసి సభ స్థలం మరియు ఏర్పాట్లు ను పరిశీలించిన - ....సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ .ముఖ్య మంత్రి గారి సభ ను భారీ విజయవంతం చెయ్యాలి అని, ప్రజలు అందరు పాల్గొనాలి అని తెలియజేశారు.

## పి.వి నరసింహ రావు జయంతి వేడుకలు

బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాన్నాయక్ దామోదర్ రావు



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి జూన్ 28 (లోకల్ గైడ్ తెలంగాణ)ప్రభుత్వ విప్ విజ్జన్న ఆదేశాల మేరకు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుల ఆధ్వర్యంలో స్థానిక నెహ్రూ విగ్రహం వద్ద పి వి నరసింహారావు జయంతి వేడుకలు నిర్వహించటం జరిగింది. దక్షిణ భారతదేశం నుండి తొలి ప్రధాని పి వి, ఆర్థిక సంస్కరణల గొప్ప వ్యక్తి 17 భాషల్లో ప్రావీణ్యం కలిగిన బహు భాష ప్రజ్ఞాశాలుడు. నవోదయం పాఠశాల రూపకర్త, భారత దేశం ఆర్థికంగా వెనుకబడితే విదేశాల్లో తాకట్టు పెట్టిన బంగారాన్ని విడిపించి తీసుకొచ్చిన అపర్ చాణిక్యుడు మన పి వి నరసింహ రావు అని అన్నారు. ఐదు సంవత్సరాలు భారతదేశానికి ప్రాధానిగా సేవలు చేసిన మహనీయుడి జయంతిని నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమలో సింగిల్ విండో ఛైర్మెన్ శ్రీగిరి శ్రీనివాస్, పన్నాల రాములు, అమీరుశెట్టి రాయలింగం, తిరుపతి, కాంగ్రెస్ శ్రేణులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి చుక్క.. ప్రతి చిన్నారికి రక్షణ పోలియో రహిత తెలంగాణే లక్ష్యం

ప్రతి తల్లిదండ్రి పోలియో కార్యక్రమంలో భాగస్వామి కావాలి

చిన్నారుల ఆరోగ్యం మనందరి బాధ్యత

ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి జూన్ 28 (లోకల్ గైడ్ తెలంగాణ)పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని వైద్యాధికారులతో స్థానిక నాయకులతో కలిసి చిన్నారులకు పోలియో చుక్కలు వేసి పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ విజయరమణ రావు మాట్లాడుతూ అప్పుడే పుట్టిన పిల్లల నుండి ఐదు సంవత్సరాల లోపు ఉన్న ప్రతి చిన్నారికి విధిగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు. పోలియో రహిత రాష్ట్రంగా మార్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పిల్లల ఆరోగ్యం మనందరి బాధ్యత అని తప్పనిసరిగా పల్స్ పోలియో విజయవంతం చేయాలని ఎమ్మెల్యే విజయరమణ రావు కోరారు. పోలియో అనే రెండు చుక్కలు పిల్లలకి జీవితాంతం రక్షణగా నిలుస్తుందని రాష్ట ప్రభుత్వం అన్ని ప్రాంతాల్లో పోలియో చుక్కల కేంద్రాలను అందుబాటులో ఉంచిందని వాటిని రాష్ట ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి పేదలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ రాష్ట్రంలో అగ్రగామిగా నిలిచి పలు పథకాలు సాధించిందని గుర్తు చేస్తూ ప్రజలందరూ ప్రభుత్వ వైద్య సేవలను వినియోగించుకోవాలని కోరారు. 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకలకు ఆధునీకరణ చేస్తూ త్వరలో ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు వైద్యం పట్ల చిత్తశుద్ధితో ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి ప్రమోద్, పెద్దపల్లి మున్సిపల్ ఛైర్మన్ నూగిల్ల మల్లయ్య, వైస్ చైర్మన్ ముస్కాన్ నాజ్ నయ్యర్, ఆసుపత్రి సూపరిండెంట్ శ్రీధర్ స్థానిక కౌన్సిలర్ కొట్టే స్వరూప, పట్టణ కౌన్సిలర్లు, డాక్టర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పెద్దమ్మతల్లి బోనాల వేడుకలు



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి జూన్ 28 (లోకల్ గైడ్ తెలంగాణ) సుల్తానాబాద్ మండలం, నర్సయ్యపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించిన శ్రీ పెద్దమ్మతల్లి బోనాల మహోత్సవ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ నల్ల మనోహర్ రెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ప్రజలందరూ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు,ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని అమ్మవారిని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, భక్తులు గ్రామస్థులు పాల్గొన్నారు.

## పీవీ నరసింహారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు



చర్ల : లోకల్ గైడ్ :భారతరత్న, మాజీ ప్రధానమంత్రి పాములపర్తి వెంకట నరసింహారావు జయంతి సందర్భంగా చర్ల మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు విజయ్ నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, పీవీ నరసింహారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నల్లపు దుర్గాప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షుడు చీమలమర్రి మురళి హాజరయ్యారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుండెపూడి భాస్కర్ రావు, లంక రాజు, సత్తిబాబు, వాసు, రాయుడు తదితరులు పాల్గొని పీవీ నరసింహారావు దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, సరికొత్త ఆర్థిక విధానాలతో భారత ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊపిరి పోసి, ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టిన దార్శనిక నాయకుడు పీవీ నరసింహారావు అని పేర్కొన్నారు. బహుభాషా కోవిదుడు, గొప్ప రాజనీతిజ్ఞుడు, సాహితీవేత్త, నిరాడంబర ప్రజానాయకుడు, తెలంగాణ ముద్దుబిడ్డగా ఆయన భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. పీవీ నరసింహారావు ఆశయాలు, ఆదర్శాలు భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని పేర్కొంటూ ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పోలిన లంక రాజు, మేడబట్టిన వాసు, గోగాల సంధ్య, కానీతి శిరీష, కాక శ్రీ విద్య, మచ్చ వరలక్ష్మి, యాడిల సుజాత, శివ సంపత్, హర్ష రెడ్డి, బాట బాలకృష్ణ, రాకేష్, బాబీ, సాగర్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆరోగ్యవంతమైన బాల్యానికి పోలియో చుక్కలే రక్షణ రాజేంద్ర నగర్ బుద్వేల్ అంగన్వాడీ కేంద్రలో పోలియో కార్యక్రమం నిర్వహించిన. కోరని శ్రేష్ఠ,కోరని అక్షయ



కుత్బుల్లాపూర్ జూన్ 28 ( లోకల్ గైడ్ ప్రతినిధి)రాజేంద్రనగర్ బుద్వేల్ అంగన్వాడి కేంద్రంలో పోలియో కార్యక్రమం నిర్వహించిన కోరని శ్రేష్ఠ కోరని అక్షయఈ సందర్భంగా చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని, తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరని శ్రేష్ట కోరిన అక్షయ కోరారు. పోలియో రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉద్యోగులు పాలుపంచుకున్నారు పిలుపునిచ్చారు.

## ఒకటవ వార్డులో...
## చుక్కల మందు కు చక్కని స్పందన



నారాయణపేట జూన్ 28:నారాయణపేట పట్టణంలోని ఒకటవ వార్డులో పల్స్ పోలియో కార్యక్రమానికి విశేష స్పందన లభించింది.చిన్నారికి మున్సిపల్ 1వ వార్డు కౌన్సిలర్ ఎస్.రఘుపాల్ పోలియో చుక్కలు వేసి ప్రారంబించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రెండు పోలియో చుక్కలతో సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందన్నారు.ప్రతి ఒక్కరు తమ 0బి 5 సంవత్సరాల వయసు గల పిల్లందరికీ పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజం నిర్మించేందుకు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## మన్ కీ బాత్ వీక్షించిన బిజెపి నాయకులు



నారాయణపేట జూన్ 28:ప్రతి నెల చివరి ఆదివారం భారత ప్రజలకు టెలికాస్ట్ ద్వారా తన మనసులోని మాటను తెలుపుతూ దేశం లోని, ప్రపంచంలోని సమకాలంలో జరుగుతున్న అన్ని సమస్యలను తట్టి లేపుతూ ప్రధాని నరేంద్ర మోడీ ఆదివారం నిర్వహించిన 136వ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని నారాయణపేట జిల్లా కేంద్రంలో బిజెపి నాయకులు శ్రద్ధగావీక్షించారు.మన్ కీ బాత్ వీక్షించిన వారిలో బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగురావు నామాజీ, కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘువీర్ యాదవ్,సహాయ న్యాయవాది నందు నామాజీ బిజెపి జిల్లా కోశాధికారి సిద్ది వెంకట్ రాములు,ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కృష్ణ,సుజాత,కౌన్సిలర్ కే. ప్రభాకర్ నాయకులు టి.ఆశప్ప, హనుమంత్ రావు,ఉమాకాంత్ ,మహేష్ ,కుమార్ ,అర్జున్, తదితరులు ఉన్నారు.

## బిజెపిని పటిష్టం చేయాలి నాగురావు నామాజీ



నారాయణపేట జూన్ 28:నారాయణపేట జిల్లాలో దళితులందరినీ ఏకం చేసి బిజెపిని పటిష్టం చేయాలని నూతనంగా నియమితులైన జిల్లా ఎస్సీ మోర్చా అద్యక్షుడు కృష్ణకు బిజెపి సీనియర్ నేత రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజీ,జిల్లా బిజెపి అధ్యక్షుడు సత్య యాదవ్ సూచించారు.ఈ సందర్బంగా కృష్ణ నాగురావు నామాజీ,సత్య యాదవ్,మున్సిపల్ చైర్ పర్సన్ కొండా శ్వేత సత్యయాదవ్ ను శాలువాతో సన్మానించారు.కాగా నూతన జిల్లా ఎస్సీ మోర్చా అద్యక్షుడు గా బాధ్యతలు చేపట్టిన కృష్ణ ను నాగురావు నామాజీ,సత్య యాదవ్ అభినందిస్తూ శాలువాతో ఘనంగా సన్మానించా రు.అనంతరం కృష్ణ మాట్లాడుతూ తనను జిల్లా అధ్యక్షుడుగా నియమించినందుకు రాష్ట్ర,జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీని దళిత వర్గాల్లో మరింత పటిష్టం చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘువీర్ యాదవ్,సహాయ న్యాయవాది నందు నామాజీ,నారాయణపేట జిల్లా బీజేపీ కోశాధికారి సిద్ది వెంకట్ రాములు,కౌన్సిలర్ కే.ప్రభాకర్, నాయకులు ఆశప్ప,ఎస్.విజయ్ కుమార్,గోపాల్ యాదవ్ ,బాబు,లక్ష్మణ్, దానపోల్ల కతలప్ప, కుమార్

## ఎస్ ఐ ఆర్ సరిగ్గా జరగాలంటే 2002 ఓటర్ లిస్టుతో రావాలి

కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘువీర్



నారాయణపేట జూన్ 28:జూన్ 25వ తేదీ నుండి ప్రారంభమైన ఎస్ఐఆర్ ప్రక్రియలో బిఎల్ఓ లకు 2002 నాటి ఓటర్ లిస్ట్ హార్డ్ కాపీలను తీసుకొని ఓటర్ల ఇంటికి వెళ్లి వాటిని సరి చూసే బాధ్యతను అధికారులకు అప్పగించాలని అప్పుడే సరిగ్గా జరుగుతుందని బిజెపి ఎస్ ఐ ఆర్ ప్రక్రియ న్యాయవాద ఇన్చార్జిగా కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘువీర్ యాదవ్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.ఆన్లైన్ ప్రక్రియలో ప్రతి ఓటరు నిష్ణాతుడై ఉండవల సిన అవసరం లేదు కాబట్టి నిన్న మొన్న ఇచ్చిన ఎన్యూమరేషన్ ఫారాలలో నింపే ప్రక్రియలో పొరపాట్లు దొర్లే అవకాశం చాలా ఉంటుందన్నారు.దానివల్ల ఎన్నో అనుమానాలు అవరోధాలు ప్రక్రియలో ఏర్పడే అవకాశం ఉంటుందన్నారు. ఇంటింటికి వెళ్లే బి ఎల్ వో చేతిలో 2002 నాటి ఓటర్ లిస్టును జతపర చాల్సిందిగా కోరారు. సొంత ఇల్లు ఉన్న పోలింగ్ స్టేషన్ నెంబర్ 148, 2002లో లేదు75 76 నంబర్లు మేల్ ఫిమేల్ విడివిడిగా ఉన్న కారణంగా ఓటర్లు తమంతట తాముగా 2002 ఓటర్ లిస్టు తో సరిచూసుకోలేకపోతున్నారన్నారు.. సమస్య పట్టణంలోనే ఈ విధంగా ఉన్నప్పుడు జిల్లాలోని ప్రతి పల్లెలో ఈ సమస్య ఉంటుందని అన్నారు .పట్టణము నుండి 70 మంది బిఎల్వో లతో పాటు తో పాటు నియోజక వర్గంలోని 270 మంది బిఎల్ఓ లకు 2002 ఓటర్ లిస్టును హార్డ్ కాపీని ఇచ్చి తొలి దశలోనే పొరపాట్లు జరగకుండా చూసుకుంటే రాబోయే దశలో మరిన్ని పొరపాటు జరగకుండా ప్రక్రియ సరిగ్గా జరిగే అవకాశం ఉంటుందని అన్నారు.అంతేకాకుండా ఓటర్లు ఎక్కడ ఉన్న ఇంట్లో కొందరు లేకున్నా ఉన్నవాళ్లు లేని వారి వివరాలను పూర్తిగా రాసి తమ తమ ఓట్లను తామే రక్షించుకోవాలని అన్నారు. చనిపోయిన వారి ఓట్లను ను స్వచ్ఛందంగా తీసివేయించాలని, డబుల్ ఓట్లను సింగిల్ ఓట్లుగా మార్చాలని, భారతీయులు కానీ ఓటర్లను తొలగించాలని ఒక సమగ్ర భద్రత కల్పించాలనే ఉద్దేశంతో దేశంలో 1952 నుండి 14 సార్లు జరిగిన ఈ ప్రక్రియ విషయంలో ఎలాంటి అనుమానాలు ఆందోళనలు చెందకుండా ప్రక్రియ బిఎల్ఓ లతోపాటు రాజకీయ పార్టీల బిఎల్ఎలు కూడా మరీ ముఖ్యంగా భారతీయ జనతా పార్టీ బిఎల్ఎలు పూర్తిగా సహకరించి ప్రక్రియను పూర్తి చేయాలని కోరారు.

## పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక.



నారాయణపేట జూన్ 28:ఐదేళ్ళలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజాన్ని నిర్మించాలని జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నిర్దేశించిన లక్ష్యం మేరకు ప్రతి ఒక్క చిన్నారికి పోలియో చుక్కలు వేయాలన్నారు. ౦ా నుంచి 5 సంవత్సరాల లోపు ఉన్న చిన్నారులందరికీ తప్పకుండా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఎంతమంది చిన్నారులు ఉన్నారు? ఎన్ని కేంద్రాలను ఏర్పాటు చేశారని, అవసరమైన డోసుల వాక్సిన్ అందుబాటులో ఉందా అని ప్రోగ్రామ్ అధికారిని ఆమె అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పుర చైర్ పర్సన్ కొండా శ్వేతా సత్య యాదవ్, వైస్ చైర్ పర్సన్ మంజుల, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జయ చంద్రమోహన్, కౌన్సిలర్లు ప్రభాకర్, రాజేష్ ఘట్, ఆర్ఎంవో డాక్టర్ బాలాజీ, ఏఎన్ ఎం సువిశేషమ్మ, అంగన్ వాడీ టీచర్లు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాగనూర్ మండలంలో పల్స్ పోలియో విజయవంతం



నారాయణపేట జూన్ 28:మాగనూర్ మండలంలో ఆదివారం నిర్వహించినా పల్స్ పోలియో కార్యక్రమంవిజయవంతం అయింది మాగనూరు మండల కేంద్రంలో సర్పంచ్ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని చిన్నపిల్లలకు పోలియో డ్రాప్స్ వేసి సర్పంచ్ దండు జనార్ధనమ్మ , ఉపసర్పంచ్ పెద్దింటి రాజు ప్రారంబించారు. మాగనూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ , సర్పంచ్ తనయుడు సత్యనారాయణ, ఏ ఎం ఎం సుజాత రెడ్డి, అంగన్వాడి టీచర్ తులసి, సత్యమ్మ ,శోభా పాల్గొనగా మండలంలోని మందిపల్లి గ్రామంలో సర్పంచ్ రఘునాథ్ రెడ్డి ఉప సర్పంచ్ శ్రీనివాసులు చిన్నారులకు చుక్కల మందు వేశారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అశోక్ గౌడ్,ఎం.గోపాల్ రెడ్డి,ప్రహ్లాద్ రెడ్డీ,అజిబాబ,ఆశావర్కర్లు పాల్గొన్నారు.కాగా మండలంలో పల్స్ పోలియో కేంద్రాలను సందర్శించి జిల్లా అప్ వైద్యాధికారి సిద్ధప్ప పర్యవేక్షించారు.

## పోలియో చుక్కలు వేయించడం ప్రతి ఒక్కరి బాధ్యత
## కడియాల కుంట తండా సర్పంచ్ రాజు నాయక్ చౌహాన్

**చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన సర్పంచ్ రాజు నాయక్**

**పాల్గొన్న ఉపసర్పంచ్ తావు సింగ్ నాయక్ వార్డు సభ్యులు నిల భాస్కర్ నాయక్**



( లోకల్ గైడ్ షాద్ నగర్ ) రంగారెడ్డి జిల్లా ఫరూక్నగర్ మండలం కడియాల కుంట తండా గ్రామపంచాయతీ పరిధిలోని బూరుగడ్డ మరియు తిమ్మాజి పల్లి కడియాల కుంట తండాల్లో పోలియో చుక్కలు కార్యక్రమాన్ని సర్పంచ్ రాజు నాయక్ చౌహన్ చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. అనంతరం సర్పంచ్ రాజు నాయక్ మాట్లాడుతూ... పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని, ప్రతి పిల్లలకు పోలియో చుక్కలు అందే విధంగా చూడాలని అన్నారు. అప్పుడే పుట్టిన పిల్లల నుంచి ఐదు సంవత్సరాల పిల్లల వరకు ప్రతి పిల్లలకు పోయే చుక్కలు వేయించడం ప్రతి ఒక్కరి బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు. చిన్నారుల తల్లిదండ్రులు కూడా పోలియో చుక్కలపై అవగాహన కలిగి ఉండాలని అప్పుడే చిన్నపిల్లల భవిష్యత్తుకు ఎలాంటి హాని లేకుండా ఉంటుందని అన్నారు. ఇప్పుడు వేయించి రెండు పోలియో చుక్కలు వారి జీవితానికి రక్షణగా ఉంటాయని సర్పంచ్ రాజు నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తావు సింగ్ వార్డు సభ్యులు నీలా భాస్కర్ నాయక్ అంగన్వాడీ టీచర్లు సుజాత, నిర్మల ఆశ వర్కర్ల సరిత, సురేఖ మరియు చిన్నారుల తల్లిదండ్రులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కాశిరెడ్డిగూడలో ఉచిత కంటి పరీక్ష
## శిబిరాన్ని ప్రారంభించిన సర్పంచ్ రామలింగం గౌడ్

**లైఫ్ ఫర్ ది పీపుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్ష శిబిరం విజయవంతం**



( లోకల్ గైడ్ షాద్ నగర్ )రంగారెడ్డి జిల్లా ఫరూక్నగర్ మండలం కాసిరెడ్డిగూడ గ్రామంలో లైఫ్ ఫర్ ది పీపుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కంటి పరీక్షా శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ శిబిరంలో సుమారు 50 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా, 25 మందికి ఉచిత కళ్లజోళ్లు (స్పెక్టకిల్స్) అందించబడనున్నాయి. అలాగే 10 మందికి శస్త్రచికిత్స (సర్జరీ) అవసరమని వైద్యులు సూచించారు.ఈ శిబిరంలో డాక్టర్ చంద్రారెడ్డి రోగులను పరీక్షించారు. మా ఫౌండేషన్ సభ్యులు సునీత , వీరలక్ష్మి , మల్లేష్ మరియు ఇతర సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సహకరించారు. అదేవిధంగా కాశిరెడ్డి కూడా గ్రామ సర్పంచ్ రామలింగం గౌడ్ మరియు వార్డు సభ్యులు గ్రామ పెద్దలు యువకులు ఎంతో సహకరించారని అన్నారు. ఈ వైద్య శిబిరం విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

## పోలియో రెండు చుక్కలు జీవితకాలం రక్షణ
## కాసిరెడ్డిగూడెం సర్పంచ్ రామలింగం గౌడ్



( లోకల్ గైడ్ షాద్ నగర్ ) ఫరూక్నగర్ మండలం కాశిరెడ్డిగూడెంలో పోలియో కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ రామలింగం గౌడ్ చిన్నారులకు పోలియో చుక్కలు వేసి ప్రారంభించారు. అప్పుడే పుట్టిన పిల్లల నుండి ఐదు సంవత్సరాల పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని చిన్న పిల్లల తల్లిదండ్రులను వివరించడం జరిగింది. పోలియో రెండు చుక్కలు చిన్నారుల జీవితకాలం రక్షణగా ఉంటుందని సర్పంచ్ రామలింగం గౌడ్ అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ రామలింగం గౌడ్ తో పాటు వార్డు సభ్యులు మరియు అంగన్వాడీ టీచర్స్ ఆశ వర్కర్ మరియు పిల్లల తల్లిదండ్రులు గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

## పోలియో మహమ్మరిని
## తరిమికొడదాం బూర్గుల సర్పంచ్ రాజ్ గోపాల్ రెడ్డి

**బూర్గుల ప్రభుత్వ ఆసుపత్రిలో పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన సర్పంచ్**



( లోకల్ గైడ్ షాద్ నగర్ )పోలియో రహిత సమాజాన్ని నిర్మించడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని, పోలియో మహమ్మారిని మన దేశం నుంచి తరిమి కొట్టాలని బూర్గుల సర్పంచ్ చిలుకమర్రి రాజగోపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం ఉదయం ఫరూక్నగర్ మండలం బూర్గుల గ్రామంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పోలియో చుక్కల కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. అప్పుడే పుట్టిన పిల్లలు నుండి ఐదు సంవత్సరాల పిల్లలకు కచ్చితంగా ఈ పోలియో చుక్కలు వేయించాలని పిల్లల యొక్క తల్లిదండ్రులను సర్పంచ్ కోరడం జరిగింది. రెండు చుక్కల పోలియో చిన్నారుల జీవితకాలం రక్షణగా ఉంటుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజగోపాల్ రెడ్డి తో పాటు ఉపసర్పంచ్ శివలిల రాజేందర్ వార్డు సభ్యులు కవిత, సత్యనారాయణ, స్వప్న,తేజ,రాము పవన్ కుమార్ ,సంతోష్ కుమార్ గౌడ్ ,హరీశ్వర్ శేఖర్,నవీన్ కుమార్,జంగమ్మ జంగయ్య మరియు ఆస్పత్రి సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పోలియో నిర్మూలన
## ప్రతి ఒక్కరి బాధ్యత సర్పంచ్ బాసు నాయక్

**సిద్దాపూర్ గ్రామంలో చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన సర్పంచ్ బాసు నాయక్**

**ప్రతి చిన్నారులకు పోలియో చుక్కలు వేసేలా సహకరించాలి**





( లోకల్ గైడ్ షాద్ నగర్ ) కొత్తూరు మండలం సిద్ధాపూర్ గ్రామంలో పోలియో కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ విస్లావత్ బాసు నాయక్ ఘనంగా ప్రారంభించారు. చిన్నారులకు పోలియో చుక్కలు వేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం బాసు నాయక్ మాట్లాడుతూ... పోలియో నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత అని, పోలియో మాహమరిని అందరూ కలిసి తరిమి కొట్టాలని చిన్నపిల్లలకు పోలియో బారిన పడకుండా కాపాడుకోవాలని పిల్లల తల్లిదండ్రులను సూచించారు. జీరో నుంచి ఐదు సంవత్సరాల వయసు కలిగిన ప్రతి చిన్నారులకు పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని పిల్లల తల్లిదండ్రులను సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాసు నాయక్ తో పాటు గ్రామపంచాయతీ కార్యదర్శి మంద కుమార్ మరియు ఉపసర్పంచ్ దొబ్బల యాదయ్య, వార్డు సభ్యులు ఖయ్యూం ఖాన్ పిప్పళ్ళ గణేష్ బ్యాగారి మల్లేష్ కిషన్ నాయక్, మహిపాల్ గుండమోని నరసింహ మరియు అంగన్వాడీ టీచర్స్ ఆశ వర్కర్ గ్రామ ప్రజలు పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## నంగనూరు,చిన్నగుండవెల్లి
## దేవాలయాల్లో ఆంజనేయ స్వామి పునఃప్రతిష్ఠా

స్వామి అనుగ్రహంతో సమృద్ధిగా వర్షాలు కురవాలి ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి: ఎమ్మెల్యే మాజీ మంత్రి హరీష్ రావు



లోకల్ గైడ్ సిద్దిపేట జూన్ 28: ఆంజనేయ స్వామి అనుగ్రహంతో ఈ ఏడాది సమృద్ధిగా వర్షాలు కురిసి, కరువు తొలగిపోయి ప్రజలంతా సుఖసంతోషాలతో, సుభిక్షంగా జీవించాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే టి.హరీష్ రావ్ ఆకాంక్షించారు.ఆదివారం నంగనూర్ మండల కేంద్రంలోని శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయ పునఃప్రతిష్ఠా మహోత్సవంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ, ఈ సంవత్సరం కరువు పరిస్థితులు వస్తాయనే ఆందోళనలు ఉన్న



నేపథ్యంలో ఆంజనేయ స్వామి కృపతో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతాంగం, ప్రజలందరికీ మేలు జరగాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఎన్నో ఏళ్ల చరిత్ర కలిగిన భక్తాంజనేయ స్వామి దేవాలయం పునఃప్రతిష్ఠ జరగడం ఆనందదాయకమని పేర్కొన్నారు. స్వామి ఆశీస్సులతో నంగునూర్ మరింత అభివృద్ధి చెందాలని, ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు.అనంతరం చిన్నగుండవెల్లి గ్రామంలోని శ్రీ అభయ ఆంజనేయ స్వామి నవగ్రహ దేవాలయ పునఃప్రతిష్ఠా మహోత్సవంలో కూడా హరీష్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు ఏర్పాటు చేసిన విగ్రహాల జలాధివాసం, పుష్పాధివాసం కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ఆశీర్వాదాలు పొందారు.

## పోలియో రహిత
## సమాజ నిర్మాణానికి అందరూ సహకరించాలి.

- బంట్వారం సర్పంచ్ దుర్గం చెరువు మల్లేశం.



లోకల్ గైడ్/బంట్వారం: పోలియో రహిత సమాజ నిర్మాణం ప్రతి ఒక్కరి బాధ్యత అని బంట్వారం గ్రామ సర్పంచ్ దుర్గం చెరువు మల్లేశం అన్నారు. ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో చిన్నారులకు పోలియో చుక్కలు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించడం ద్వారానే పోలియో వ్యాధిని పూర్తిగా నిర్మూలించవచ్చని తెలిపారు. పిల్లల ఆరోగ్యం ప్రతి కుటుంబానికి అమూల్యమైన సంపద అని, తల్లిదండ్రులు నిర్లక్ష్యం చేయకుండా ప్రభుత్వ సూచనల మేరకు తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని కోరారు. గ్రామంలోని ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కలు మిస్ కాకుండా వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు, ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.

## ఖాళీ సీట్ల భర్తీకి జూలై 2న స్పాట్ అడ్మిషన్లు.

## - బంట్వారం మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ బ్యూలా.



లోకల్ గైడ్/బంట్వారం మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజీలో 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించి ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి జూలై 2న స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ బ్యూలా తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. 6వ తరగతి నుంచి 9వ తరగతి వరకు, అలాగే ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో మిగిలి ఉన్న సీట్లను స్పాట్ అడ్మిషన్ల ద్వారా భర్తీ చేయనున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో నాణ్యమైన విద్య అందిస్తున్న ఈ విద్యాసంస్థలో ప్రవేశం పొందేందుకు ఆసక్తి ఉన్న విద్యార్థులు నిర్ణీత తేదీన తమ ఒరిజినల్ ధ్రువపత్రాలతో పాఠశాలకు హాజరు కావాలని సూచించారు. ప్రవేశాల కోసం ట్రాన్స్‌ఫర్ సర్టిఫికేట్ (టీసీ), స్టడీ సర్టిఫికేట్, ఆధార్ కార్డు, మార్కుల మెమోతో పాటు ఇతర అవసరమైన ఒరిజినల్ ధ్రువపత్రాలను తప్పనిసరిగా తీసుకురావాలని తెలిపారు. అర్హత కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ప్రభుత్వ ఆధ్వర్యంలో నాణ్యమైన విద్యను అభ్యసించాలని ప్రిన్సిపాల్ బ్యూలా కోరారు.

## పోలియో నిర్మూలనకు

## ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలి.

- బస్వాపూర్ సర్పంచ్ మంగలి స్రవంతి శివరాజ్.



లోకల్ గైడ్/బంట్వారం మండల పరిధిలోని బస్వాపూర్ గ్రామ పంచాయతీలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ మంగలి స్రవంతి శివరాజ్ ప్రారంభించి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...అప్పుడే పుట్టిన శిశువుల నుంచి ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. పోలియో వ్యాధిని పూర్తిగా నిర్మూలించాలంటే ప్రతి చిన్నారికి చుక్కలు అందడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు పోలియో కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని సమీప పోలియో కేంద్రాలకు చిన్నారులను తీసుకువచ్చి చుక్కలు వేయించాలని కోరారు. ప్రజలందరి సహకారంతోనే పోలియో రహిత సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని ఆమె తెలిపారు. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, వైద్య సిబ్బంది, గ్రామస్తులు, పాల్గొన్నారు.

## పోలియో రహిత సమాజం నిర్మిద్దాం -- ఐదేళ్లలోపు చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయించాలి

- కొందుర్గు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోగురి పురుషోత్తం రెడ్డి



(లోకల్ గైడ్ న్యూస్ కొందుర్గు)పోలియో రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ఐదేళ్లలోపు చిన్నారులందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని కొందుర్గు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోగురి పురుషోత్తం రెడ్డి పిలుపునిచ్చారు.ఆదివారం కొందుర్గు మండల కేంద్రంలోని కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని మాజీ ప్రజాప్రతినిధులు కావాలి యాదయ్య, ఫయం, రాములు గౌడ్, నరేందర్, జీబీ కృష్ణ, మహేందర్, మనయ్యలతో కలిసి ఆయన లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ, పోలియో నిర్మూలన కోసం ప్రభుత్వం చేపడుతున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రతి తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చిన్నారుల ఆరోగ్య పరిరక్షణలో పోలియో వ్యాక్సినేషన్ కీలక పాత్ర పోషిస్తుందని, దేశాన్ని పూర్తిస్థాయి పోలియో రహిత దేశంగా నిలబెట్టేందుకు ప్రతి ఒక్కరి సహకారం అవసరమని అన్నారు.పోలియో కార్యక్రమం దేశ ఆరోగ్య రంగంలో అత్యంత ప్రాధాన్యత కలిగిన కార్యక్రమమని పేర్కొంటూ, ఐదేళ్లలోపు పిల్లలను తప్పకుండా సమీప పోలియో కేంద్రాలకు తీసుకువెళ్లి చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో చిల్కమర్రి కృష్ణయ్య, బోరిగా యాదయ్య, దుర్గని శ్రీను, ప్రసాద్, మల్లయ్య, రాంచంద్రయ్య, కావాలి లక్ష్మయ్య, బోయ నర్సింలుతో పాటు అంగన్వాడీ టీచర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఆరోగ్య సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## ఓటరు వెరిఫికేషన్ ప్రక్రియను విజయవంతం చేయాలి

కొందుర్గు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడుకే. పురుషోత్తం రెడ్డి

ఓటు హక్కు నమోదు ప్రతి పౌరుని బాధ్యత

కొందుర్గులో సమగ్ర ఓటరు సవరణ కార్యక్రమానికి ఊపు ఇంటింటికీ ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ



(లోకల్ గైడ్ న్యూస్ కొందుర్గు)ప్రత్యేక సమగ్ర ఓటరు సవరణ (సర్) కార్యక్రమంలో భాగంగా కొందుర్గు మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ, మైనారిటీ కాలనీలలో ఆదివారం ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొందుర్గు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కే. పురుషోత్తం రెడ్డి పాల్గొని బీఎల్ఏలు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ ఫారాల పంపిణీ చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓటు హక్కు నమోదు ప్రక్రియ ప్రతి పౌరుని బాధ్యత అని పేర్కొన్నారు. ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సమగ్ర ఓటరు సవరణ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, అర్హులైన ప్రతి ఒక్కరూ తమ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు.బీఎల్‌వోలు, బీఎల్ఏలు, పార్టీ యూనిట్ సభ్యులు పరస్పర సమన్వయంతో పనిచేసి ప్రతి ఇంటికి చేరుకోవాలని, ఓటరు వెరిఫికేషన్ ప్రక్రియను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గంలోని ప్రతి ఓటరు వివరాలు ఖచ్చితంగా నమోదు కావడంతో పాటు ఎక్కడా పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటు హక్కు మూలస్తంభమని, ఓటరు జాబితాలో సరైన వివరాలు నమోదైతేనే ఎన్నికల ప్రక్రియ మరింత పారదర్శకంగా సాగుతుందని అన్నారు. యువత, మహిళలు, కొత్త ఓటర్లు ప్రత్యేకంగా ముందుకు వచ్చి తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు.కొందుర్గు మండల కేంద్రంలోని బూత్ నంబర్లు 73, 74, 75, 76, 77 పరిధిలోని వార్డులు, కాలనీలలో ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఇంచార్జ్ సల్వేంద్రంపల్లి రాజు, మాజీ ఎంపీటీసీ మల్లేష్ గౌడ్, మాజీ సర్పంచులు యాదయ్య, ఫయం, రాములు గౌడ్, నరేందర్, జీబీ కృష్ణ, మహేందర్, మనయ్య, చిల్కమర్రి కృష్ణయ్య, బోరిగా యాదయ్య, దుర్గని శ్రీను, ప్రసాద్, మల్లయ్య, రాంచంద్రయ్య, కావాలి లక్ష్మయ్య, బోయ నర్సింలు, బీఎల్ఏలు గోపాల్, బీఎల్ఓ లు మానెమ్మ, సంతోష, ప్రేమలతతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

## హఫీజ్‌పేట్ డివిజన్‌లో ఘనంగా పల్స్ పోలియో కార్యక్రమం

## చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన బోయిని మహేష్ యాదవ్



లోకల్ గైడ్ శేరిలింగంపల్లి:హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని జీహెచ్ఎంసీ వార్డు కార్యాలయంలో ఏర్పాటు చేసిన జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో బీఎల్వై చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్, బీజేపీ నాయకులు బోయిని మహేష్ యాదవ్ పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోలియో రహిత భారతదేశ నిర్మాణం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించడం ద్వారా భవిష్యత్ తరాలను ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దవచ్చని పేర్కొన్నారు.ఈ మహత్తర కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, జీహెచ్ఎంసీ అధికారులు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, పారిశుద్ధ్య కార్మికులు, సామాజిక కార్యకర్తలు, వాలంటీర్లు సమిష్టిగా కృషి చేస్తున్నారని ఆయన అభినందించారు.అదేవిధంగా హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని అన్ని పోలియో కేంద్రాల్లో విధులు నిర్వహిస్తున్న వాలంటీర్లు, ఆరోగ్య సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తల సేవలను గుర్తిస్తూ బీఎల్వై చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అల్పాహారం మరియు తాగునీటి సదుపాయాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు తమ చిన్నారులకు పోలియో చుక్కలు వేయించగా, స్థానిక ప్రజలు, సామాజిక కార్యకర్తలు, జీహెచ్ఎంసీ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## అర్చకరత్నం.. పాత్రికేయ ముత్యం..

## జర్నలిస్ట్ ప్రభాకర్ శర్మను కోల్పోవడం దురదృష్టకరం..

శర్మ పార్థివ దేహానికి నివాళులు అర్పించిన షాద్ నగర్ జర్నలిస్టులు కెపి, మోహన్ రెడ్డి, రంగనాథ్



( లోకల్ గైడ్ షాద్ నగర్ )అర్చక రత్నంగా.. పాత్రికేయ ముఖ్యంగా.. వెలుగు వెలిగిన ప్రభాకర్ శర్మను ఇంత త్వరగా కోల్పోవడం దురదృష్టకరమని జర్నలిస్టులు మోహన్ రెడ్డి, ఎండి ఖాజాపాషా (కేపి), కస్తూరి రంగనాథ్ అన్నారు. బాలానగర్ మండల పాత్రికేయుడు, ఈనాడు మాజీ పాత్రికేయుడు ప్రభాకర్ శర్మ మృతి పట్ల వారిని నేర్పించారు. ఆదివారం బాలానగర్ మండల కేంద్రంలో ఆయన స్వగృహానికి వెళ్లి పూలమాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. 27 సంవత్సరాలుగా పాత్రికేయ రంగంలో ఉండి సేవలు అందించిన శర్మ ఇటీవల అనారోగ్యానికి గురై మరణించడంతో పాత్రికేయ వర్గంలో విషాదం నెలకొంది. అందరితో మంచి వ్యక్తిగా పేరు తెచ్చుకున్న శర్మ ఈ లోకాల మరణం చెందడం పట్ల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శర్మ మరణ వార్త తెలిసి బంధుమిత్రులు పెద్ద ఎత్తున అక్కడికి హాజరయ్యారు. ప్రముఖులు ఆయనకు నివాళులు అర్పించారు.

### ఆత్మీయ మిత్రుడు శర్మ..

సీనియర్ జర్నలిస్ట్ ఎల్. మోహన్ రెడ్డి పాత్రికేయ వృత్తిలోనే కాకుండా, వ్యక్తిగతంగా కూడా శర్మ తనకు ఆత్మీయ మిత్రుడని సీనియర్ పాత్రికేయుడు ఎల్. మోహన్ రెడ్డి అన్నారు. శర్మ మరణం పాత్రికేయ వర్గాల్లోనే కాకుండా, బ్రాహ్మణ వర్గాలలోను, అర్చకవర్గాలలోను తీరని లోటని ఆయన పేర్కొన్నారు. ప్రభాకర్ శర్మ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నానని, వారి కుటుంబానికి ఆ దైవం మనోధైర్యాన్ని చేకూర్చాలని కోరుకుంటున్నానని వెల్లడించారు. ప్రభాకర్ శర్మతో పాత్రికేయుడుగా తనకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు.

### బహుముఖ ప్రజ్ఞాశాలి శర్మ.. జర్నలిస్టు కేపీ

ఒకవైపు అర్చకుడిగా నిత్య దైవ పూజలు చేస్తూ, ఎంతోమంది వివాహాలు చేసి వారి జీవితాలను నిలబెట్టిన వ్యక్తిగా శర్మ అందరికీ సుపరిచితుడని జర్నలిస్టు కేపీ అన్నారు. అదేవిధంగా పాత్రికేయుడుగా తన ప్రస్థానంలో ఎన్నో అద్భుతమైన వార్తలు రాసి అలరించిన వ్యక్తి అని కొనియాడారు. ప్రతి ఒక్కరితో నవ్వుతూ నవ్విస్తూ స్నేహపూర్వకంగా ఉండే శర్మ మరణం జర్నలిస్టులకు తీరని లోటని ఆయన అన్నారు. శర్మ కుటుంబానికి భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకుంటున్నట్లు వెల్లడించారు. ఆయన కుటుంబానికి తాము ఎప్పుడూ అండగా ఉంటామని ఈ సందర్భంగా జర్నలిస్టు కేపీ చేశారు. స్పష్టం చేశారు.

## జూలై 24 లోగా ఎస్.ఐ.ఆర్. ప్రక్రియ పూర్తి చేయాలి: ఓటర్ల జాబితా అనుసంధానంపై కలెక్టర్ రాజర్షి షా కీలక ఆదేశాలు



అదిలాబాద్ జిల్లా జూన్ 28 లోకల్ గైడ్)పౌరులందరూ బాధ్యతగా జూలై 24 లోగా తమ వివరాలను నమోదు చేసుకుని ఎస్.ఐ.ఆర్ ప్రక్రియను జిల్లాలో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని హామలీవాడ, భాగ్యనగర్ కాలనీల్లో ఎస్.ఐ.ఆర్. పక్రియను ఆయన క్షేత్ర స్థాయిలో పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కాలనీలో పర్యటిస్తూ ఓటర్లకు అవగాహన కల్పిస్తూ ఎన్యూమరేషన్ ఫారం ను ఓటర్లకు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమం జూన్ 25 నుండి ప్రారంభమై జూలై 24 వరకు కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కాలవ్యవధిలో ఓటర్ల వివరాల సేకరణ, సవరణలు, అనుసంధాన ప్రక్రియను ముమ్మరంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో పోలింగ్ చిట్టీలు అందజేసే బూత్ స్థాయి అధికారులు ప్రతి ఇంటిని సందర్శిస్తారనీ, వారు ప్రతి కుటుంబానికి రెండు జతల ఎన్యూమరేషన్ ఫారాలను అందిస్తారని తెలిపారు. ప్రజలు ఈ ఫారాలను సక్రమంగా పూరించి, తమ ప్రస్తుత ఓటు వివరాలను 2002 ఓటర్ల జాబితాతో తమ పేరు లేదా తమ కుటుంబ సభ్యులైన తల్లి, తండ్రి, తాత, నానమ్మ/అమ్మమ్మ తదితరుల వివరాలు ఉన్నాయో లేదో సరిచూసుకోవాలని, లింక్ చేయాల్సి ఉంటుందని సూచించారు. ఆ వివరాలను ప్రస్తుతం పూరిస్తున్న ఎన్యూమరేషన్ ఫారంలో పొందుపరచాల్సి ఉంటుందనీ, ఆ తర్వాత పూర్తిగా నింపిన ఫారంపై సంతకం చేసి, ఒక పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోను జతపరిచి సంబంధిత బీఎల్ఓకి అందజేయాలన్నారు. ఇందులో ఒక కాపీని బీఎల్ఓ తీసుకుంటారని, మరో కాపీని ఓటరు తమ వద్ద భద్రంగా ఉంచుకోవాలని పేర్కొన్నారు.ఓటర్లు తమ ఓటు వివరాలను తెలుసుకోవడానికి బీఎల్ఓలను సంప్రదించవచ్చని, లేదా సాంకేతిక పరిజ్ఞానం ఉన్నవారు సొంతంగా ఙశీవతీం.వఎఱ.స్త్రశీజ.ఱఅ వెబ్‌సైట్‌ను సందర్శించి, 'హముతీఎష్ట్ర ఎఎ జుశ్రీవష్శీతీఖశ్రీ' ఆప్షన్ ద్వారా తమ సమాచారాన్ని ఉచితంగా తెలుసుకోవచ్చని సూచించారు. 2002 ఓటర్ల జాబితాతో ప్రస్తుత ఓటును లింక్ చేయడం వల్ల ఓటు కట్ అవుతుందనే ప్రచారంలో ఎలాంటి నిజం లేదని, అటువంటి అపోహలను ఎవరూ నమ్మవద్దని స్పష్టం చేశారు. ఎన్యూమరేషన్ ఫారం సమర్పించిన ప్రతి ఒక్కరి ఓటు ఖచ్చితంగా భద్రంగా ఉంటుందని, ఈ ఫారాలు ఇవ్వని వారి ఓట్లు మాత్రమే భవిష్యత్తులో తొలగించబడే అవకాశం ఉంటుందని హెచ్చరించారు. ఈ ఎన్నికల ఓటర్ల సవరణ ప్రక్రియలో పాల్గొనడం ప్రతి పౌరుని యొక్క ప్రాథమిక బాధ్యత అని కలెక్టర్ గుర్తుచేశారు. కాబట్టి జిల్లాలోని పౌరులందరూ బాధ్యతగా వ్యవహరించి, జూలై 24 లోగా తమ వివరాలను నమోదు చేసుకుని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ జగదీశ్వర్ రావు, మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష, పట్టణ తహసిల్దార్ శ్రీనివాస్, వార్డు కౌన్సిలర్ పద్మావార్ రాకేష్, గంట జీవన్, సూపర్ వైజర్లు, బిఎల్ఓలు, కాలనీ వాసులు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోలియో రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి:జిల్లా కలెక్టర్ రాజర్షిషా

ఐదేళ్లలోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కలు వేయించాలి: మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష



అదిలాబాద్ జిల్లా జూన్ 28 (లోకల్ గైడ్)జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. ఆదివారం పట్టణంలోని హమాలీవాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ, ప్రభుత్వ ఆరోగ్య శాఖల సంయుక్త ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా చేపట్టిన 'పల్స్ పోలియో' పంపిణీ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష తో ఆయన ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన్నారులకు కలెక్టర్, ప్రజాప్రతినిధులు, అధికారులు పోలియో చుక్కలను వేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పోలియో రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సమాజంలో పోలియో మహమ్మారిని పూర్తిగా నివారించి, రాబోయే తరాలకు అంగవైకల్యం లేని ఆరోగ్యకరమైన భవిష్యత్తును అందించడమే ధ్యేయంగా ఈ ప్రత్యేక డ్రైవ్‌ను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. 0 నుండి 5 సంవత్సరాల (ఐదేళ్లలోపు) వయస్సు గల పిల్లలందరికీ తప్పనిసరిగా రెండు చుక్కల పోలియో వ్యాక్సిన్ వేయించాలని స్పష్టం చేశారు. గతంలో పోలియో చుక్కలు వేయించామనే కారణంతో ఈ విడతను నిర్లక్ష్యం చేయవద్దని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. గత రికార్డులు లేదా గతంలో తీసుకున్న టీకాలతో సంబంధం లేకుండా, పల్స్ పోలియో ఆదివారం నాడు నిర్వహించే ప్రతి విడతలోనూ ఐదేళ్లలోపు పిల్లలందరికీ మళ్లీ చుక్కల మందు వేయించడం శాస్త్రీయంగా ఎంతో అవసరమని వివరించారు. అపోహలు సందేహాలకు తావు ఇవ్వకుండా, ప్రతి ఒక్క తల్లిదండ్రులు తమ పిల్లల ఉజ్వల, ఆరోగ్యకరమైన భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఈ రోజే పోలియో చుక్కలు వేయించాలని కోరారు. మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ, ఐదేళ్లలోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కలు వేయించాలని అన్నారు. జిల్లాలోని ఐదేళ్లలోపు పిల్లలందరికీ వంద శాతం పోలియో చుక్కలు అందించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ఇందులో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, మున్సిపల్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ పద్మవర్ రాకేష్, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డా.సాధన, రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్, జిల్లా సంక్షేమ అధికారి మిల్కా, ప్రోగ్రామ్ అధికారి శ్రీనివాస్, సుమలత, కాలనీ వసూలు, చిన్నారులతో పాటు తల్లిదండ్రులు, ఇతర అధికారులు, వైద్య శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్‌లో ఘనంగా పి.వి. నరసింహారావు 105వ జయంతి వేడుకలు



నిర్మల్ జిల్లా ప్రతినిధి జూన్ 28 (లోకల్ గైడ్)భారత మాజీ ప్రధానమంత్రి భారతరత్న పి.వి. నరసింహారావు గారి 105వ జయంతి సందర్భంగా నిర్మల్ జిల్లా కేంద్రంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు గారు, ఖానాపూర్ ఎమ్మెల్యే, నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు బొజ్జు పటేల్ గారు, నిర్మల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కూచాడి శ్రీహరిరావు గారు, నిర్మల్ మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ గారు పాల్గొని జిల్లా కేంద్రం లో శాంతినగర్ చౌరస్తా లోని పి.వి. నరసింహారావు గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. దేశ ఆర్థికాభివృద్ధికి, పరిపాలనలో ఆయన అందించిన విశిష్ట సేవలను ఈ సందర్భంగా కొనియాడారు.

## కాంగ్రెస్ మంత్రుల ఆదిలాబాద్ పర్యటనతో మైనార్టీలకు ఒరిగిందేమీ లేదు: మాజీ మంత్రి జోగు రామన్న



అదిలాబాద్ జిల్లా జూన్ 28 (లోకల్ గైడ్)కాంగ్రెస్ మంత్రులు, మైనార్టీ చైర్మన్లు ఆదిలాబాద్ జిల్లాలో చేపట్టిన పర్యటన పూర్తిగా వ్యర్థమైందని, ఎంతో ఆశతో ఎదురుచూసిన మైనార్టీ ప్రజలను ఈ పర్యటన తీవ్ర అసంతృప్తికి గురిచేసిందని మాజీ మంత్రి జోగు రామన్న విమర్శించారు.ఆదివారం జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మైనార్టీల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చి రాష్ట్రవ్యాప్తంగా 200 మైనార్టీ గురుకులాలను ఏర్పాటు చేశారని గుర్తు చేశారు.ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో బాలురు, బాలికల కోసం నిర్మించిన మైనార్టీ గురుకులాల భవనాలను గత బీఆర్ఎస్ ప్రభుత్వమే పూర్తి చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ మంత్రులు, చైర్మన్లు వాటిని ప్రారంభించడం తప్ప కొత్తగా చేసిన అభివృద్ధి ఏమీ లేదని ఎద్దేవా చేశారు.గురుకులాలను ప్రారంభించిన అనంతరం అక్కడి విద్యార్థులతో మాట్లాడకుండా, విద్యా విధానంపై సమీక్ష చేయకుండా వెళ్లిపోవడం వారి అసమర్థ పాలనకు నిదర్శనమని అన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వంలో మైనార్టీల విద్యాభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వడంతో అనేక మంది ఇంజినీర్లు, వైద్యులుగా ఎదిగారని తెలిపారు. ఆదిలాబాద్ జిల్లాలో మైనార్టీల అభివృద్ధి కోసం రూ.18 కోట్లు మంజూరు చేసి మసీదులు, గ్రేవ్‌యార్డులు తదితర అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామని చెప్పారు.అలాగే మైనార్టీ స్టడీ సర్కిల్ శిక్షణ కేంద్రం కోసం రూ.4 కోట్లు, రావాల్సి ఉన్నదన్నారు. బి ఆర్ఎస్ ప్రభుత్వంలో రూ.14 కోట్లతో మైనార్టీ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించుకోవడం జరిగింది అన్నారు.. షాదీ ముబారక్ పథకం ద్వారా మైనార్టీ కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించామని పేర్కొన్నారు.ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కంటే మంత్రుల పర్యటనల ఖర్చులకే అధిక ప్రాధాన్యత ఇస్తోందని, మైనార్టీల అభివృద్ధిపై పూర్తిగా విఫలమైందని ఆరోపించారు.భవిష్యత్తులో ఆదిలాబాద్ జిల్లాకు వచ్చే మంత్రుల పర్యటనలు కేవలం ప్రారంభోత్సవాలకు పరిమితం కాకుండా, జిల్లాకు కొత్త అభివృద్ధి ప్రాజెక్టులు, నిధులు తీసుకువచ్చేలా ఉండాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో యూనిస్ అక్బానీ, సాజితోద్దీన్, సలీం పాషా, ఎజాజ్, అసిఫ్, జెమిల్, సూర్యకాంత్,తదితరులు పాల్గొన్నారు.

## పోలియో రహిత సమాజ నిర్మాణం ప్రతి ఒక్కరి బాధ్యత.

## చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.



లోకల్ గైడ్ రాజేంద్రనగర్ : పోలియో రహిత సమాజ నిర్మాణం ప్రతి ఒక్కరి బాధ్యత అని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఆదివారం గణేష్ నగర్ లోని మండల పరిషత్ పాఠశాలలో ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఐదేళ్లలోపు చిన్నారులందరికీ తల్లిదండ్రులు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. పోలియో మహమ్మారి లేని ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని కోరారు. పోలియో చుక్కలు నిండు జీవితానికి అమృతం లాంటివన్నారు. ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలను వేయించాలని ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందన్నారుఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, స్థానిక నాయకులు టి ప్రేమ్ గౌడ్, బస శ్రీనివాస్, వివేక్, లక్ష్మయ్య గుప్తా, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రతి చిన్నారి ఆరోగ్యమే దేశ భవిష్యత్తు

## రెండు చుక్కల పోలియో మందు -- చిన్నారుల ఆరోగ్యానికి పెద్ద రక్షణ

-- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్



భద్రాద్రి జిల్లా, కరకగూడెం : లోకల్ గైడ్ (జిల్లా బ్యూరో):జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు, అభివృద్ధి ప్రదాత పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు ఆదివారం కరకగూడెం మండలం కరకగూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన పల్స్ పోలియో చుక్కల కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్, గ్రామ సర్పంచ్ పోలేబోయిన సుజాత పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "పోలియో రహిత భారతదేశ నిర్మాణంలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరం. ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించడం ద్వారా వారి ఆరోగ్యాన్ని పరిరక్షించవచ్చు. రెండు చుక్కల పోలియో మందు చిన్నారుల జీవితానికి పెద్ద రక్షణగా నిలుస్తుంది" అని అన్నారు. ప్రభుత్వ ఆరోగ్య శాఖ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న జాతీయ పల్స్ పోలియో కార్యక్రమానికి ప్రజలందరూ సహకరించి విజయవంతం చేయాలని, ఏ చిన్నారినీ పోలియో చుక్కలకు దూరం చేయవద్దని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు, ఆరోగ్య శాఖ అధికారులు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ముదిగొండ పోలీస్ స్టేషన్ ఖమ్మం ...



లోకల్ గైడ్. ఖమ్మంఆంధ్రప్రదేశ్ నుండి ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు కఠిన చర్యలు..రాష్ట్ర సరిహద్దులో ఏర్పాటు చేసిన చెక్ పోస్టును తనిఖీ చేసిన రూరల్ ఏసీపీఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణకు ఇసుక అక్రమ రవాణాకు పాల్పడే వారి పట్ల అత్యంత కఠినంగా వ్యవహరించాలని ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి పోలీస్ స్టేషన్ అధికారులకు ఆదేశించారు. ఆదివారం ముదిగొండ మండలం రాష్ట్ర సరిహద్దులోని మల్కాపురం క్రాస్ రోడ్డు గల చెక్ పోస్ట్ ను ముదిగొండ సిఐ మురళి తో కలసి రూరల్ ఏసీపీ తనిఖీ చేశారు. ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణకు అక్రమ ఇసుక రవాణాను అడ్డుకునేందుకు సరిహద్దు పోలీస్ స్టేషన్ల పోలీస్ అధికారులు కఠిన చర్యలు చేపట్టాలని, సరిహద్దు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక చెక్‌పోస్టుల ద్వారా పూర్తిస్థాయిలో నిర్మూలించేలా పకడ్బందీ చర్యలు చేపట్టాలని, అక్రమంగా తరలిస్తున్న లారీలను సీజ్ చేయాలని ఆదేశించారు. రవాణాకు అవకాశం ఉన్న అన్ని మార్గాలలో చెక్ పోస్టుల ద్వారా ఇసుక అక్రమ రవాణాపై నిరంతరం పర్యవేక్షణ ఉంచాలన్నారు. ఇసుక అక్రమంగా రవాణా చేసినా, నిల్వ ఉంచినా వెంటనే చట్ట ప్రకారం జరిమానాలు విధించడం, కేసులు నమోదు చేయడం, వాహనాలను జప్తు చేయాలన్నారు. అధికారులంతా ఇసుక అక్రమ రవాణాపై నిరంతరం నిఘా ఉంచాలని సూచించారు. ఖమ్మం రూరల్ పరిధిలో ఏర్పాటు చేసిన సరిహద్దు చెక్ పోస్టులలో పోలీస్ సిబ్బంది మూడు షిఫ్టులలో 24 గంటలు పనిచేస్తాయని పేర్కొన్నారు.

## జయప్రద చేతుల మీదుగా పవర్ కిడ్స్ కు

ప్రతిష్ఠాత్మక 'దక్షిణ భారత గర్వ పురస్కారం-2026' మనోజ్ మిశ్రా కు అందజేత




కుత్బుల్లాపూర్ జూన్ 28 (లోకల్ గైడ్ ప్రతినిధి)చిన్నారులకు విజ్ఞానంతో కూడిన వినోదాన్ని అందిస్తూ, నాణ్యమైన విద్యా ప్రధాన కార్యక్రమాల రూపకల్పనలో విశిష్ట సేవలు అందిస్తున్న పవర్ కిడ్స్ సంస్థకు ప్రతిష్ఠాత్మక లి'దక్షిణ భారత గర్వ పురస్కారం--2026'లి లభించింది. హైదరాబాద్లోని పార్క్ హోటల్లో అత్యంత వైభవంగా నిర్వహించిన పురస్కార ప్రదానోత్సవంలో ప్రముఖ సినీనటి, మాజీ రాజ్యసభ సభ్యురాలు జయప్రద చేతుల మీదుగా పవర్ కిడ్స్ సంస్థ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి మనోజ్ మిశ్రా ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారాన్ని అందుకున్నారు. చిన్నారుల మేధో వికాసానికి దోహదపడే విద్యా, వినోద, యానిమేషన్, సృజనాత్మక కార్యక్రమాలను రూపొందిస్తూ, దేశీయంగానే కాక అంతర్జాతీయ స్థాయిలోనూ తన ప్రత్యేక గుర్తింపును చాటుకుంటున్న పవర్ కిడ్స్ సేవలను గుర్తించి ఈ అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మనోజ్ మిశ్రా మాట్లాడుతూ, ఈ గౌరవం పవర్ కిడ్స్ బృందం అంకితభావానికి, నిరంతర కృషికి దక్కిన గుర్తింపని పేర్కొన్నారు. పిల్లల్లో సృజనాత్మకత, విజ్ఞానం, నైతిక విలువలను పెంపొందించే అత్యుత్తమ కార్యక్రమాలను రూపొందించడమే తమ లక్ష్యమని, భవిష్యత్తులో మరింత నాణ్యమైన కంటెంట్తో ప్రపంచవ్యాప్తంగా భారతీయ చిన్నారులకు చేరువయ్యేలా కృషి కొనసాగిస్తామని తెలిపారు. ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారం పవర్ కిడ్స్ సంస్థ సాధించిన విజయాల్లో మరో గర్వకారణంగా నిలవడంతో పాటు, చిన్నారుల కోసం నాణ్యమైన కంటెంట్ సృష్టించాలనే సంస్థ సంకల్పానికి మరింత బలాన్నిచ్చిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, పారిశ్రామికవేత్తలు, విద్యావేత్తలు, వైద్య నిపుణులు, కార్పొరేట్ ప్రతినిధులు, సామాజిక సేవకులు పాల్గొని అవార్డు గ్రహీతలను అభినందించారు.

## ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి : జిల్లా కలెక్టర్ అంకిత్

పాల్వంచలో పల్స్ పోలియో కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్



భద్రాద్రి జిల్లా, పాల్వంచ : లోకల్ గైడ్ (జిల్లా బ్యూరో) :జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఆదివారం పాల్వంచ మండలం ఇందిరానగర్ కాలనీలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ)లో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అంకిత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించిన జిల్లా కలెక్టర్, జిల్లాలో ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కలు వేయించకుండా మిగిలిపోకుండా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లాలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఆదివారం పోలియో చుక్కలు వేయించుకోలేకపోయిన చిన్నారులకు జూన్ 29, 30 తేదీల్లో ఆరోగ్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలు వేస్తారని పేర్కొన్నారు. ప్రయాణాల్లో ఉన్న కుటుంబాలు బస్ స్టాండ్లు, రైల్వే స్టేషన్లలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పోలియో కేంద్రాలను వినియోగించుకోవాలని సూచించారు. అలాగే ఇటుక బట్టీలు, వ్యవసాయ పనులు, నిర్మాణ ప్రదేశాలు మరియు ఇతర పని ప్రదేశాల్లో ఉన్న చిన్నారులకు కూడా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. "పోలియో నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి. ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి ప్రభుత్వ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి" అని జిల్లా కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా తుకారాం రాథోడ్, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, వైద్యులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఎన్ఐఎస్ కోచ్‌గా గుర్తింపు పొందిన ఉప్పుశెట్టి రాకేష్




భద్రాద్రి జిల్లా, పాల్వంచ : లోకల్ గైడ్ (జిల్లా బ్యూరో) :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలానికి చెందిన యువ క్రీడా శిక్షకుడు ఉప్పుశెట్టి రాకేష్ జాతీయ స్థాయిలో మరో అరుదైన గుర్తింపు సాధించారు. బాస్కెట్‌బాల్ కోచ్‌గా సేవలందిస్తున్న ఆయన, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎస్ఏఐ) ఆధ్వర్యంలో బెంగళూరులోని నేతాజీ సుభాస్ సదరన్ సెంటర్లో నిర్వహించిన ఎన్.ఐ.ఎస్ (బాస్కెట్‌బాల్) కోర్సును విజయవంతంగా పూర్తి చేసి అధికారిక ఎన్.ఐ.ఎస్ కోచ్ సర్టిఫికేషన్ పొందారు. డిసెంబర్-2025 నుంచి జనవరి-2026 వరకు నిర్వహించిన ఈ ప్రతిష్టాత్మక కోర్సులో ఆధునిక కోచింగ్ విధానాలు, క్రీడా విజ్ఞానం, ఆటగాళ్ల నైపుణ్యాభివృద్ధి, ఫిట్‌నెస్ నిర్వహణ, శారీరక దృఢత్వం వంటి అంశాలపై ప్రత్యేక శిక్షణ పొందారు. గత మూడు సంవత్సరాలుగా బాస్కెట్‌బాల్ కోచ్‌గా సేవలందిస్తున్న ఉప్పుశెట్టి రాకేష్, యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంతో పాటు బాస్కెట్‌బాల్ క్రీడ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారు. నాణ్యమైన శిక్షణ అందిస్తూ భవిష్యత్ క్రీడాకారులను తీర్చిదిద్దడంలో తన వంతు పాత్ర పోషిస్తున్నారు. ఈ సందర్భంగా క్రీడా రంగ ప్రముఖులు, సహచర కోచ్‌లు, క్రీడాకారులు, క్రీడాభిమానులు ఉప్పుశెట్టి రాకేష్‌కు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఆయన సాధించిన ఈ ఘనత భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు గర్వకారణమని పేర్కొంటూ, భవిష్యత్తులో జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో మరింత మంది ప్రతిభావంతులైన క్రీడాకారులను తీర్చిదిద్ది జిల్లాకు మరింత పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## తిప్పాపురంలో అటవీ హక్కుల భూమిపై వివాదం అధికారులు జోక్యం చేసుకోవాలని బాధిత కుటుంబం విజ్ఞప్తి



భద్రాద్రి జిల్లా, చర్ల : లోకల్ గైడ్ :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని తిప్పాపురం గ్రామానికి చెందిన కారం విజయ్ కుమార్ (తండ్రి: రామారావు) తనకు ప్రభుత్వం మంజూరు చేసిన అటవీ హక్కుల (ఆర్ వో ఎఫ్ ఆర్) భూమిపై వివాదం నెలకొందని ఆరోపించారు. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం, తనకు ప్రభుత్వం ఆర్ వో ఎఫ్ ఆర్ నం. 022100427550 కింద 0.25 సెంట్ల భూమికి అటవీ హక్కుల పట్టా పాస్‌బుక్ జారీ చేసిందన్నారు. అయితే, ఛత్తీస్‌గఢ్ నుంచి వలస వచ్చామని చెప్పుకునే కొందరు మురియా తెగకు చెందిన వ్యక్తులు ఆ స్థలం తమదేనని, ప్రభుత్వ పట్టాను "దొంగ పట్టా"గా అభివర్ణిస్తూ తమను బెదిరిస్తున్నారని ఆరోపించారు. అదే స్థలంలో రైస్ మిల్లు ఏర్పాటు చేస్తామని చెబుతూ పాకలు వేసేందుకు ప్రయత్నిస్తున్నారని, ప్రభుత్వం అధికారికంగా జారీ చేసిన పట్టాను దొంగ పట్టా అని చెప్పడం సరికాదని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా, అక్రమంగా వలస వచ్చిన కొందరు వ్యక్తులు పెద్దఎత్తున అటవీ ప్రాంతాలను నరికి ఆక్రమిస్తున్నారని, ఒక్కో వ్యక్తి 70 నుంచి 80 ఎకరాల వరకు అటవీ భూమిని ఆక్రమిస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. ఈ వ్యవహారంపై జిల్లా యంత్రాంగం, అటవీ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు వెంటనే స్పందించి నిష్పక్షపాతంగా విచారణ జరిపి, ప్రభుత్వ రికార్డుల ఆధారంగా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబం విజ్ఞప్తి చేసింది.

# వైరా ఏసీపీ కార్యాలయం ఖమ్మం..













లోకల్ గైడ్. ఖమ్మంరైతు ఆశీర్వాద సభ వేదిక వద్దకు చేరుకోవాల్సిన మార్గాలు: వైరా ఏసీపీఈనెల 30న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గారి పర్యటన నేపథ్యంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సూచించిన మార్గాలలో ప్రయాణించి చింతకాని మండలం, జగన్నాధపురం గ్రామంలో జరిగే రైతు ఆశీర్వాద సభ వేదిక వద్దకు సురక్షితంగా చేరుకోవాల్సిందిగా వైరా ఏసీపీ సారంగపాణి విజ్ఞప్తి చేశారు.రైతు ఆశీర్వాద సభకు విచ్చేయు ప్రజలందరూ ట్రాఫిక్ పోలీసుల సూచనలను తప్పనిసరిగా పాటించి, తమకు కేటాయించిన పార్కింగ్ స్థలాలలోనే వాహనాలను నిలిపి సభా ప్రాంగణానికి చేరుకోవాలని సూచించారు

### మార్గాలురైతు ఆశీర్వాద సభకు విచ్చేయు ప్రజలకు ట్రాఫిక్ మరియు పార్కింగ్ సూచనలు..

1. పాలేరు నియోజకవర్గం కు చెందిన 4 మండలాలు, ముదిగొండ మండలం నుండి రైతు ఆశీర్వాద సభకు విచ్చేయు బస్సులు,ప్రజలు వెంకటగిరి ఎక్స్ రోడ్ వద్ద హైవే ఎక్కి, ధంసలాపురం వద్ద దిగి, పందిళ్లపల్లి మీదుగా వచ్చి వారికి కేటాయించిన పార్కింగ్ స్థలాలు 1 నుండి 5 వరకు వినియోగించుకోవలెను. 2. కారేపల్లి, కామేపల్లి మండలాల నుండి వచ్చే బస్సులు, ప్రజలు ఖమ్మం టౌన్ -- ముస్తఫా నగర్ మీదుగా పందిళ్లపల్లి చేరుకొని వారికి కేటాయించిన పార్కింగ్ స్థలాలు 1 నుండి 5 వరకు వినియోగించుకోవలెను. 3. సత్తుపల్లి, పెనుబల్లి, వేంసూర్, కల్లూరు మండలాల నుండి వచ్చే బస్సులు, ప్రజలు కల్లూరు వద్ద గ్రీన్ ఫీల్డ్ హైవే ఎక్కి, చింతకాని మండలం కోదుమూరు వద్ద దిగి, చింతకాని మీదుగా వచ్చి వారికి కేటాయించిన పార్కింగ్ స్థలాలు 7, 8 మరియు 15 వినియోగించుకోవలెను. 4. వైరా, కొనిజర్ల మండలాల నుండి వచ్చే ప్రజలు కొనిజర్ల మండలం బస్వాపురం, పెద్ద గోపతి, నేరేడ మీదుగా, చింతకాని ద్వారా వచ్చి వారికి కేటాయించిన పార్కింగ్ స్థలాలు 7, 8 మరియు 15 వినియోగించుకోవలెను. 5. ఏన్కూరు, తల్లాడ మండలాల నుండి వచ్చే బస్సులు, ప్రజలు వి. వెంకటాయపాలెం -- వందనం -- చింతకాని మార్గం ద్వారా వచ్చి వారికి కేటాయించిన పార్కింగ్ స్థలాలు 7, 8 మరియు 15 వినియోగించుకోవలెను. 6. ఎర్రుపాలెం, మధిర, బోనకల్లు, చింతకాని మండలాల నుండి వచ్చే ప్రజలు బోనకల్లు -- నాగలంచ మార్గం ద్వారా వచ్చి వారికి కేటాయించిన పార్కింగ్ స్థలాలు 10, 11, 12, 13 మరియు 14 వినియోగించుకోవలెను. 7. చింతకాని మండలం మత్కేపల్లి నామవరం వైపు ఉన్న ముదిగొండ మండలానికి సంబంధించిన గ్రామాలకు చెందిన బస్సులు, ప్రజలు మత్కేపల్లి క్రాస్ రోడ్డు నుంచి పందిల్లపల్లి ద్వారా వారికి కేటాయించినా పార్కింగ్ స్థానాలు 1 నుంచి 5 వరకు చేరుకోగలరు

## పేట జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శిగా అఖిలేష్...పట్టణ అధ్యక్షుడు గా రవి గౌడ్



నారాయణపేట జూన్ 28లోకల్ గైడ్ ::నారాయణపేట యూత్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రటరీ గా ఆర్. అఖిలేష్ రెడ్డి , యూత్ కాంగ్రెస్ నారాయణపేట ప్రెసిడెంట్ గా రవి గౌడ్ నియాముంచారు.ఈ మేరకు ఆదివారం సి వి ఆర్ భవన్ లో మాజీ డీసీసీ అధ్యక్షుడు కుంభం శివకుమార్ రెడ్డి వారికి నియామక పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా శివకుమార్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కోట్ల మధుసూదన్ రెడ్డి, సీనియర్ నాయకులు బండి వేణుగోపాల్, కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పేట 7 వ వార్డులో స్వచ్ఛభారత్ కార్యక్రమం



నారాయణపేట జూన్ 28:లోకల్ గైడ్ : ప్రధానమంత్రి నరేంద్రమోదీ 12 సంవత్సరాల సుపరి పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు నారాయణపేట మున్సిపాలిటీలోని 7వ వార్డు భీమండి కాలనిలో ఆదివారం బిజెపి కార్యకర్తలు స్వచ్ఛభారత్ నిర్వహించి శివాలయం శుభ్రపరిచారు, అక్కడి ప్రైమరి స్కూల్లో అమ్మ పేరుమీద ఒకమొక్క నాటారు. కేంద్రప్రభుత్వం ద్వారా లబ్ధిపొందిన లబ్ధిదారులను కలిసిన సందర్భంలో లబ్ధిదారులు మాట్లాడుతూ మోడీ పథకాల వల్ల తమకు ఎంతోలబ్ధి చేకూరింది అని చెబుతూ మోడీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మోడీ పాలనలో దేశం ఏ రకమైన అభివృద్ధి సాధించిం దో అక్కడి ప్రజలకు తెలుపు తూ ప్రతిఒక్కరు కూడా తల్లిపేరుతో ఒక మొక్కను నాటాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ పార్టీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘురామయ్య గౌడ్, 17వ వార్డు కౌన్సిలర్ కల్పన రఘురామయ్య గౌడ్,బి జె వి ఎం మాజీ పట్టణ అధ్యక్షుడు ప్రకాష్,వార్డు మహిళలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## పంచాయితీ ప్రతినిధులను సన్మానించిన గవినోళ్ల



నారాయణపేట జూన్ 28:నారాయణపేట టి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు గవినోళ్ల శ్రీనివాస్ ఆదివారం దామరిగిద్ద పంచాయితీ ప్రతినిధులను ఘనంగా సన్మానించారు .గావినోళ్ల శ్రీనివాస్ ను మర్యాద పూర్వకముగా కలిసిన దామర్ గిద్ద మండల కేంద్రం ఉప సర్పంచ్ సత్యనారాయణ. వార్డ్ మెంబెర్ బొడ్డేమ్ రాజు, వెంకటేష్, నీలి వెంకట్రాములు,ఈ సందర్భంగా ఉప సర్పంచ్, వార్డ్ సభ్యులను ఆయన ఘనంగా సన్మానం చేశారు.

## రాష్ట్ర మంత్రి పొంగులేటిని కలిసిన మాల మహానాడు నేతలు.



లోకల్ గైడ్. ఖమ్మం.తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డిని ఖమ్మం మంత్రి క్యాంపు కార్యాలయంలో మాల మహానాడు నేతలు కలిసి ఎస్సీ వర్గీకరణ ద్వారా ప్రభుత్వం కేటాయించిన రోస్టర్ పాయింట్లలో గ్రూప్ త్రీ లోని మాలలకు విద్యా ఉద్యోగాలలో తీవ్రమైన అన్యాయం జరుగుతుందని మంత్రి పొంగులేటికి వివరించారు రోస్టర్ పాయింట్లు లోని 22వ నెంబర్లో ఉన్న మాలలకు 16 లోపు కేటాయించాలని రోస్టర్ పాయింట్లను పున సమీక్షించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో నాయకులు గుంతేటి వీరభద్రం లింగాల రవికుమార్ వరద నరసింహారావు కొరివి దయానంద్ కామా ప్రభాకర్ దాసరి శ్రీనివాస్ కరాటే వేణు జమ్మి వీరబాబు గుమ్మడి కనకరాజు పంబా నాగేశ్వరరావు కొప్పుల సోమయ్య పుష్పరాజ్ నాగేందర్ పోస్టల్ కృష్ణ బిందె రమేష్ అయోధ్య + అంజి నారుమల్ల వెంకన్న కొప్పుల రామారావు పాగా యోనా తదితరులు పాల్గొన్నారు

## ఆర్థిక సంస్కరణలకు ఆద్యుడు బహుభాషా కోవిదులు రాజనీతిజ్ఞుడు భారతరత్న పీవీ నరసింహారావు.

తెలంగాణ బ్రాహ్మణ సంఘు సమాఖ్య అధ్యక్షులు పోచంపల్లి రమణారావు.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్. ఆర్థిక సంస్కరణలకు ఆద్యులు బహుభాషా కోవిదులు భారతరత్న పీవీ నరసింహారావు తెలుగు ప్రజలందరి హృదయాలలో చిరస్థాయిగా నిలిచి ఉంటారని, తెలంగాణ బ్రాహ్మణ సంఘు సమాఖ్య అధ్యక్షులు పోచంపల్లి రమణ రావు అన్నారు. ఆదివారం ఎల్బీనగర్ పరిధిలోని అల్కాపురి కాలనీలోని పీవీ నరసింహారావు విగ్రహానికి ఆయన 105వ జయంతి సందర్భంగా పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వెటర్నరీ యూనివర్సిటీకి పివి పేరు పెట్టడం నెక్లెస్ రోడ్డుకి పివి మార్గ్ అని ఆయన పేరు పెట్టడం అభినందించదగ్గ విషయమని అదే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పీవీ నరసింహారావు పేరున ఏదైనా ఒక జిల్లాను పీవీ నరసింహారావు జిల్లా గా ప్రకటించాలని పివి నరసింహారావు అజరామర కీర్తిని చాటి చెప్పే విధంగా వారి ఎత్తైన విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘు సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవులపల్లి రంగారావు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కానాల శ్యాంసుందర్రావు ప్రచార కార్యదర్శి కూడా జయరాం, నరసింహారావు, మామిడాల మధుకర్ రావు, సీనియర్ జర్నలిస్ట్ అక్కినేపల్లి పురుషోత్తమరావు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన కాదు.. నిర్బంధ పాలన సీఎం పర్యటనకు ముందు సీపీఐ(ఎం) నాయకుల అరెస్టులను ఖండిస్తూ నిరసన ప్రదర్శన .

అక్రమంగా అరెస్టు చేసిన సిపిఎం నాయకులను బేషరతుగా విడుదల చేయాలి .

సిపిఎం డిమాండ్.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నల్లగొండ పర్యటన సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడాన్ని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పి నర్సిరెడ్డి ఖండించారు. అక్రమ అరెస్టులను ఖండిస్తూ సిపిఎం దొడ్డి కొమరయ్య భవన్ నుండి సుభాష్ విగ్రహం వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి మంత్రుల పర్యటన సందర్భంగా అన్ని జిల్లాల్లో సిపిఎం నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు. మేము అధికారంలోకి వస్తే ముందస్తు అరెస్టులు చెయ్యం ప్రజాస్వామ్యాన్ని కాపాడుతామని చెప్పిన కాంగ్రెస్ సర్కార్ నేడు అదే చేస్తుందని విమర్శించారు. నిర్బంధాల ద్వారా ప్రజా ఉద్యమాలను ఆపలేరని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రజాస్వామ్యబద్ధంగా ముఖ్యమంత్రిని కలిసి ప్రజా సమస్యలపై వినతిపత్రం అందజేసేందుకు సమయం కోరిన నాయకులను గృహ నిర్బంధం చేయడం, అరెస్టు చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు.ప్రభుత్వం ప్రజల గొంతు వినకుండా నిర్బంధ చర్యలకు పాల్పడుతోందని, ఇది ప్రజా పాలన కాదని, నిర్బంధ పాలనకు నిదర్శనమని విమర్శించారు.ముందస్తుగా అరెస్టు చేసిన సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, బండా శ్రీశైలం, పాలడుగు నాగార్జున, చినపాక లక్ష్మీనారాయణ, మహమ్మద్ సలీం, దండంపల్లి సత్తయ్య, వి మధుసూదన్ రెడ్డి, ఔట రవీందర్ గార్లతోపాటు జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్లో అరెస్టు చేసిన వారిని వెంటనే భేషరతుగా విడుదల చేసి, ముఖ్యమంత్రికి వినతిపత్రం ఇచ్చే అవకాశం కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో సిపిఎం నాయకులు తుమ్మల పద్మ, గాధ నరసింహ, భీమగాని గణేష్, బొల్లు రవీంద్ర కుమార్, సల్వాజు సైదాచారి, గౌరీదేవి మధు, గంజి రాజేష్, తెలకపల్లి శ్రీనివాస్, శివ సిరాజ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైడ్ ఆఫ్ సదరన్ ఇండియా అవార్డు-- 2026' అందుకున్న దస్తగిర్ ఏ. షరీఫ్

### కార్పొరేట్ నాయకత్వం, వ్యాపార నైపుణ్యం, సామాజిక సేవలకు అరుదైన గుర్తింపు




కుత్బుల్లాపూర్ జూన్ 28 (లోకల్ గైడ్ ప్రతినిధి) వ్యాపార, కార్పొరేట్ మేనేజ్మెంట్, రియల్ ఎస్టేట్, సామాజిక సేవా రంగాల్లో మూడు దశాబ్దాలకు పైగా విశిష్ట సేవలందిస్తున్న ప్రముఖ కార్పొరేట్ నిపుణుడు దస్తగీర్ ఏ. షరీఫ్ ప్రతిష్టాత్మక "ప్రైడ్ ఆఫ్ సదరన్ ఇండియా అవార్డు--2026"ను అందుకున్నారు. హైదరాబాద్లోని ? పార్క్ హోటల్లో ఇన్స్పైడ్ సక్సెస్ మీడియా ఆధ్వర్యంలో జరిగిన అవార్డుల ప్రధానోత్సవంలో ప్రముఖ సినీనటి, మాజీ రాజ్యసభ సభ్యురాలు జయప్రద చేతుల మీదుగా ఆయన ఈ అవార్డును స్వీకరించారు. పలు జాతీయ, అంతర్జాతీయ సంస్థల్లో మార్కెటింగ్ డైరెక్టర్, టాప్ మేనేజ్మెంట్ వంటి కీలక హోదాల్లో సేవలందించిన దస్తగీర్ ఏ. షరీఫ్, సమర్థవంతమైన నాయకత్వం, వినూత్న వ్యాపార వ్యూహాలు, అంతర్జాతీయ స్థాయి మార్కెటింగ్ఆరోగ్య సంరక్షణ శ్రేష్టతనైపుణ్యంతో విశేష గుర్తింపు పొందారు. ప్రపంచ ప్రఖ్యాత ఎఫ్ ఎం సి జి బ్రాండ్లతో పనిచేసిన ఆయన ప్రస్తుతం దస్తగీర్ రియల్ ఎస్టేట్ అండ్ మేనేజ్మెంట్ సర్వీసెస్ సంస్థను విజయవంతంగా నిర్వహిస్తున్నారు. వ్యాపార రంగంతో పాటు సామాజిక సేవలోనూ చురుకుగా వ్యవహరిస్తున్న ఆయన ప్రస్తుతం లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ చార్టర్ ప్రెసిడెంట్, డిస్ట్రిక్ట్ చైర్పర్సన్గా సేవలందిస్తున్నారు. విద్య, ఆరోగ్యం, యువజన సాధికారత, సేవా కార్యక్రమాల్లో విశేష కృషి చేస్తున్నందుకు, కార్పొరేట్ నాయకత్వం మరియు సమాజ సేవలో ఆయన చేసిన విశిష సేవలనుగుర్తిస్తూ ఈ ప్రతిష్టాత్మక అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా పలువురు పారిశ్రామికవేత్తలు, కార్పొరేట్ ప్రముఖులు, సామాజిక సేవకులు దస్తగీర్ ఏ. షరీఫ్ను అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ పురస్కారాలు అందుకోవాలని ఆకాంక్షించారు.

# ఘనంగా పి .వి. జయంతి.

### పి. వి .చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్.భారతదేశ పూర్వ ప్రధాని, స్వర్గీయ పి వి నరసింహ రావు జయంతి సందర్భంగా శాసనసభ భవనం లాబీ హాల్ లోని చిత్రపటానికి శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు .ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ , డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ ముదిరాజ్ , పివి కూతురు, ఎం ఎల్ సి సురభి వాణి దేవి, అసెంబ్లీ సెక్రటరీ రేండ్ల తిరుపతి, అధికారులు.తదితరులు పాల్గొన్నారు

# ఆంధ్రప్రదేశ్ తరహాలోనే తెలంగాణలోనూ 01.09.2004 నోటిఫికేషన్ ముందు ఉద్యోగ, ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింపజేయాలి:

### తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ .



(లోకల్ గైడ్ ప్రతినిధి) . నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.ఆంధ్రప్రదేశ్లో 1 సెప్టెంబర్ 2004 కంటే ముందు నోటిఫికేషన్ విడుదలై, ఆ తర్వాత నియామకాలు పొందిన ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేస్తూ ఏపీ క్యాబినెట్ చారిత్రాత్మక నిర్ణయం తీసుకోవడం పట్ల తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ నల్లగొండ జిల్లా శాఖ హర్షం వ్యక్తం చేసింది. లబ్ధి పొందిన ఆంధ్రప్రదేశ్ ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఈ సందర్భంగా సంఘం తరపున ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.ఉమ్మడి రాష్ట్రంలో ఒకే నోటిఫికేషన్ ద్వారా, ఒకే నియామక ప్రక్రియ కింద ఎంపికైనప్పటికీ, భౌగోళిక విభజన కారణంగా ఇరు రాష్ట్రాల్లో విధుల్లో చేరిన ఉద్యోగుల పట్ల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మానవీయ కోణంలో ఆలోచించిందని, కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా న్యాయబద్ధమైన తీర్మానాన్ని ఆమోదించిందని టి ఆర్ పి ఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నిమ్మనగోటి జనార్ధన్, తరాల పరమేశ్ యాదవ్ లు కొనియాడారు. ఇదే నియామక ప్రక్రియ ద్వారా ఉమ్మడి నోటిఫికేషన్ ఆధారంగా తెలంగాణ ప్రాంతంలో విధుల్లో చేరిన వేలాది మంది ఉద్యోగ, ఉపాధ్యాయులు నేటికీ పాత పెన్షన్ హక్కును కోల్పోయి నష్టపోతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి, ఉమ్మడి నోటిఫికేషన్ల ద్వారా నియమితులైన తెలంగాణలోని ఉద్యోగ, ఉపాధ్యాయులందరికీ కూడా తక్షణమే పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేస్తూ ప్రభుత్వం తగిన నిర్ణయం తీసుకోవాలని, తద్వారా వారి పదవీ విరమణ జీవితాలకు భద్రత కల్పించాలని తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ (టీఆర్టీఎఫ్) పక్షాన తెలంగాణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# : ఎన్ ఎన్ ఆర్ వెంకటపతి ట్రస్ట్ ఆధ్వర్యంలో మెరిట్ అవార్డ్స్



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ .పేదరికం కారణంగా విద్యకు దూరం కావద్దని ఒక మంచి సదుద్దేశంతో ఎన్ ఎన్ వెంకటపతి ట్రస్ట్ ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో ఉత్తమ పదవితాలు సాధించిన విద్యార్థులకు పదివేల రూపాయల నగదు ప్రశంసా పత్రం షీల్డ్ శాలువతో సన్మానించడం జరిగింది జరగడం ఇది నలగొండ జిల్లా కే గర్వకారణంగా నిలిచిందని నలగొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఎన్ ఎన్ ఆర్ వెంకటపతి ట్రస్ట్ అధ్యక్షులు సరిపోతు వెంకటపతి ఆధ్వర్యంలో ఆదివారం పద్మశాలి భవన్ బొట్టుగూడలో 17 మంది ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులను అభినందించి అవార్డులను అందించే కార్యక్రమానికి తనను ఆహ్వానించి తన చేత సన్మానింపజేయడం ఎంతో సంతోషంగా ఉందని ఆమె అన్నారు ఈ సందర్భంగా సిరిపోతు శ్రీరాములు మాట్లాడుతూ గత అనేక సంవత్సరాలుగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులతో పాటు ఎంబిబిఎస్ ఫార్మసీ ఇంజనీరింగ్ విద్యార్థులకు ఆర్థిక సహాయం అందిస్తూ వారిని ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నేటి సమాజంలో వెంకటపతి లాంటి వ్యక్తులు ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం గొప్ప విషయం అని తెలిపారు. ట్రస్టు ద్వారా ఇప్పటికే అనేకమంది విద్యార్థులకు ప్రోత్సహించడంతోపాటు ఉన్నత స్థానంలో ఉన్నారని అందుకు పద్మశాలి సమాజం వెంకటపతి ట్రస్ట్ కు రుణపడి ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు మిరియాల యాదగిరి ,తోపాటు పోశం రఘుపతి,మిర్యాల సోమయ్య, మిరియాల యాదగిరి, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు దుడుకు లక్ష్మీనారాయణ , రిటైర్డ్ జెసి సత్యనారాయణ, సిరి పోతు లక్ష్మిరాధాకృష్ణ, సిరిపోతు అనురాధ నగేష్, సాయి ప్రణవ్, మాధురి, తో పాటు విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నామమాత్ర ఫీజులతో ప్రజలకు వైద్య సేవలు అందించాలి.

### నల్లగొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.. లోకల్ గైడ్..హాస్పిటల్ కి వచ్చే ప్రజలకు నామమాత్రం ఫీజులతో వైద్య సేవలు అందించి పట్టణ ప్రజల మన్న లను పొందాలని నల్లగొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి కోరారు. నల్లగొండ పట్టణం దేవరకొండ రోడ్డులో నూతనంగా నెలకొల్పినబిశ్రీ రూబీ స్కాన్ సెంటర్ ను ఆమె ప్రారంభించి మాట్లాడారు. డాక్టర్ పెరిక శ్రీకాంత్ డిఎన్బి, రేడియో డయాగ్నస్టిక్ గా 10 సంవత్సరాల అనుభవంతో న్యూఢిల్లీలో శిక్షణ పొంది, నేడు నల్లగొండలో వైద్యశాలను ఏర్పాటు చేయడం స్వాగతిస్తున్నామన్నారు. ధనార్జనే ధ్యేయం కాకుండా ప్రజలకు మంచి వైద్య సేవలు అందించి బీద ప్రజలను ఆదుకోవాలని కోరారు. శ్రీ రూబీ స్కాన్ సెంటర్ డాక్టర్ శ్రీకాంత్ పెరిక మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా న్యూఢిల్లీలో వైద్య సేవలు అందించిన అనుభవంతో నేడు నల్లగొండలో నూతనంగా హాస్పిటల్ ప్రారంభించామన్నారు. 24 గంటలు ప్రజలకు వైద్య సేవలు అందించడానికి అందుబాటులో. ఉంటమన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ మహమ్మద్ అష్రాఫ్ అలీ 25 డివిజన్ కార్పొరేటర్ వంగూరు నవ్యశ్రీ నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుమ్ముల మోహన్ రెడ్డి నల్లగొండ మాజీ జడ్పిటిసి వంగిరి లక్ష్మయ్య , డాక్టర్ తల్లిదండ్రులు రూతమ్మ భీమయ్య, కుటుంబ సభ్యులు శిల్పాదేవి సంతోష్ కుమార్ భీష్మ డానియల్ తదితరులు పాల్గొన్నారు.

# పదవి విరమణ వేళ కిచ్చ నాయక్ కు ఆత్మీయ వీడుకోలు

### కిచ్య నాయక్ సేవలు చిరస్మరణీయం: మార్కెట్ కమిటీ చైర్పర్సన్ యాట గీత నరసింహ




లోకల్ గైడ్:ఆమనగల్లు జూన్ 28రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్ యార్డులో వ్యవసాయ జూనియర్ సూపర్వైజర్గా సుదీర్ఘకాలం సేవలందించి పదవీ విరమణ పొందిన కిచ్య నాయక్ను మార్కెట్ కమిటీ చైర్పర్సన్ యాట గీత నరసింహ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయనను పూలమాలలు వేసి, శాలువాతో ఘనంగా సత్కరించి ఆయనఅందించిన విశిష్ట సేవలను కొనియాడారు.చైర్పర్సన్ మాట్లాడుతూ రైతుల సంక్షేమం, మార్కెట్ యార్డు అభివృద్ధి కోసం కిచ్య నాయక్ నిబద్ధతతో పనిచేశారని, ఆయన సేవలు అందరికీ ఆదర్శప్రాయమని అన్నారు. ఉద్యోగ జీవితమంతా నిజాయితీ, క్రమశిక్షణతో విధులు నిర్వర్తించి రైతుల అభిమానాన్ని సంపాదించుకున్నారని పేర్కొన్నారు.పదవీ విరమణ సందర్భంగా సహచర అధికారులు, సిబ్బంది, రైతులు కిచ్య నాయక్కు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయనకు మరింత సుఖసంతోషాలతో కూడిన జీవితం కలగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహా, సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ సభ్యులు వస్పుల శ్రీశైలం, అంజయ్య గుప్తా, తాళ్ల రవీందర్, జెల్ల రమేష్, పల్లె జంగయ్య గౌడ్, యాదయ్య, పాండు రంగయ్య, శ్యామ్ సుందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, అధికారులు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలి

### భద్రాచలం ఆర్వో అండ్ సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట



భద్రాచలం : లోకల్ గైడ్ ( జిల్లా బ్యూరో) :భారత ఎన్నికల సంఘం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ - సార్) కార్యక్రమంలో భాగంగా బూత్ లెవల్ అధికారులు (బీఎల్వోలు), సూపర్వైజర్లు ఇంటింటికి వెళ్లి ఎన్యుమరేషన్ ఫారాలు అందజేసే సమయంలో ఓటర్లకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని భద్రాచలం నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి (ఆర్వో), సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట సూచించారు. ఆదివారం భద్రాచలం మండలంలోని 145 మెడికల్ కాలనీ, 168 వెంకటేశ్వర కాలనీ, 143 గొల్ల బజార్, 173 ఏఎస్ఆర్ కాలనీ పోలింగ్ స్టేషన్ల పరిధిలో జరుగుతున్న సార్ ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా బీఎల్వోలు, సూపర్వైజర్లు ఇంటింటికి వెళ్లి ఎన్యుమరేషన్ ఫారాల ద్వారా ఓటర్ల నమోదు చేపడుతున్న తీరును పరిశీలించి, ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం పాటించాల్సిన నియమ నిబంధనలపై వారికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా ప్రతి బీఎల్వో, సూపర్వైజర్ ఎన్యుమరేషన్ ప్రక్రియను అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. వర్షాకాలం నేపథ్యంలో ఫారాలు తడవకుండా జాగ్రత్తగా భద్రపరచాలని, వాటిని పూరించేటప్పుడు ఎలాంటి పొరపాట్లు జరగకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. సంబంధిత పోలింగ్ స్టేషన్ పరిధిలోని ఓటర్లు తమ కుటుంబ సభ్యుల వివరాలను ఎన్యుమరేషన్ ఫారాల్లో నమోదు చేసే సమయంలో పూర్తి వివరాలు, అవసరమైన ఆధారాలను బీఎల్వోలకు అందించి, పేర్లు, ఇతర వివరాలు సరిగ్గా నమోదు అయ్యేలా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఎల్వోలు, సూపర్వైజర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ ముద్దుబిడ్డ పి.వి. నరసింహారావుకు ఘన నివాళులు



లోకల్ గైడ్. ఖమ్మం.ఖమ్మం, జూన్ 28: తెలంగాణ ముద్దుబిడ్డ, బహుభాషా కోవిదుడు, భారత మాజీ ప్రధానమంత్రి శ్రీ పి.వి. నరసింహారావు 105వ జయంతి సందర్భంగా ఖమ్మం ఆర్ ఒ బీ గెస్ట్ హౌస్ వద్ద ఏర్పాటు చేసిన పి.వి. గారి విగ్రహానికి నివాళులర్పించే కార్యక్రమం ఖమ్మం అర్బన్ డిసిసి అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి గారి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా దీపక్ చౌదరి.మాట్లాడుతూ, దేశ ఆర్థిక వ్యవస్థ తీవ్ర సంక్షోభంలో ఉన్న సమయంలో బంగారాన్ని కుదువ పెట్టి దేశాన్ని నడిపించాల్సిన పరిస్థితి ఏర్పడిందని గుర్తుచేశారు. అలాంటి క్లిష్ట పరిస్థితుల్లో తన అసాధారణ మేధస్సుతో ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టి, మైనార్టీ ప్రభుత్వాన్ని ఐదేళ్ల పాటు సమర్థవంతంగా నడిపి దేశ ప్రజల ప్రశంసలు పొందిన ధీరోదాత్త నాయకుడు పి.వి. నరసింహారావు గారేనని కొనియాడారు.నేడు ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారతదేశం మూడో స్థానానికి చేరువ కావడానికి పునాది నాడు పి.వి. గారు వేసిన ఆర్థిక సంస్కరణలేనని పేర్కొన్నారు. అలాగే విద్య, వైద్య రంగాల్లో ప్రపంచ దేశాలు భారతదేశం వైపు చూడటానికి కారణం కూడా పి.వి. నాటిన అభివృద్ధి విత్తనాలేనని వివరించారు.ఈ కార్యక్రమంలో అగ్రికల్చరల్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ వై. హనుమంతరావు, జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ ఖాదర్ బాబా, డీసీసీ ఖమ్మం కార్పొరేషన్ ఉపాధ్యక్షులు మరియు బ్రాహ్మణ సంఘ నాయకులు కోసూరి ప్రసాద్, మాజీ కార్పొరేటర్లు వడ్డెబోయిన నరసింహారావు, దుద్దుకూరి వెంకటేశ్వర్లు, తోట వీరభద్రం, మందడపు మనోహర్, పాలకుర్తి నాగేశ్వరరావు, ఐఎన్టీయూసీ అధ్యక్షులు నరాల నరేష్, మోహన్ నాయుడు, ఓబీసీ సెల్ ఛైర్మన్ బాణాల లక్ష్మణ్, బ్రాహ్మణ సంఘ నాయకులు పలివెల సుబ్బారావు, చకిలం జనార్దన్ రావు, గెంటేల శ్రీనివాసరావు, విన్నకోట సంతోష్, కొలిపాక అన్నపూర్ణ, ఏడునూతల ప్రభాకర్, ముజీబ్, ప్రధాన కార్యదర్శి బడే సాహెబ్, కార్యదర్శులు కల్వల శ్రీనివాస్, కోనేటి నారాయణ, పత్తికొండ శ్రీనివాసరావు, సంపటం శ్రీనివాసరావు, దామ స్వరూప్, గొడవర్తి శ్రీనివాసరావు, దారుమళ్ళ భాస్కరరావు, దేవర వెంకన్న, ఉపేందర్, జోగు పత్తి, ఎలగొండ శ్రీను, తోళ్ల రాకేష్ తదితరులు పాల్గొన్నారు

# ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి

### ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్



భద్రాచలం : లోకల్ గైడ్ (జిల్లా బ్యూరో) :ఐదేళ్లలోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి, భవిష్యత్తులో అంగవైకల్యం కలగకుండా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ సూచించారు. ఆదివారం భద్రాచలం పట్టణంలోని సెయింట్ పాల్ హైస్కూల్లో జాతీయ పల్స్ పోలియో నిర్మూలన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన, చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోలియో ఒక వైరస్ ద్వారా వ్యాపించే వ్యాధి అని, చిన్నతనంలోనే పోలియో చుక్కలు వేయించడం ద్వారా ఈ వ్యాధిని పూర్తిగా నివారించవచ్చని తెలిపారు. పోలియో వల్ల వచ్చే అంగవైకల్యాన్ని నివారించడంలో పల్స్ పోలియో కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ప్రతి ఇంటిలో ఐదేళ్లలోపు ఉన్న పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి ప్రభుత్వ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగస్వాములై చిన్నారుల ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏడీఎంహెచ్వో సైదులు, డిప్యూటీ డీఎంహెచ్వో శ్రీధర్, పాయం శ్రీనివాస్, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతు ఆశీర్వాద సభకు తరలిరండి.



లోకల్ గైడ్. ఖమ్మం. ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపు.రైతులే దేశానికి వెన్నెముక అని, వారి సంక్షేమం కోసం ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించారు.ఈనెల 30వ తేదీన ఖమ్మం జిల్లా చింతకానిమండలం ఝుస్త్రుఅఝుఽష్ట్రుజూబతీఝుఎ వద్ద జరుగుతున్న 'రైతు ఆశీర్వాదలిసభ'రాష్ట్ర చరిత్రలోనే అత్యంత చారిత్రాత్మకమైనదని మంత్రి తుమ్మల తెలిపారు.ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ రైతు ఆశీర్వాద సభ, అన్నదాతల ముఖాల్లో చిరునవ్వులు చూడటానికి, వారి సమస్యలను పరిష్కరించడానికి మరియు ఆధునిక వ్యవసాయ విధానాలను వారికి పరిచయం చేయడానికి ఒక అద్భుతమైన వేదికగా నిలవనుంది అన్నారు.ఈ చారిత్రాత్మక సభకు అన్ని మండలాలలోని రైతులు, ప్రజలు, మరియు పార్టీ శ్రేణులు భారీగా తరలి రావాలని ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు.

# రెండు పోలియో చుక్కలు చిన్నారుల జీవితానికి వెలుగులు.

### రాజేంద్ర నగర్ సర్కిల్లో చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన - రాష్ట్ర మహిళా కమీషన్ సభ్యురాలు ఏ. సదాలక్ష్మి.



రాజేంద్రనగర్ : లోకల్ గైడ్. అంగవైకల్య నిర్మూలనకు ఐదేళ్ల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు తప్పక వేయించాలని రాష్ట్ర మహిళా కమీషన్ సభ్యురాలు ఏ. సదాలక్ష్మి సూచించారు. రెండు పోలియో చుక్కలు చిన్నారుల జీవితానికి వెలుగునిస్తాయన్నారు. పల్స్ పోలియో దినోత్సవం సందర్భంగా రాజేంద్ర నగర్, అత్తా పూర్ సర్కిల్లోని మైలార్దేవ్ పల్లి, ఉడంగడ్డ, రాజేంద్ర నగర్ బస్తీల్లో చిన్నారులకు పోలియో చుక్కలను వేశారు. పోలియో రహిత సమాజ నిర్మాణంలో ప్రతి తల్లి భాగస్వాములు కావాలన్నారు. సంపూర్ణ ఆరోగ్య వంతమైన పౌరలను ఈ సమాజానికి అందించాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ పల్స్ పోలియో కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది డాక్టర్ వినీత్ అంగన్వాడీ టీచర్లు స్వరూప, సంగీత, లక్ష్మి, ఆశా వర్కర్లు మీనా,లావణ్య, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### పల్స్ పోలియో విజయవంతానికి ప్రతి ఒక్కరూ సహకరించాలి

# ఆమనగల్ మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్



లోకల్ గైడ్:ఆమనగల్లు, జూన్ 28 ఐదేళ్లలోపు చిన్నారులను పోలియో వ్యాధి నుంచి సంపూర్ణంగా రక్షించడమే పల్స్ పోలియో కార్యక్రమం లక్ష్యమని ఆమనగల్లు మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్ అన్నారు. ఆదివారం ఆమనగల్ ఆర్టీసీ బస్ స్టాండ్ ఆవరణలో నిర్వహించిన పల్స్ పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన చిన్నారులకు పోలియో చుక్కలు వేసి అధికారికంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించడం తల్లిదండ్రుల బాధ్యత అని అన్నారు. పోలియో రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ఒక్క చిన్నారి కూడా ఈ కార్యక్రమానికి దూరం కాకుండా చూడాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో 8వ వార్డు కౌన్సిలర్ ఎనమల రమేష్, స్థానిక నాయకులు గుండ్రాతి కుమార్ గౌడ్, సురేష్ నాయక్, గుద్దేటి శివ, ప్రభుత్వ వైద్యులు డాక్టర్ మైమునా బేగం, హెచ్ఈఓ వెంకటేశ్వరరెడ్డి, పీహెచ్ఎన్ కృపమ్మ, సూపర్వైజర్ గుజ్జరి శ్రీనివాస్, ఆశా వర్కర్లు చంద్రకళతో పాటు వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# జంతు జనన నియంత్రణ ప్రక్రియ సమర్థవంతంగా చేపట్టాలి

జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య

మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్). జంతు జనన నియంత్రణ ప్రక్రియ సమర్థవంతంగా చేపట్టాలని స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య అన్నారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని ఆండాళమ్మ కాలనీలో గల జంతు జనన నియంత్రణ కేంద్రం,డంపింగ్ యార్డును సహాయ మున్సిపల్ కమిషనర్ రాజు తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతు వీధి కుక్కల జనన నియంత్రణ శస్త్రచికిత్సలు,జంతువుల సంరక్షణ,పరిశుభ్రత పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు.జనన నియంత్రణ కేంద్రంలో నాణ్యమైన సేవలు అందిస్తు జంతు సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు.డంపింగ్ యార్డును సందర్శించి ఘన వ్యర్థాల నిర్వహణ,పరిశుభ్రత చర్యలను పరిశీలించి వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించాలని,పరిసరాలలో కాలుష్యం లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు.పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా కాసిపేట మండలం సోమగూడెం,లంబాడితండా కె గ్రామ పంచాయతీలలో తహసీల్దార్ సునీల్,ఎంపీఓ సప్దర్,సంబంధిత సర్పంచులు,పంచాయతీ కార్యదర్శులు,వైద్యాధికారులతో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించి అభివృద్ధి పనులను పరిశీలించారు.0-5 సంవత్సరాలలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు అందేలా విస్తృత అవగాహన కల్పించాలని,ఏ చిన్నారి కూడా మిగిలిపోకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు.నిర్మాణంలో ఉన్న నూతన గ్రామపంచాయతీ భవనం,గ్రామపంచాయతీ నర్సరీ,పల్లె ప్రకృతి వనాన్ని పరిశీలించి నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలతో నిర్ణీత గడువులో పూర్తి చేయాలని,నర్సరీలో మొక్కల సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు పల్లె ప్రకృతి వనాన్ని పరిశుభ్రంగా,పచ్చదనంతో అభివృద్ధి చేయాలని అధికారులకు సూచించారు.అనంతరం సోమగూడెం గ్రామపంచాయతీలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణలో భాగంగా ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ ప్రక్రియను పరిశీలించారు.అర్హులైన ప్రతి ఓటరుకు ఫారాలు అందేలా చర్యలు తీసుకోవాలని,ఓటరు వివరాలను క్షేత్రస్థాయిలో నిబంధనలకు అనుగుణంగా ధృవీకరిస్తు పారదర్శకంగా కార్యక్రమాన్ని నిర్వహించాలని తెలిపారు.అదేవిదంగా నెన్నెల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తహసిల్దార్ శ్రీనివాస్,మండల పరిషత్ అభివృద్ధి అధికారి హై,మండల పంచాయతీ అధికారి శ్రీనివాస్ లతో కలిసి సందర్శించి వార్డులు,మందుల నిల్వలు,పరిశీలించి సిబ్బంది,వైద్య సేవలు పొందుతున్న రోగుల వివరాలు వైద్యాధికారి లక్ష్మణ్ ను అడిగి తెలుసుకున్నారు.గ్రామంలో నిర్వహిస్తున్న ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను పరిశీలించి బూత్ స్థాయి అధికారులకు పలు సూచనలు చేశారు.విఓ భవనాలు,గ్రామపంచాయతీ భవనాల పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.భీమారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రంలో నిర్వహిస్తున్న పల్స్ పోలియో కేంద్రాన్ని మండల పంచాయతీ అధికారి సతీష్ రెడ్డి,పంచాయతీ కార్యదర్శి మల్లేష్ లతో కలిసి సందర్శించి పిల్లలకు వ్యాక్సిన్ వేశారు.గ్రామపంచాయతీలో వనమహోత్సవ నిర్వహణకు మొక్కలను సిద్ధం చేయాలని,పంచాయతీలోని ఇందిరమ్మ ఇండ్లు,ఉపాధి హామీ పథకం ప్రతిపాదనలు,భువన్ క్యాప్చర్ పరిశీలించారు.భీమారం గ్రామ పంచాయతీలోని బూత్ స్థాయి అధికారులు నిర్వహిస్తున్న ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ వివరాలు తెలుసుకున్నారు.

## జయప్రద చేతుల మీదుగా షాజియా నిఖత్ కు ప్రతిష్ఠాత్మక దక్షిణ భారత గర్వ పురస్కారం- 2026లో చైతన్యవంతమైన మహిళా నాయకత్వ పురస్కారం




కుత్బుల్లాపూర్ జూన్ 28 (లోకల్ గైడ్ ప్రతినిధి)మహిళా సాధికారత, నాయకత్వం, సామాజిక సేవ, వృత్తి రంగంలో విశేష ప్రతిభ కనబరిచి పలువురికి స్ఫూర్తిగా నిలుస్తున్న షాజియా నిఖత్కు ప్రతిష్ఠాత్మక దక్షిణ భారత గర్వ పురస్కారాలు--2026లో చైతన్యవంతమైన మహిళా నాయకత్వ పురస్కారంలి ప్రదానం చేశారు. హైదరాబాద్లోని పార్క్ హోటల్లో ఘనంగా నిర్వహించిన అవార్డుల ప్రదానోత్సవంలో ప్రముఖ సినీనటి, మాజీ రాజ్యసభసభ్యురాలు జయప్రద చేతుల మీదుగా షాజియా నిఖత్ ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారాన్ని అందుకున్నారు. మహిళల అభ్యున్నతి, సమాజ శ్రేయస్సు, సమర్థవంతమైన నాయకత్వం, సేవా దృక్పథంతో వివిధ రంగాల్లో ఆమె అందిస్తున్న విశిష్ట సేవలను గుర్తిస్తూ ఈ పురస్కారంతో సత్కరించారు. తన అంకితభావం, దూరదృష్టి, కార్యదీక్షతో మహిళలకు ఆదర్శంగా నిలుస్తున్న షాజియా నిఖత్ సేవలను పలువురు కొనియాడారు. ఈ సందర్భంగా షాజియా నిఖత్ మాట్లాడుతూ, ఈ ప్రతిష్ఠాత్మక గౌరవం తనకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని అన్నారు. ఈ పురస్కారం తనపై మరింత బాధ్యతను పెంచిందని, భవిష్యత్తులో మహిళా సాధికారత, సామాజిక సేవ, నాయకత్వ వికాసానికి మరింత కృషి చేస్తానని తెలిపారు. వివిధ రంగాల్లో విశేష సేవలు అందిస్తున్న ప్రముఖులను గుర్తించి సత్కరించే లక్ష్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో దేశం నలుమూలల నుంచి పారిశ్రామికవేత్తలు, వైద్య నిపుణులు, విద్యావేత్తలు, సామాజిక సేవకులు, కార్పొరేట్ ప్రతినిధులు, వివిధ రంగాల ప్రముఖులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. షాజియా నిఖత్కు లభించిన ఈ ప్రతిష్టాత్మక పురస్కారం ఆమె సేవలకు దక్కిన అరుదైన గుర్తింపుగా పలువురు అభినందించారు.

# ప్రజా పాలన కాదు.. నిర్బంధ పాలన .

సీఎం పర్యటనకు ముందు సీపీఐ(ఎం) నాయకుల అరెస్టులను ఖండిస్తూ నిరసన ప్రదర్శన .

అక్రమంగా అరెస్టు చేసిన సిపిఎం నాయకులను బేషరతుగా విడుదల చేయాలి .సిపిఎం డిమాండ్.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. . లోకల్ గైడ్ ..రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నల్లగొండ పర్యటన సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడాన్ని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పి నర్సిరెడ్డి ఖండించారు. అక్రమ అరెస్టులను ఖండిస్తూ సిపిఎం దొడ్డి కొమరయ్య భవన్ నుండి సుభాష్ విగ్రహం వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి మంత్రుల పర్యటన సందర్భంగా అన్ని జిల్లాల్లో సిపిఎం నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు. మేము అధికారంలోకి వస్తే ముందస్తు అరెస్టులు చెయ్యం ప్రజాస్వామ్యాన్ని కాపాడుతామని చెప్పిన కాంగ్రెస్ సర్కార్ నేడు అదే చేస్తుందని విమర్శించారు. నిర్బంధాల ద్వారా ప్రజా ఉద్యమాలను ఆపలేరని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ప్రజాస్వామ్యబద్ధంగా ముఖ్యమంత్రిని కలిసి ప్రజా సమస్యలపై వినతిపత్రం అందజేసేందుకు సమయం కోరిన నాయకులను గృహ నిర్బంధం చేయడం, అరెస్టు చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు.ప్రభుత్వం ప్రజల గొంతు వినకుండా నిర్బంధ చర్యలకు పాల్పడుతోందని, ఇది ప్రజా పాలన కాదని, నిర్బంధ పాలనకు నిదర్శనమని విమర్శించారు.ముందస్తుగా అరెస్టు చేసిన సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, బండా శ్రీశైలం, పాలడుగు నాగార్జున, చినపాక లక్ష్మీనారాయణ, మహమ్మద్ సలీం, దండంపల్లి సత్తయ్య, వి మధుసూదన్ రెడ్డి, ఔట రవీందర్ లతోపాటు జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్లో అరెస్టు చేసిన వారిని వెంటనే భేషరతుగా విడుదల చేసి, ముఖ్యమంత్రికి వినతిపత్రం ఇచ్చే అవకాశం కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో సిపిఎం నాయకులు తుమ్మల పద్మ, గాధ నరసింహ, భీమగాని గణేష్, బొల్లు రవీంద్ర కుమార్, సల్వాజు సైదాచారి, గౌరీదేవి మధు, గంజి రాజేష్, తెలకపల్లి శ్రీనివాస్, శివ సిరాజ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## పోలియో రహిత సమాజమే లక్ష్యం -- సత్యనారాయణపురంలో

# ఘనంగా పల్స్ పోలియో కార్యక్రమం



చర్ల : లోకల్ గైడ్ :సత్యనారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని సత్యనారాయణపురం అంగన్వాడీ కేంద్రంలో జాతీయ పల్స్ పోలియో కార్యక్రమాన్ని వైద్యాధికారి డా. దివ్య నయన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ట్రైనీ కలెక్టర్ మురళి (ఐఏఎస్) ముఖ్య అతిథిగా హాజరుకాగా, గ్రామ సర్పంచ్ గౌతమి, తహసీల్దార్ శ్రీనివాస్ కలిసి చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. 2119 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి వారి ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు బాటలు వేయాలి" అని తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ (హెచ్ఈవో) బాబురావు, హెల్త్ సూపర్వైజర్ (ఫిమేల్) తిరుపతమ్మ, ఫార్మసిస్ట్ శ్రీదేవి, ఏఎన్ఎం విజయలక్ష్మి, అంగన్వాడీ టీచర్ శాంతి, ఆశా కార్యకర్త ఎస్. అనూషతో పాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య, ఆరోగ్య సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## అంగవైకల్య నిర్మూలనకు చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయించాలి- ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి.



రంగారెడ్డి జిల్లా బ్యూరో (లోకల్ గైడ్ ): అంగవైకల్య నిర్మూలనకు ఐదేళ్లలోపు చిన్నారులందరికీ పోలియో చుక్కలు తప్పక వేయించాలని ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఆదివారం మొయినాబాద్ లోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోలియో రైత సమాజ నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. 5 ఏళ్లలోపు చిన్నారులందరికీ పోలియో చుక్కలు విషయాలు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసిందన్నారు. ఐదేళ్లలోపు చిన్నారులకు రెండు పోలియో చుక్కలు వేస్తె ఏలాంటి అంగవైకల్యం రాదన్నారు. రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ స్వర్ణకుమారి ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా 185 సెంటర్లను ఏర్పాటు చేసిందన్నారు. మొత్తం నాలుగు లక్షల ఇరవై ఒక్క వెయ్యి మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి భీం భరత్ మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో అంగవైకల్యం లేనివిధంగా ప్రభుత్వం పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందన్నారు. అందుకోసం ఐదేళ్లలోపు చిన్నారుల తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పకుండా పోలియో చుక్కలు వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ స్వర్ణకుమారి, మాజీ జెడ్పిటిసి కాలే శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరీ సతీష్, మున్సిపల్ చైర్ పర్సన్ షాబాద్ సోనియా దర్శన్ తదితరులు.

# ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్



గండిపేట్, జూన్ 28 (లోకల్ గైడ్ ): ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ అన్నారు. ఆదివారం రాజేంద్రనగర్ సర్కిల్ కిస్మత్పూర్ పరిధిలో ఇందిరమ్మ కాలనీలో శ్రీశ్రీశ్రీ నల్ల పోచమ్మ దేవాలయ మొదటి వార్షికోత్సవ పూజా కార్యక్రమం మాజీ కార్పొరేటర్ గోకరి శ్రీలత సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. పూజా కార్యక్రమానికి ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే టీ ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ... భక్తిభావంతో మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ దేవుడి పట్ల ఆరాధన, చింతన అలవర్చుకోవాలని సూచించారు. ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. దేవాలయ అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. మహిళలు ,కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ మహేందర్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ రామ్ దాస్ ముదిరాజ్, మాజీ కార్పొరేటర్లు సాగర్ గౌడ్, పద్మావతి పాపయ్య యాదవ్, యాదవ రెడ్డి, జగదీష్ గౌడ్, భీమ అర్జున్ రెడ్డి, అర్జున్ గౌడ్, సుమన్, హరీష్, ఆలయ కమిటీ సభ్యులు , మహిళలు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులు, ఉపాధ్యాయులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తోంది: హరీశ్ రావు

రిటైర్మెంట్ బెనిఫిట్స్, డీఏలు, పీఆర్సీ, క్యాష్లెస్ వైద్యం, గురుకులాల సమస్యలపై ప్రభుత్వంపై మాజీ మంత్రి విమర్శలు



లోకల్ గైడ్ సిద్దిపేట, జూన్ 28: సిద్దిపేటలో నిర్వహించిన ఉపాధ్యాయురాలు వజ్రమ్మ పదవీ విరమణ సత్కార కార్యక్రమంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులు, ఉపాధ్యాయుల పట్ల అనుసరిస్తున్న విధానాలను ఆయన తీవ్రంగా విమర్శించారు.రిటైర్మెంట్ పొందిన ఉద్యోగులకు 99 రోజుల్లో అన్ని బెనిఫిట్స్ అందిస్తామని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ అమలు కాలేదని, ఉద్యోగులు జీవితకాలం దాచుకున్న జీపీఎఫ్, టీఏ, డీఏ, సరెండర్ లీవ్స్ నిధులు కూడా ఇవ్వకుండా ప్రభుత్వం నిలిపివేసిందని ఆరోపించారు.క్యాష్లెస్ వైద్య పథకం పేరుతో ఉద్యోగుల జీతాల నుంచి 1.5 శాతం చొప్పున డబ్బులు వసూలు చేస్తున్నప్పటికీ, ప్రైవేట్ ఆసుపత్రులతో ఒప్పందాలు లేకపోవడంతో ఉద్యోగులకు ఎలాంటి ప్రయోజనం కలగడం లేదన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో 6, 7 డీఏలు పెండింగ్లో ఉన్నాయని, పీఆర్సీపై కూడా ప్రభుత్వం స్పందించడం లేదని విమర్శించారు.ప్రభుత్వాన్ని ప్రశ్నించే ఉద్యోగ సంఘాలు, ప్రతిపక్షాలు, కవులు, కళాకారులపై ఏసీబీ, విజిలెన్స్ దాడులతో బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. విద్యా సంవత్సరం ప్రారంభమై నెల రోజులు గడిచినా గురుకుల విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫాంలు అందలేదని, ఎంఈఓలకు నిధులు విడుదల కావడం లేదన్నారు.సిద్దిపేట జిల్లాలో అమలవుతున్న బ్రేక్ఫాస్ట్ పథకాన్ని రాజకీయ కక్షతో నిలిపివేయడం దురదృష్టకరమని హరీశ్ రావు పేర్కొన్నారు.ఈ సందర్భంగా పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయురాలు వజ్రమ్మ సేవలను కొనియాడిన ఆయన, ఆమె త్వరగా కోలుకుని కుటుంబ సభ్యులతో ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు.

## భారతీయ జనతా పార్టీ నిర్మల్ జిల్లా కార్యాలయం ఘన ప్రారంభం ముధోల్ శాసనసభ్యులు శ్రీ పవార్ రామారావు పటేల్.



నిర్మల్ జిల్లా ప్రతినిధి జూన్ 28( లోకల్ గైడ్)భారతీయ జనతా పార్టీ (బీజేపీ) నిర్మల్ జిల్లా కార్యాలయాన్ని పార్లమెంట్ సభ్యులు శ్రీ గోడెం నాగేష్ గారు, ముధోల్ శాసనసభ్యులు శ్రీ పవార్ రామారావు పటేల్ గారు ముఖ్య అతిథులుగా హాజరై ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలకు జిల్లా కార్యాలయం ఒక వేదికగా నిలిచి, ప్రజా సమస్యల పరిష్కారం మరియు పార్టీ కార్యక్రమాల అమలులో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. బీజేపీని గ్రామ స్థాయి నుంచి మరింత బలోపేతం చేయడానికి కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా, మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోలియో రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి:

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కలు వేయించాలి



నిర్మల్ జిల్లా ప్రతినిధి జూన్ 28( లోకల్ గైడ్)పోలియో రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పిలుపునిచ్చారు. ఆదివారం నిర్మల్ పట్టణంలోని స్థానిక బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కేంద్రాన్ని సందర్శించి చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పోలియో వ్యాధిని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రభుత్వం నిరంతరం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి ప్రతి విడతలో నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమంలో తప్పనిసరిగా రెండు చుక్కల పోలియో వ్యాక్సిన్ వేయించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు.గతంలో పోలియో చుక్కలు వేయించినప్పటికీ, ప్రతి విడతలో మళ్లీ చుక్కలు వేయించడం ద్వారా పిల్లలకు వ్యాధి నిరోధక శక్తి మరింత బలోపేతం అవుతుందని తెలిపారు. తల్లిదండ్రులు ఎలాంటి అపోహలకు తావివ్వకుండా తమ పిల్లలను సమీప పోలియో కేంద్రాలకు తీసుకువచ్చి పోలియో చుక్కలు వేయించాలని కోరారు.జిల్లాలో ఒక్క చిన్నారి పోలియో చుక్కలు మిస్ కాకుండా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. పోలియో రహిత నిర్మల్ జిల్లా లక్ష్యంగా ప్రతి ఇంటికి అవగాహన కల్పించి వంద శాతం లక్ష్యాన్ని సాధించాలని, ప్రజలు ఈ కార్యక్రమానికి పూర్తి సహకారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. రాజేందర్, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది, వైద్య సిబ్బంది, చిన్నారులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# జూలై 24లోగా ఎస్.ఐ.ఆర్. ప్రక్రియ పూర్తి చేయాలి ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి:

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



నిర్మల్ జిల్లా ప్రతినిధి జూన్ 28(లోకల్ గైడ్)జిల్లాలో కొనసాగుతున్న ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్.) కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి అర్హ ఓటరు జూలై 24లోగా తమ వివరాలను నమోదు చేసి ఎన్యూమరేషన్ ఫారాలను తప్పనిసరిగా సమర్పించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పిలుపునిచ్చారు.ఆదివారం నిర్మల్ పట్టణంలోని 29వ వార్డులో జరుగుతున్న ఎస్.ఐ.ఆర్. ప్రక్రియను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బూత్ స్థాయి అధికారులతో మాట్లాడి పురోగతిని తెలుసుకున్నారు. అనంతరం కాలనీలో ఇంటింటికీ వెళ్లి ఓటర్లకు అవగాహన కల్పిస్తూ ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రత్యేక సవరణ కార్యక్రమం జూన్ 25 నుంచి జూలై 24 వరకు కొనసాగుతుందని తెలిపారు. ఈ కాలంలో ఓటర్ల వివరాల సేకరణ, సవరణ, అనుసంధాన ప్రక్రియను విస్తృతంగా చేపడుతున్నట్లు చెప్పారు. బూత్ స్థాయి అధికారులు ప్రతి ఇంటిని సందర్శించి రెండు ప్రతుల ఎన్యూమరేషన్ ఫారాలను అందజేస్తారని తెలిపారు.ప్రజలు ఫారాలను పూర్తిగా పూరించి, 2002 ఓటర్ల జాబితాలో తమ పేరు లేదా తల్లిదండ్రులు, తాతలు, అమ్మమ్మ, నానమ్మ తదితర కుటుంబ సభ్యుల వివరాలు ఉన్నాయో లేదో పరిశీలించి, సంబంధిత సమాచారాన్ని ఫారంలో నమోదు చేయాలని సూచించారు. అనంతరం సంతకం చేసి, ఒక పాస్పోర్ట్ సైజు ఫోటోను జతచేసి సంబంధిత బీఎల్ఓకు అందజేయాలని తెలిపారు. ఒక ప్రతిని బీఎల్ఓ వద్ద ఉంచుకుని, మరో ప్రతిని ఓటర్లు తమ వద్ద భద్రంగా ఉంచుకోవాలని సూచించారు.ఓటర్లు తమ వివరాలను బీఎల్ఓలను సంప్రదించడం ద్వారా లేదా జశీవతీం.వఛిఱ.స్త్రశీవ.అఅ వెబ్సైట్లో "హముతీఎష్ట్ర ఎఎ జుశ్రీవషశీతీఱశ్రీ" ఎంపిక ద్వారా సులభంగా పరిశీలించుకోవచ్చని తెలిపారు. ఎన్యూమరేషన్ ఫారం సమర్పించిన ప్రతి ఓటరి ఓటు భద్రంగా ఉంటుందని, ఫారాలు సమర్పించని వారి వివరాలు మాత్రమే తదుపరి పరిశీలనకు లోబడే అవకాశం ఉంటుందని వివరించారు.ప్రత్యేక ఓటర్ల సవరణ కార్యక్రమంలో పాల్గొనడం ప్రతి పౌరుని బాధ్యత అని పేర్కొంటూ, జిల్లాలోని ప్రతి అర్హ ఓటరు జూలై 24లోగా తమ వివరాలను నమోదు చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు.నంతరం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో బీఎల్ఓ సమక్షంలో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా స్వయంగా తన ఓటు వివరాలను పరిశీలించారు. రీప్రింటెడ్ ఎన్యూమరేషన్ ఫారంలో 2002 ఓటర్ల జాబితా ప్రకారం ఉన్న వివరాలను నమోదు చేసి, పాస్పోర్ట్ సైజు ఫోటోను జతచేసి బీఎల్ఓకు అందజేశారు.ఈ సందర్భంగా జూలై 24 వరకు కొనసాగనున్న ప్రత్యేక ఎన్యూమరేషన్ కార్యక్రమంలో ప్రతి ఓటరు తప్పనిసరిగా పాల్గొని ఫారాలను సమర్పించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పట్టణ తహసీల్దార్ రాజు, వార్డు సూపర్వైజర్లు, బీఎల్ఓలు, కాలనీ వాసులు, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సంక్షేమం--అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం రూ.30.32 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం 440 డబుల్ బెడ్రూమ్ గృహాల ప్రారంభం

అర్హులందరికీ సొంతింటి కల సాకారం చేస్తాం

రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు



నిర్మల్ జిల్లా ప్రతినిధి జూన్ 28(లోకల్ గైడ్)రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి అనే ద్వి-సూత్రాన్ని అమలు చేస్తూ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు కట్టుబడి పనిచేస్తోందని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఆదివారం భైంసా పట్టణంలో పర్యటించిన మంత్రి రూ.30.32 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి, పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా పట్టణంలో నిర్మించిన 440 డబుల్ బెడ్రూమ్ గృహాలను ప్రారంభించి, లబ్ధిదారులకు ఇంటి తాళాలు, గృహ పట్టాలను పంపిణీ చేశారు. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న సొంతింటి కల నెరవేరడంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు.అనంతరం అమృత్ పథకం కింద రూ.28.18 కోట్లతో చేపట్టనున్న భైంసా పట్టణ తాగునీటి సరఫరా వ్యవస్థ ఆధునికీకరణ, కొత్త పైప్లైన్ల నిర్మాణం తదితర పనులకు భూమిపూజ నిర్వహించారు. అలాగే రూ.2.14 కోట్లతో చేపట్టనున్న మహదేవ్పూర్ చెరువు పునరుద్ధరణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ పనులు పూర్తయితే భైంసా పట్టణంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడంతో పాటు భూగర్భ జలాల మట్టాలు పెరిగి ప్రజలకు దీర్ఘకాలిక ప్రయోజనం చేకూరుతుందని మంత్రి పేర్కొన్నారు.పర్యావరణ పరిరక్షణలో భాగంగా కార్యక్రమ ప్రాంగణంలో మంత్రి మొక్కలు నాటి, నీరు పోశారు.అనంతరం స్థానిక ఫంక్షన్ హాల్లో నిర్వహించిన గృహ పట్టాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మంత్రి మాట్లాడారు. అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేయడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. భైంసా అభివృద్ధికి నిధుల కొరత లేదని, రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని చెప్పారు.పాల్సికర్ రంగారావు ప్రాజెక్టు కారణంగా నష్టపోయిన బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సంక్షేమ పథకాల అమలులో పారదర్శకతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, అవినీతికి తావులేకుండా అర్హులందరికీ ప్రభుత్వ పథకాల ఫలాలు అందేలా కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ రూ.500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, సన్నబియ్యం పంపిణీ, రైతులు పండించిన ధాన్యం కొనుగోలు, కొత్త రేషన్ కార్డుల జారీ, త్వరలో కొత్త సామాజిక భద్రత పింఛన్ల మంజూరు వంటి కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తున్నామని మంత్రి తెలిపారు.ఎంపీ జి. నగేష్ మాట్లాడుతూ, భైంసా పట్టణ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని, చేపడుతున్న అభివృద్ధి పనులు పూర్తయిన తర్వాత పట్టణ రూపురేఖలు పూర్తిగా మారనున్నాయని పేర్కొన్నారు.స్థానిక ఎమ్మెల్యే రామారావు పటేల్ మాట్లాడుతూ, ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి పనులను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి భైంసాను అన్ని రంగాల్లో ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని తెలిపారు. అనంతరం ఇందిరమ్మ గృహాల లబ్ధిదారులకు మంత్రి గృహ పట్టాలను అందజేసి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, జిల్లా ఎస్పీ జానకి షర్మిల, అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, సబ్ కలెక్టర్ సంకేత్ కుమార్, రాథోడ్ రమేష్, మున్సిపల్ చైర్పర్సన్ దత్తాత్రి, వైస్ చైర్పర్సన్ కుతిజ సిద్ధిక్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్రావు పటేల్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## టీఎన్‌సీసీ నూతన అధ్యక్షుడిగా మాణిక్యం ఠాగూర్



చెన్నై: తమిళనాడు కాంగ్రెస్ కమిటీ (టీఎన్‌సీసీ) నూతన అధ్యక్షుడిగా సీనియర్ నాయకుడు మాణిక్యం ఠాగూర్(51) నియమితులయ్యారు. ఇప్పటివరకు అధ్యక్షుడిగా ఉన్న కె. సెల్వపెరుంతగై తనను టీఎన్‌సీసీ బాధ్యతల నుంచి తప్పించాలని కోరడంతో పార్టీ అధిష్టానం మాణికం ఠాగూర్‌ను కొత్త అధ్యక్షుడిగా నియమించింది. ప్రస్తుతం ఆయన విరుధునగర్ లోక్‌సభ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. తమిళనాడులో డీఎంకే కూటమి నుంచి కాంగ్రెస్ వైదొలగిన నేపథ్యంలో మాణికం ఠాగూర్ నియామకం ప్రాధాన్యత సంతరించుకుంది. తమిళనాడు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రముఖ నాయకుల్లో ఒకరిగా గుర్తింపు పొందిన ఆయన జాతీయ స్థాయిలోనూ పలు రకాల బాధ్యతలను నిర్వర్తించారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన ఆయనను టీఎన్‌సీసీ నూతన అధ్యక్షుడిగా నియమించడం ద్వారా పార్టీని మరింత బలోపేతం చేయాలని కాంగ్రెస్ హైకమాండ్ భావిస్తోంది.

### విద్యార్థి దశ నుంచే రాజకీయాలు

1975 జూన్ 1న శివగంగైలో జన్మించిన మాణికం ఠాగోర్, బెంగళూరు విశ్వవిద్యాలయం నుంచి బీఏ-ఎల్ఎల్బీ పట్టా పొందారు. విద్యార్థి దశ నుంచే రాజకీయాల్లో చురుకుగా ఉన్న ఆయన, 1994లో చీూఖ× జిల్లా ప్రధాన కార్యదర్శిగా తన రాజకీయ ప్రయాణాన్ని ప్రారంభించారు. తర్వాత 1996లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, 1997లో జాతీయ ప్రధాన కార్యదర్శిగా, 1999లో జాతీయ ఉపాధ్యక్షుడిగా ఎదిగారు. 2003 నుంచి 2005 వరకు ఇండియన్ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన ఆయన, 2006లో కేంద్ర ఎన్నికల అథారిటీ ఛైర్మన్‌గా, 2008లో ఇండియన్ యూత్ కాంగ్రెస్ ఎన్నికల కమిషనర్‌గా కూడా బాధ్యతలు నిర్వహించారు. 2009లో తొలిసారిగా లోక్‌సభకు ఎన్నికయ్యారు. పార్లమెంట్ పలు స్థాయి సంఘాల్లో సభ్యుడిగా ఉన్నారు. 2013 నుంచి 2016 వరకు పార్టీ తరపున పలు రాష్ట్రాల్లో కీలక బాధ్యతలు నిర్వహించారు. 2017 నుంచి దాదాపు మూడేళ్ల పాటు ఏఐసీసీ కార్యదర్శి హోదాలో కర్ణాటక కాంగ్రెస్ ఇంచార్జిగా వ్యవహరించారు. 2019లో రెండోసారి ఎంపీగా గెలిచారు. 2020 నుంచి దాదాపు మూడేళ్ల పాటు తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జిగా బాధ్యతలు నిర్వర్తించారు.

## ‘ప్రభుత్వ లాంఛనాలతో భాగ్యరాజ్ అంత్యక్రియలు’.. సీఎం విజయ్ ఆదేశాలు



న్యూఢిల్లీ,: ప్రముఖ దర్శకుడు, నటుడు భాగ్యరాజ్ అంత్యక్రియలను పూర్తి ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహించాలని సీఎం విజయ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. భారతీయ సినిమాకు భాగ్యరాజ్ చేసిన సేవలకు గుర్తింపుగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు సీఎం ప్రకటించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఒక సంతాప సందేశాన్ని విడుదల చేశారు. భాగ్యరాజ్ మరణం తమిళ చిత్ర పరిశ్రమకు, రాష్ట్ర సాంస్కృతిక రంగానికి తీరని లోటని పేర్కొన్నారు. దర్శకుడిగా, నటుడిగా, కథా రచయితగా సంగీత దర్శకుడిగా బహుముఖ ప్రజ్ఞ కనబరిచిన అరుదైన ప్రతిభాశాలి భాగ్యరాజ్ అని కొనియాడారు. భాగ్యరాజ్ తన విలక్షణమైన కథన శైలి, సహజమైన హాస్యం, గ్రామీణ నేపథ్యాలను వాస్తవికంగా చూపిన విధానంతో తమిళ సినిమాలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారని గుర్తుచేశారు. ఆయన సినిమాలు కేవలం వినోదాన్ని పంచడమే కాకుండా, మానవ విలువలు, సామాజిక అంశాలను ప్రతిబింబించాయని సీఎం విజయ్ వివరించారు. ప్రముఖ దర్శకుడు భారతీరాజా వద్ద సహాయకుడిగా సినీ జీవితాన్ని ప్రారంభించిన భాగ్యరాజ్, 1979లో ‘సువారిల్లత చిత్రంగళ్’ చిత్రంతో దర్శకుడిగా పరిచయమయ్యారు. తర్వాత ఎన్నో విజయవంతమైన చిత్రాలకు దర్శకత్వం వహించి, తమిళ ప్రేక్షకుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. భాగ్యరాజ్ మృతి పట్ల సినీ, రాజకీయ ప్రముఖులు సంతాపం తెలుపుతున్నారు.

## కారులో మహిళను పొడిచిన యువకుడు.. నాటు బాంబు పేలి అదే కారులో సజీవ దహనం



న్యూఢిల్లీ,: కర్ణాటకలో దారుణ ఘటన జరిగింది. కారులో ఒక మహిళను కత్తితో పొడిచిన ఒక యువకుడు.. అనంతరం అదే కారులో నాటు బాంబు పేలి సజీవదహనమయ్యాడు. బాధిత యువతి, కారు డ్రైవర్ ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటన కర్ణాటకలోని తుమకూరు జిల్లాలో శనివారం జరిగింది. పోలీసులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. నాగేంద్ర (30) అనే వ్యక్తి బెంగళూరులో శనివారం ఒక కారు బుక్ చేసుకున్నాడు. అనంతరం తన సన్నిహితురాలైన రమ్యా ఉల్లాస్ (23)ను కారులో ఎక్కించుకున్నాడు. రమ్య స్వస్థలం ఉత్తర కర్ణాటక జిల్లా. ఆమె బెంగళూరులోని సంజయ్ గాంధీ ఆస్పత్రిలో టెక్నీషియన్‌గా పని చేస్తోంది. నాగేంద్ర, రమ్య ఉల్లాస్ కలిసి కారులో అంకోలా వెళ్తున్నారు. కారు వెనుక సీట్లో కూర్చున్న ఇద్దరి మధ్యా కొంత దూరం వెళ్లిన తర్వాత వాగ్వాదం చోటు చేసుకుంది. ఇది ఘర్షణకు దారి తీసింది. ఈ క్రమంలో తుమకూరు జిల్లా సమీపంలోకి చేరుకోగానే రమ్యపై నాగేంద్ర కత్తితో దాడి చేశాడు. ఇదే సమయంలో ఒక నాటు బాంబుతో కూడా దాడి చేసేందుకు ప్రయత్నించాడు. దీంతో రమ్య.. వెంటనే డ్రైవర్ ప్రవీణ్‌కు విషయం చెప్పి, అప్రమత్తం చేసింది. అతడు తనపై దాడి చేశాడని, నాగేంద్ర వద్ద బాంబు కూడా ఉందని చెప్పింది. అప్పుడే ఆమె కారులోంచి బయటకు కూడా దూకేసింది. డ్రైవర్ కూడా వెంటనే కారును ఆపి పక్కకు దిగిపోయాడు. వెంటనే నాగేంద్ర కార్ డోర్ లాక్ చేసుకున్నాడు. ఆ తర్వాత అతడు తీసుకొచ్చిన నాటు బాంబు ప్రమాదవశాత్తు పేలిందో లేక అతడే పేల్చుకున్నాడో ఇంకా తెలియదు కానీ.. ఆ బాంబు పేలి మంటలు చెలరేగాయి. కారుకు మంటలు అంటుకున్నాయి. నాగేంద్ర అందులోనే సజీవ దహనమయ్యాడు. ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు, ఫైర్ సిబ్బంది ప్రమాద స్థలానికి చేరుకుని మంటలను ఆర్పేశారు. నాగేంద్ర మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. కారు పేలిన ఘటనలో డ్రైవర్ ప్రవీణ్‌కు కూడా గాయాలయ్యాయి. అతడిని స్థానిక ఆస్పత్రికి తరలించిన అధికారులు చికిత్స అందిస్తున్నారు. కత్తిపోటు గాయాలైన రమ్యను కూడా తుమకూరు జిల్లా ఆస్పత్రిలో చేర్చి చికిత్స అందిస్తున్నారు. ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు. ఫోరెన్సిక్ నిపుణులు కూడా ఘటనా స్థలానికి చేరుకుని ఆధారాలు సేకరిస్తున్నారు. తుమకూరు జిల్లా ఎస్పీ కూడా ప్రమాద స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఈ ప్రమాదానికి గల కారణాలతోపాటు నాటు బాంబు ఎలా వచ్చింది అనే దానిపై విచారణ జరుపుతామన్నారు.

## ‘ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నందుకే నాపై కక్ష సాధింపు’



హైదరాబాద్: తనకున్న భద్రతను తొలగించడంపై మాజీ ఐపీఎస్ అధికారి, బీఆర్‌నేత నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. సీఎం రేవంత్‌రెడ్డి ఉద్దేశ్యపూర్వకంగానే తన భద్రతను తొలగించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు కలిసే తన భద్రతను తొలగించాయని విమర్శించారు. ప్రభుత్వాన్ని ఎండగడుతున్నందుకే తనకు భద్రతను తొలగించారన్నారు. మావోయిస్టు, నక్సల్స్, ప్రభావితా ప్రాంతాల్లో పనిచేసినందుకు తనకు హోం శాఖ భద్రతను ఇచ్చిందని, రేవంత్‌రెడ్డి సోదరుడు తిరుపతి ఏం చేశాడని స్పెషల్ భద్రతను ఇచ్చారని ప్రశ్నించారు. తన భద్రతను తొలగించడంపై డీజీపీకి లేఖ రాశానన్నారు. తనకు ఎలాంటి హానీ జరిగినా సీఎం రేవంత్‌రెడ్డిదే బాధ్యత వహించాలన్నారు. భద్రతను తొలగించినంత మాత్రానా ప్రజా సమస్యలపై, కాంగ్రెస్, బీజేపీ దోపిడీలు పై ప్రశ్నించను అనుకోవడం వారి మూర్ఖత్వమని హెచ్చరించారు. .

# పాస్‌పోర్టూ పనికిరాదా?



ప్రపంచంలో ఏ దేశం పాస్‌పోర్టు శక్తిమంతమైందో లెక్కేసిచెప్పే హెన్లే పాస్‌పోర్టు ఇండెక్స్ (హెచ్‌పీఐ)... మన పాస్‌పోర్టు 75వ స్థానంలో ఉందంటూ ఈ ఏడాది మొదట్లో నిర్ధారించింది. ‘హమ్మయ్య... నిరుటితో పోలిస్తే పదిమెట్లు పైకొచ్చాం’ అని మన పౌరులు గర్వపడి ఆర్నెల్లు కాకుండానే దానికేమీ పెద్దగా విలువలేదనీ, భారత పౌరసత్వానికి అదేమీ రుజువు కాబోదనీ మన విదేశాంగ శాఖ తేల్చిచెప్పి, ఆ సంతోషంపై నీళ్లు చల్లింది. ‘ఇది ఇప్పుడు తీసుకున్న నిర్ణయం కాదు... గత పుష్కరకాలంలోని నిర్ణయం కానేకాదు. 1967 నాటి పాస్‌పోర్టు చట్టమే ఆ మాట చెప్పిం’దని సెలవిస్తోంది. గత కాలపు నిర్ణయం అయినంత మాత్రాన ఏదైనా శిరోధార్యమవుతుందా... దాన్ని సమీక్షించటం, మార్చటం అసాధ్యమా అన్న ప్రశ్నలు సహజంగానే అందరిలో తలెత్తుతున్నాయి. ఈమధ్యకాలంలో ఎన్నికల సంఘం (ఈసీ) ధర్మమా అని పౌరసత్వంపై ప్రజానీకంలో ఆందోళన బయల్దేరింది. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(సర్) పేరిట బిహార్‌లో మొదలై పలు రాష్ట్రాల్లో సాగిన ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ కావలసినంత కలవరపాటును సృష్టించింది. ఇంకా సృష్టిస్తోంది. పౌరులమని నిరూపించుకునే పత్రాలు సమర్పిస్తేనే ఓటు ఉంటుందనటంవల్ల పలు రాష్ట్రాల్లో లక్షల సంఖ్యలో పౌరులు ఓటుహక్కు కోల్పోయారు. యూపీలో అలాంటివారు రెండు కోట్ల పైమాటే. వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఆగిపోవటం తక్షణ ప్రమాదమైతే... దేశంలో నివసించటం అసాధ్యమయ్యే స్థితి ఏర్పడటం మున్ముందు ఎదురయ్యే ముప్పు. ఈ దేశ పౌరులని ఈసీ నమ్మితేనే ఎవరికైనా ఓటుహక్కు లభిస్తుంది. అలాగని ఓటర్ గుర్తింపు కార్డు పౌరసత్వానికి రుజువు కాబోదని ప్రభుత్వమే చెబుతోంది. ఇప్పుడు పాస్‌పోర్టు సైతం ఆ ఖాతాలో చేరింది. పదిహేనేళ్ల క్రితం మహారాష్ట్రలోని తెంభ్లీలో ఆధార్‌ను లాంఛనంగా ప్రారంభించి నప్పుడు నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ ఆ కార్డే ఇకపై సర్వస్వమనీ, దాని ఆధారంగానే పథకాల వర్తింపు అయినా, పౌరుల గుర్తింపయినా వుంటుందనీ అన్నారు. నిరుపేదలకు ఏ గుర్తింపు కార్డూ లేకపోవటాన్ని పరిగణనలోకి తీసుకుని ఈ ప్రాజెక్టు ప్రారంభించామని కూడా చెప్పారు. తీరా సర్ ప్రక్రియ సమయంలో అది చెల్లుబాటు కాబోదని ఈసీ తేల్చి చెప్పింది. అటుపై సుప్రీంకోర్టు అనుమతించిన 12 పత్రాల్లో పాస్‌పోర్టు కూడా ఉండటం చాలామందికి ఊరటనిచ్చింది. ఇప్పుడు పాస్‌పోర్టు కూడా పౌరసత్వాన్ని నిర్ధారించటానికి పనికిరాదనటం సహజంగానే ఆందోళన కలిగిస్తుంది. అవధానాల్లో ఆశువుగా పద్యం చెప్పే అవధానికి ‘నిషిద్ధాక్షరి’ మాటున పృచ్ఛకుడు అడుగడుగునా అడ్డుతగులుతూ, ప్రతి పదంలోనూ అక్షరాలను నిషేధిస్తూ ముప్పు తిప్పలు పెడతాడు. వీటన్నిటినీ అధిగమించి ఛందోబద్ధంగా అందమైన పద్యాన్ని అల్లటం అవధాని పద సంపదకు పరీక్ష. పౌరసత్వం విషయంలో దేశ పౌరులకు ఇలాంటి పరీక్షే ఎదురవుతోంది. ఏ పత్రం దాఖలు చేద్దామనుకున్నా అది పనికిరాదని చెప్పటం తప్ప, పనికొచ్చేదేమిటో పాలకులు నిర్ధారణగా చెప్పరు. ఇందువల్ల సామాన్యుల్లో అభద్రతా భావన ఏర్పడటం తప్ప సాధిస్తున్నదేమిటి? పాస్‌పోర్టు చట్టం సెక్షన్ 6(2)(ఏ) ఈ దేశ పౌరుడుకాని వ్యక్తికి పాస్‌పోర్టు నిరాకరించాలని స్పష్టంగా చెబుతోంది. ప్రభుత్వం జారీ చేసే పాస్‌పోర్టే వేరే దేశాలకు ప్రమాణం. దాన్నిబట్టే వీసాలు జారీ అవుతాయి. అది పనికిరాదంటే ఆ దేశాలు అడుగుపెట్టనిస్తాయా? హెచ్‌పీఐ ర్యాంకులు సాధారణమైనవేం కాదు. ప్రపంచంలో సింగపూర్ పాస్‌పోర్టును మొత్తం 192 దేశాలు గుర్తించి, వీసా అవసరం లేకుండానే తమ భూభాగాల్లో అడుగు పెట్టేందుకు అనుమతిస్తున్నాయి. అందువల్లే అది ప్రథమ స్థానంలో ఉంది. 187 దేశాల గుర్తింపుతో జపాన్, దక్షిణ కొరియాలు... 186 దేశాల గుర్తింపుతో స్వీడన్, యూఏఈలు 2, 3 స్థానాల్లో ఉన్నాయి. అలా చూస్తే మన పాస్‌పోర్టుకు 56 దేశాల గుర్తింపు మాత్రమే ఉంది. ఇతరచోట్లకు వెళ్లాలంటే వీసా కావాలి. వారు సైతం పాస్‌పోర్టు ఆధారంగానే వీసా జారీచేస్తారు. ఇప్పుడు విదేశాంగశాఖ తకరారుతో అంతర్జాతీయంగా ఎవరైనా తలుపులు మూస్తే మన పౌరుల గతేమిటి? ఎన్నో దేశాల్లో అన్నిటికీ చెల్లుబాటయ్యే కార్డు జారీ విధానం దశాబ్దాల క్రితమే అమల్లోకొచ్చింది. మనం మాత్రం అభద్రతాభావంతో పౌరులకు అడుగడుగునా సమస్యలు సృష్టిస్తున్నాం. ఇది సబబేనా?

# వచ్చే ఏడాది భారత్‌కు ట్రంప్

### భారత్, అమెరికా బంధంలో నూతన అధ్యాయం

### ప్రధాని మోదీ, ట్రంప్ మధ్య సాన్నిహిత్యం అద్భుతం

### యూఎస్ విదేశాంగ మంత్రి మార్కో రూబియో



వాషింగ్టన్: భారత్, అమెరికా బంధంలో మరో సరికొత్త అధ్యాయం మొదలుకాబోతోంది. వచ్చే ఏడాది (2027) ప్రారంభంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారతదేశంలో పర్యటించనున్నట్లు యూఎస్ విదేశాంగ మంత్రి మార్కో రూబియో అధికారికంగా ప్రకటించారు. ప్రధాని నరేంద్ర మోదీ, ప్రెసిడెంట్ ట్రంప్ మధ్య ఉన్న వ్యక్తిగత సాన్నిహిత్యం అత్యంత అద్భుతమైనదని కొనియాడిన రూబియో.. ఇరు దేశాల దౌత్య సంబంధాలు ‘ఫెంటాస్టిక్’ అంటూ అభివర్ణించారు. వాషింగ్టన్ డీసీలో ఐఏఎన్ఎస్ వార్తా సంస్థతో మాట్లాడిన ఆయన, ఈ మెగా పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు తాను ఈ ఏడాది చివరికల్లా భారత్‌లో పర్యటించనున్నట్లు వెల్లడించారు.

### ఫైనల్ స్టేజ్‌లో ట్రేడ్ డీల్

ట్రంప్ పర్యటన కేవలం ఒక విజిట్ మాత్రమే కాదు, దీని వెనుక భారీ వాణిజ్య వ్యూహం దాగి ఉంది. గత 16 నెలల్లో మొదటిసారిగా ఫ్రాన్స్‌లోని ఎవియాన్‌లో జరిగిన జీ7 సమ్మిట్ వేదికగా మోదీ, ట్రంప్ ఇరుపక్షాల మధ్య చర్చలు జరిపారు. ప్రస్తుతం ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం చివరి దశకు చేరుకుందని రూబియో పేర్కొన్నారు. ‘మేం ట్రేడ్ డీల్‌ను పూర్తి చేసేందుకు కేవలం అంగుళాల దూరంలో ఉన్నాం, ఇది చాలా సానుకూల పరిణామం’ అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ ఒప్పందం పూర్తయితే రెండు దేశాల ఆర్థిక వ్యవస్థల్లో పెను మార్పులు రానున్నాయి.

### మోదీపై రూబియో ప్రశంసలు

ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వాన్ని మార్కో రూబియో ఆకాశానికెత్తారు. తాను మోదీకి పెద్ద ‘ఫ్యాన్’ అని చెబుతూ, అంతర్జాతీయ వేదికపై భారతదేశ ప్రతిష్టను మోదీ సరికొత్త శిఖరాలకు తీసుకెళ్లారని కొనియాడారు. ‘మోదీ భారతదేశాన్ని ఒక గ్లోబల్ పవర్‌గా (ప్రపంచ శక్తిగా) మార్చారు’ అని రూబియో వ్యాఖ్యానించారు. అలాగే, ఇండో-పసిఫిక్ ప్రాంతంలో అత్యంత కీలకమైన ‘క్వాడ్’ (QUAD) కూటమి తదుపరి సమావేశం కోసం ఇరు దేశాలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

### ఎనర్జీ సెక్టార్‌లో మెగా పార్ట్‌నర్‌షిప్

ఇక ఇంధన రంగం పరంగా భారత్ ప్రాధాన్యతను అమెరికా ప్రత్యేకంగా గుర్తించింది. ఇంధన సరఫరాను మరింత పెంచేందుకు ఇరు దేశాలు కలిసి పనిచేస్తున్నాయని రూబియో తెలిపారు. ప్రపంచంలోనే అత్యంత భారీ క్రూడ్ ఆయిల్ ను శుద్ధి చేసే అరుదైన సాంకేతిక సామర్థ్యం కలిగిన కొన్ని దేశాల్లో భారతదేశం ఒకటని ఆయన ప్రశంసించారు. ఒకవేళ వచ్చే ఏడాది ట్రంప్ భారత్‌కు వస్తే, 2020 ఫిబ్రవరి తర్వాత ఆయనకు ఇదే మొదటి భారత పర్యటన అవుతుంది. అలాగే రెండోసారి వైట్ హౌస్ బాధ్యతలు చేపట్టాక ఇదే తొలి విజిట్ కానుంది.

# ‘ట్రంప్ కన్నా పుతిన్ బెటర్’.. తేల్చేసిన భారతీయులు

### ప్రపంచ వ్యవహారాల్లో పుతిన్‌పైనే భారత్‌కు నమ్మకం

### పడిపోయిన అమెరికా క్రేజ్

### ప్యూ రీసెర్చ్ సర్వేలో సంచలన నిజాలు



న్యూఢిల్లీ: ప్రపంచ వ్యవహారాలను చక్కదిద్దడంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కంటే రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌పైనే భారతీయులు ఎక్కువ నమ్మకం ఉంచారని ప్యూ రీసెర్చ్ సెంటర్ నిర్వహించిన తాజా గ్లోబల్ సర్వేలో వెల్లడయ్యింది. ఫిబ్రవరి 8 నుండి మే 13, 2026 మధ్య కాలంలో 36 దేశాల్లోని 42,151 మందిపై నిర్వహించిన ఈ అంతర్జాతీయ పోల్‌లో, ట్రంప్ నాయకత్వంపై ప్రపంచవ్యాప్తంగా తీవ్ర అసంతృప్తి వ్యక్తమైంది. ముఖ్యంగా అంతకుముందుతో పోలిస్తే భారతదేశంలో ట్రంప్ పట్ల నమ్మకం గణనీయంగా తగ్గడం గమనార్హం.

### రష్యా వైపే భారత్ మొగ్గు.. పుతిన్‌కు జై

ఈ సర్వే నివేదిక ప్రకారం.. అంతర్జాతీయ వ్యవహారాలను సమర్థవంతంగా నిర్వహించగలరని 51 శాతం మంది భారతీయులు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌పై పూర్తి నమ్మకం వ్యక్తం చేశారు. అదే సమయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సరైన నిర్ణయాలు తీసుకోగలరని కేవలం 39 శాతం మంది భారతీయులు మాత్రమే నమ్మారు. గత ఏడాది సర్వేలో ట్రంప్‌కు భారతదేశంలో 51 శాతం మద్దతు ఉండగా, ఈసారి అది భారీగా పడిపోవడం అమెరికా విదేశాంగ విధానాలకు గట్టి ఎదురుదెబ్బగా విశ్లేషకులు భావిస్తున్నారు.

### ట్రంప్ విధానాలపై భారతీయుల తీవ్ర అసంతృప్తి

భారతదేశంలో ట్రంప్ గ్రాఫ్ పడిపోవడానికి ఆయన తీసుకున్న పలు వివాదాస్పద నిర్ణయాలే కారణమని సర్వే స్పష్టం చేసింది. అంతర్జాతీయ సుంకాలు, వెనిజువెలా, ఇరాన్ సంక్షోభాల విషయంలో ట్రంప్ తీరును మెజారిటీ భారతీయులు తప్పుపట్టారు. అలాగే అమెరికా అమలు చేస్తున్న కఠినమైన వలస విధానాలను కేవలం 32 శాతం మందే సమర్థించారు. అంతర్జాతీయ సహాయక సంస్థ అయిన ‘యూఎస్ఏఐడి’ని మూసివేయడం, గాజా స్ట్రిప్, రష్యా-ఉక్రెయిన్ యుద్ధాలను డొనాల్డ్ ట్రంప్ డీల్ చేసిన విధానంపై కూడా భారతీయుల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది.

### ప్రపంచవ్యాప్తంగా ట్రంప్‌కు నిరాశే..

భారత్‌లోనే కాకుండా ప్రపంచంలోని 16 దేశాల్లో ట్రంప్ రేటింగ్స్ దారుణంగా పడిపోయాయి. సర్వేలో పాల్గొన్న మొత్తం దేశాల్లో 76 శాతం మంది ట్రంప్ నాయకత్వంపై తమకు ఏమాత్రం నమ్మకం లేదని తేల్చి చెప్పారు. కేవలం 23 శాతం మంది మాత్రమే ఆయనను సమర్థించారు. జర్మనీ, ఫ్రాన్స్ వంటి ఐరోపా దేశాలతో పాటు ముస్లిం జనాభా ఎక్కువగా ఉన్న దేశాల్లోనూ ట్రంప్‌కు అతి తక్కువ రేటింగ్స్ వచ్చాయి. అయితే, ఇజ్రాయెల్‌లో మాత్రం అత్యధికంగా 66 శాతం మంది ట్రంప్ నిర్ణయాలను సమర్థించడం విశేషం.

## ప్రభుత్వ నియంత్రణ పరిధిలోకి

# ఇన్‌ఫ్లుయెన్సర్లు

### ఐటీ నిబంధనలకు సవరణలు ప్రతిపాదించిన కేంద్రం

### అమలైతే పోస్ట్ చేసే ప్రతి విషయంపై పెరగనున్న నిఘా

వార్తలు, రాజకీయ సంబంధ అభిప్రాయాలను సోషల్ మీడియా వేదికగా పంచుకుంటున్నారా? రానున్న రోజుల్లో కాస్త జాగ్రత్తగా వ్యవహరించాల్సిందే. ఐటీ నిబంధనలు--2021కి కేంద్ర ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక మంత్రిత్వ శాఖ కొన్ని సవరణలను ప్రతిపాదించింది. ఇవి కార్యరూపంలోకి వస్తే యూట్యూబర్లు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లను కూడా ప్రచురణకర్తలుగా పరిగణిస్తారు. అంటే వారు పోస్ట్ చేసే ప్రతి విషయంపై ప్రభుత్వ నిఘా, బాధ్యత పెరుగుతుంది.

క్రియేటర్లూ జాగ్రత్త..

వార్తలు, రాజకీయ సంబంధ పోస్టులను పంచుకునే యూట్యూ బర్లు, ఇన్‌ఫ్లుయెన్సర్లను ఇప్పటివరకు ప్రభుత్వం వార్తా సంస్థలుగా గుర్తించలేదు. దీనివల్ల టీవీ చానెళ్లకు ఉండే కఠిన నిబంధనలు వీరికి ఉండేవి కావు. ప్రతిపాదిత కొత్త సవరణల ప్రకారం ఏదైనా కంటెంట్‌ను 'తప్పు'అని ప్రభుత్వం భావిస్తే.. దాన్ని వెంటనే తొలగించే అధికారం ప్రభుత్వానికి పెరుగుతుంది. అంటే సోషల్ మీడియాలో పోస్ట్ చేసేటప్పుడు క్రియేటర్లు మరింత జాగ్రత్తగా ఉండాలి. లేదంటే చట్టపరమైన చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది.

#### ఏమిటీ కొత్త ప్రతిపాదన?

సమాచార సాంకేతికత (మధ్యవర్తిత్వ మార్గదర్శకాలు, డిజిటల్ మీడియా నైతిక నియమావళి) రెండో సవరణ నిబంధనలు--2026 కోసం కేంద్ర ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక మంత్రిత్వ శాఖ ఒక ముసాయిదాను విడుదల చేసింది. దీనిపై ఏప్రిల్ 14 వరకు ప్రజల అభిప్రాయాలను కోరింది. సురక్షితమైన ఇంటర్నెట్‌ను నిర్మించడమే దీని లక్ష్యమని ప్రభుత్వం చెబుతుండగా.. విమర్శకులు మాత్రం ఇది సామాన్యుల డిజిటల్ వాక్ స్వాతంత్ర్యంపై ప్రభుత్వానికి అపరిమితమైన కొత్త అధికారాలను కట్టబెడుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇంటర్నెట్ ఫ్రీడమ్ ఫౌండేషన్ ఈ ముసాయిదా నిబంధనలను డిజిటల్ నియంతృత్వంగా అభివర్ణించింది.

#### పరిధిలోకి ఎవరు వస్తారు?

ఈ సవరణలు యూట్యూబర్లు, ఇన్‌స్టాగామ్ రీల్స్ క్రియేటర్లు, 'ఎక్స్'యూజర్లు, ఇన్‌ఫ్లుయెన్సర్లతో సహా ప్రైవేట్ వ్యక్తులు పోస్ట్ చేసే వార్తలు, రాజకీయ అభిప్రాయాలతో కూడిన కంటెంట్ ఐటీ నిబంధనలలోని 'పార్ట్--3'పరిధిలోకి వస్తాయి. గతంలో వృత్తిపరమైన మీడియా సంస్థలకు మాత్రమే పరిమితమైన మూడంచెల పర్యవేక్షణ విధానం ఇకపై వీరికి కూడా వర్తిస్తుంది.

#### కొత్త నిబంధన ఏమిటి?

ప్రభుత్వం జారీ చేసే లిఖితపూర్వక వివరణలు, సలహాలు, ఉత్తర్వులు, మార్గదర్శకాలను సోషల్ మీడియా సంస్థలు కచ్చితంగా పాటించాలి. ఏదైనా ప్లాట్‌ఫాం నిరాకరిస్తే వాటికి ఉన్న 'సేఫ్ హార్బర్'రక్షణను ప్రభుత్వం రద్దు చేస్తుంది. సాధారణంగా సోషల్ మీడియాలో ఎవరో ఒకరు తప్పుడు పోస్ట్ పెడితే దానికి ఆ సంస్థను బాధ్యులను చేయకూడదనేది సేఫ్ హార్బర్ నిబంధన ఉద్దేశం. ఈ రక్షణ పోతే యూజర్లు చేసే ప్రతి తప్పుకు లేదా పెట్టే ప్రతి వివాదాస్పద పోస్ట్‌కు సదరు కంపెనీయే బాధ్యత వహించాల్సి ఉంటుంది. దీనివల్ల కోర్టు కేసులు, భారీ జరిమానాలను ఎదుర్కోవాల్సి వస్తుంది.

#### ఎంత సమయంలో తొలగించాలి?

నోటీసు అందిన 2--3 గంటల్లో ప్లాట్‌ఫాంలు సదరు కంటెంట్‌ను తొలగించాల్సి ఉంటుంది. 2021 నిబంధనల ప్రకారం గతంలో ఉన్న 24--36 గంటల సమయ పరిమితితో పోలిస్తే ఇది చాలా పెద్ద మార్పు.

#### విస్తృత చర్యల్లో భాగమా?

ఈ ఏడాది ఫిబ్రవరిలో కేంద్రం డీప్‌ఫేక్స్, ఏఐ ద్వారా సృష్టించిన కంటెంట్‌పై కొన్ని నిబంధనలు తెచ్చింది. దీని ప్రకారం అలాంటి కంటెంట్ ఏఐతో రూపుదిద్దుకుందని లేబుల్ వేయడం, ఫిర్యాదు వచ్చిన వెంటనే త్వరగా తొలగించడం తప్పనిసరి చేశారు. ఇప్పుడు వస్తున్న కొత్త ఐటీ ప్రతిపాదన దీనికి తదుపరి దశ. ఆన్‌లైన్లో ప్రజలు మాట్లాడే లేదా పెట్టే పోస్టులపై ప్రభుత్వ పర్యవేక్షణను మరింత పటిష్టం చేయడం దీని ప్రధాన లక్ష్యం.

## మధ్యప్రాచ్య శాంతి కోసం కలిసి పనిచేద్దాం

**- చైనా- రష్యాలు ప్రతిన**



బీజింగ్ : మధ్యప్రాచ్య శాంతి కోసం రష్యా - చైనాలు ప్రతినబూనాయి. హర్మూజ్ జలసంధి మూసివేత అనంతరం ప్రాంతీయ స్థిరత్వానికి, ఇంధన సరఫరా గొలుసుకు ప్రమాదం కలిగించే పరిస్థితిని ఖండించడానికి, ఉద్రిక్తతలను తగ్గించేందుకు ఒత్తిడి తేవడానికి ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో తమ పదవులను ఉపయోగించుకోవాలని రష్యా- చైనాలకు చెందిన ఇద్దరు దౌత్యవేత్తలు అంగీకరించారు. వ్యూహాత్మక అంశాలపై రష్యాతో నిరంతర సంప్రదింపులు కొనసాగించడానికి తమ దేశం సిద్ధంగా ఉందని చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యి తెలిపారు. రష్యా- చైనాలు చేసే ఉమ్మడి ప్రయత్నాల ద్వారా ప్రాంతీయ శాంతిని నెలకొల్పడం, స్థిరత్వాన్ని పరిరక్షించడమే తమ ప్రధాన లక్ష్యాలని వాంగ్‌యి అన్నారు. మధ్యప్రాచ్యంలో నెలకొన్న సంఘర్షణ విస్తరణను నివారించడానికి, ఈ ప్రాంతంలోని దేశాల సమగ్రతను కాపాడటానికి రెండు ప్రధాన శక్తులు కలిసి రావడం.. వాటి ప్రభావం చాలా కీలకం. ఈ నేపథ్యంలో రష్యా- చైనాలు ప్రాంతీయ శాంతికి, ఉద్రిక్తతలు తగ్గించడానికి ప్రయత్నిస్తున్నాయి.

## కార్పొరేట్ చట్టాల (సవరణ) బిల్లును ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్

న్యూఢిల్లీ : లోక్‌సభలో కార్పొరేట్ చట్టాల (సవరణ) 2026 బిల్లును కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టారు. సమగ్ర పరిశీలన కోసం ఈ బిల్లును జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జెపిసి)కి పంపాలన్న తీర్మానాన్ని లోక్‌సభ ఆమోదించింది. ఈ బిల్లు పరిమిత బాధ్యత భాగస్వామ్య చట్టం 2008, కంపెనీల చట్టం 2013లకు మరిన్ని సవరణలను కోరుతోంది. ఈ బడ్జెట్ సమావేశాల్లోనే 2026-27 ఆర్థిక సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వ ఆర్థిక ప్రతిపాదనలను వివరించే ఫైనాన్స్ బిల్లు 2026ను కూడా పరిశీలన కోసం ఆర్థికమంత్రి ప్రవేశపెట్టనున్నారు. కాగా, నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన కార్పొరేట్ చట్టాల (సవరణ) బిల్లును ప్రవేశపెట్టడానిన కాంగ్రెస్ ఎంపి మనీష్ తివారీ వ్యతిరేకించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 245-246ను ఉల్లంచి ఈ బిల్లులో ముఖ్యమైన శాసన విధులను మితిమీరి అప్పగించారు. కంపెనీల వర్గీకరణ, మినహాయింపులు, పాటించాల్సిన నిబంధనల నిర్ధారణ, కార్పొరేట్ సామాజిక బాధ్యతకు సంబంధించిన పరిమితి, ఆడిట్ బాధ్యతలు, జరిమానాల చట్రాలు వంటి కీలక విధానపరమైన అంశాలను తగిన శాసన మార్గదర్శకత్వం లేకుండా అనుబంధ శాసనలకు వదిలివేశారని మనీష్ తివారీ విమర్శించారు.

## ప్రపంచంలో 1970ల నాటికన్నా తీవ్రమైన చమురు సంక్షోభం

సిడ్నీ : 1970ల నాటి రెండు సంక్షోభాల కన్నా తీవ్రమైన చమురు సంక్షోభాన్ని ప్రపంచం ఎదుర్కొంటోందని అంతర్జాతీయ ఇంధన సంస్థ (ఐఇఎ) చీఫ్ ఫతిహ్ బిరోల్ హెచ్చరించారు. కాన్‌బెర్రాలోని నేషనల్ ప్రెస్ క్లబ్ ఆఫ్ ఆస్ట్రేలియాలో సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయిల్ యుద్ధం కారణంగా తలెత్తిన సంక్షోభం, 1973, 1979 నాటి చమురు సంక్షోభాలు మరియు 2022లో ఉక్రెయిన్‌పై రష్యా దాడి ఫలితంగా తలెత్తిన గ్యాస్ కొరతను కూడా మించిపోయిందని అన్నారు. వాస్తవ పరిస్థితుల ప్రకారం.. ఈ సంక్షోభం ప్రస్తుతం రెండు చమురు సంక్షోభాలు మరియు గ్యాస్ పతనం కలిసినట్లుగా ఉందని అన్నారు. హోర్ముజ్ జలసంధిని మూసివేయడం మరియు ఇంధన సౌకర్యాలపై జరిగిన దాడుల కారణంగా ప్రపంచ చమురు సరఫరా రోజుకి సుమారు 11 మిలియన్ బ్యారెళ్ల (బిపిడి) మేర తగ్గిందని, ఇది 1970ల నాటి రెండు సంక్షోభాల కొరత కంటే రెట్టింపును దాటిందని బిరోల్ పేర్కొన్నారు. రష్యా ఉక్రెయిన్‌పై దాడి చేసిన అనంతరం ఏర్పడిన 75 బిలియన్ క్యూబిక్ మీటర్ల కొరతతో పోలిస్తే, లిక్విడ్ సహజవాయువు (ఎల్‌ఎన్‌జి) సరఫరా సుమారు 140 బిలియన్ క్యూబిక్ మీటర్ల మేర తగ్గిందని అన్నారు. తొమ్మిది దేశాల్లోని సుమారు 40 చమురు సౌకర్యాలు దెబ్బతిన్నాయని చెప్పారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ప్రస్తుతం అతిపెద్ద ముప్పును ఎదుర్కొంటుందని, వీలైనంత త్వరగా ఈసమస్య పరిష్కారమౌతుందని తాను ఆశిస్తున్నానని అన్నారు. అవసరమైతే వ్యూహాత్మక చమురు నిల్వలను విడుదల చేయాల్సిందిగా పలు దేశాలతో తాను చర్చిస్తున్నానని అన్నారు. అయితే ఈ సంక్షోభానికి ఏకైక అత్యంత ప్రధానమైన పరిష్కారం హోర్ముజ్ జలసంధిని తెవరడమేనని స్పష్టం చేశారు.

# వెనక్కి తగ్గిన 'సాథీ'!




ఉద్దేశాలు మంచివైనప్పుడు దాపరికాలు అవసరం లేదు. జనానికి మేలు చేయటమే ధ్యేయమైనప్పుడు చాటుమాటు చర్యలు సరికాదు. రెండేళ్ల క్రితం తీసుకొచ్చిన 'సంచార్ సాథీ' యాప్ మూణె?ల్లలో ఫోన్లలో ఉండితీరాలంటూ కేంద్రం మొబైల్ ఉత్పత్తిదారులకు మొన్న శుక్రవారం చడీచప్పుడూ లేకుండా ఇచ్చిన ఆదేశాలు తీవ్ర వివాదాస్పదం కావటం ఇందువల్లే. మీడియాలో, సామాజిక మాధ్యమాల్లో వెల్లువెత్తిన విమర్శలకు జడిసి ఆ ఆదేశాలను వెనక్కి తీసుకోవాల్సి వచ్చింది. ఇక్కడ ఉత్పత్తవుతున్న, దిగుమతవుతున్న ఫోన్లకు వర్తించటంతోపాటు ఇప్పటికే వినియోగదారుల దగ్గరున్న ఫోన్లకు సాఫ్ట్‌వేర్ ద్వారా ఈ యాప్‌ను చేరేయాలని టెలికమ్యూనికేషన్ల విభాగం మూడు రోజుల క్రితం మొబైల్ ఉత్పత్తిదారుల్ని ఆదేశించింది. తాజాగా అది తప్పనిసరి కాదంటూ ప్రకటించింది. పౌరుల శ్రేయస్సును ఆశించి, వారు మోసగాళ్ల బారిన పడకుండా చూసేందుకు ఇది రూపొందించామనీ, ఇందులో గూఢచర్యం లేదా ఫోన్ సంభాషణల పర్యవేక్షణ ఉద్దేశం లేనేలేవనీ కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రి జ్యోతిరాదిత్య సింధియా సంజాయిషీ ఇచ్చారు. దాదాపు కోటిన్నరమంది దీన్ని డౌన్‌లోడ్ చేసుకుని లబ్ధి పొందుతున్నారనీ, 41 లక్షల మోసపూరిత మొబైల్ నంబర్లను గుర్తించి నిరోధించామనీ, అపహరించిన దాదాపు 26 లక్షల మొబైల్ సెట్ల జాడ కనిపెట్టి 7 లక్షల సెట్లను వాటి యజమానులకు అందించా మనీ సింధియా చెబుతున్నారు. ఈ గణాంకాలతో విభేదించాల్సిన అవసరం లేదు. కానీ యాప్ ద్వారా ప్రయోజనాలు వెల్లువెత్తుతుంటే ఆ మాటే చెప్పి, మరింతమందిని ప్రోత్స హించవచ్చు. తదుపరి చర్యలు అవసరమనుకుంటే వెల్లడించవచ్చు. ఇదేం లేకుండా రహస్య చర్య ఆంతర్యమేమిటి? దాదాపు నలభయ్యేళ్ల క్రితం అప్పటి ప్రధాని రాజీవ్ గాంధీ 'పోస్టల్ బిల్లు' తీసుకొచ్చి నప్పుడు జరిగిందేమిటో పాలకులు గ్రహించివుంటే వ్యక్తిగత గోప్యతను పౌరులు ఎంత ప్రాణప్రదంగా పరిగణిస్తారో అర్థమై ఉండేది. కనీవినీ ఎరుగని స్థాయిలో 400 స్థానాలకు పైగా కైవసం చేసుకుని, తిరుగులేదనుకున్నవేళ పౌరులకు తెలియకుండా వారి ఉత్తరా లను చదివేందుకుద్దేశించిన బిల్లు తీసుకొచ్చి ఆయన అభాసుపాలయ్యారు. జస్టిస్ పుట్టస్వామి కేసులో 2017లో సుప్రీంకోర్టు వ్యక్తిగత గోప్యతను ప్రాథమిక హక్కుల్లో చేర్చింది. జాతీయ భద్రత లేదా సముచిత ప్రజాప్రయోజనం ఉన్నదని ప్రభుత్వం భావిస్తే గోప్యత నియంత్రణకు తగిన చట్టం తీసుకురావొచ్చని స్పష్టం చేసింది. అప్పుడు ప్రజల్లో, పార్లమెంటులో విస్త ృత చర్చ జరుగుతుంది. ఇవేమీ లేకుండా ఒక నోటీసు ద్వారా పనికానిచ్చేద్దామనుకోవటం ప్రజాస్వామ్యంలో చెల్లుబాటవుతుందా? అభివృద్ధి చెందిన దేశాలతో పోల్చినా మన దగ్గర డిజిటల్ వినియోగం బాగా పెరిగింది. క్రయవిక్రయాలు, చెల్లింపులు, వసూళ్లు, ఆన్‌లైన్ నమోదులు ముమ్మర మయ్యాయి. వాటితోపాటే సైబర్ నేరాలు ఎక్కువయ్యాయి. డిజిటల్ అరెస్టు పేరుతో మోసగాళ్లు కోట్లు కాజేస్తున్నారు. ఆ నేరగాళ్లను పట్టుకోవటానికీ, పోగొట్టుకున్న ఫోన్లు పొందేందుకూ 'సంచార్ సాథీ' తోడ్పడటం నిజమే కావొచ్చు. కానీ గుప్పెడుమంది నేరగాళ్లను పట్టుకోవడానికి కోట్లాదిమందిని నిఘా నీడలోకి తెస్తామనటం ఏం తర్కం? ఉత్పత్తిదారులకు తప్పనిసరంటూ ఆదేశాలిచ్చి, ఇష్టపడకపోతే వినియోగదారులు తొలగించుకోవచ్చని చెప్పడంలో మర్మమేమిటి? వ్యక్తిగత గోప్యత విషయంలో పౌరులకు ఎంత పట్టింపు ఉంటుందో నిత్యజీవితంలో చూస్తుంటాం. తల్లిదండ్రులు తమ ఫోన్లు గమనిస్తున్నారంటే పిల్లలకు కోపం. ప్రాణ స్నేహితుడైనా చాటుగా ఫోన్ చూస్తే సహించరు. భార్యాభర్తలే ఒకరి ఫోన్లు మరొకరు చూశారని తెలిస్తే దుమ్మెత్తిపోసుకుంటారు. అలాంటిది ప్రభుత్వ నిఘాకు అవకాశమిచ్చే యాప్‌ను జనం అంగీకరించగలరా? కాల్స్ వినేందుకూ, ఎస్సెమ్మెస్‌లు, ఫోన్ నంబర్లు, ఫొటోలు వగైరాలన్నిటినీ చూసేందుకూ... ఆఖరికి మనకు తెలియకుండా కెమెరా వినియోగానికి కూడా ఈ యాప్ అవకాశమిస్తుందన్నది నిపుణుల మాట. బహుశా '1984' రచయిత జార్జి ఆర్వెల్ కూడా ఇంత చేటు నిఘా ఊహించలేదు. ఏదేమైనా ప్రభుత్వం వెనక్కి తగ్గింది. అది వివేకవంతమైన చర్య.

# ఆత్మనిగ్రహం... ఆత్మస్థైర్యం

మనస్సు చంచలమైనది. అది నిరంతరం ఏదో ఒక దానిగురించి ఆలోచిస్తూ ఉంటుంది. అలాంటి మనస్సును స్వేఛగా వదిలేస్తే ఇంద్రియాలకు అధీనమైపోతుంది. కామక్రోధాదులను బలపరుస్తుంది. అహంకార మమకారాలను వ ృద్ధి చేస్తుంది. ఈ క్రమంలో ఇంద్రియాలకు లాలసుడైన మనిషి విచక్షణను కోల్పోయి క్షణిక సుఖాలకు దగ్గర అవుతాడు. దీంతో అభివ ృద్ధి నిలిచిపోయి అథఃపాతాళంలోకి పడిపోయే ప్రమాదం ఉంటుంది. అందుకే మనస్సును ఎప్పటికప్పుడు నిగ్రహించుకుంటూ ఇంద్రియ వశం కాకుండా మంచి పనులు మాత్రమే చేయాలనే నిబద్ధతతో మనస్సును అధీనంలో ఉంచుకోవడమే ఆత్మ నిగ్రహం. చంచలమైన మనస్సును నిశ్చలంగా చేయడం సాధారణమైన విషయం కాదు. సామాన్యులకే కాదు, అత్యంత శూరుడైన అర్జునికి కూడా మనస్సును నిగ్రహించుకోవడం సాధ్యం కాలేదు. మనసును నిగ్రహించడం వాయువును బంధించడం కన్నా కష్టమైందని అర్జునుడే స్వయంగా అన్నాడు. భారత యుద్ధం ప్రారంభం కావడానికి ముందు తనకు సారథ్యం వహిస్తున్న శ్రీ క ృష?నితో అర్జునుడు ఈ మాటలు పలికాడు. యుద్ధంలో ప్రతిపక్షం మీద ద ృష్టి సారించి తన తాత భీష్ముడు, గురువు ద్రోణాచార్యుడు, సహాధ్యాయ గురుపుత్రుడు అశ్వత్థామ, అన్నదమ్ములైన కౌరవ సోదరులను చూసి విషాదంలో పడి పోయాడు. వారంతా తన స్వజనం కావడంతో యుద్ధం చేయడానికి అతనికి మనస్కరించలేదు. దాంతో అతని చేతిలో నుంచి ధనస్సును జార విడుస్తూ "క ృషా? నాకు విజయం వద్దు... రాజ్య సుఖాలు వద్దు... ఆచార్యుణి?, పితామహుణి?, బంధువులను నేను సంహరించలేను" అంటూ మౌనం వహించి విముఖుడై కూర్చుండిపోయాడు. అతని మనస్సు నిగ్రహాన్ని కోల్పోయింది. అందువల్లనే అర్జునికి ఇలాంటి స్థితి ఏర్పడింది. ఇది గమనించిన శ్రీ క ృష?డు అర్జునుణి? యుద్ధానికి సన్నద్ధం చేయడానికి ఎంతో శ్రమ పడాల్సి వచ్చింది. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 18 అధ్యాయాలుగా ఉండే భగవద్గీతను బోధించాడు. భౌతికమైనవి, తాత్వికమైనవి అనేకానేక విషయాలు తాను గురువుగా మారి అర్జునునికి బోధించాడు.



దాంతో అర్జునుడు శత్రువులను సంహరించడానికి అంగీకరించాడు. మనోనిగ్రహం పొందడం చేతనే అర్జునుడు తిరిగి మామూలు స్థితికి వచ్చాడు. తన ధర్మాన్ని తాను నిర్వర్తించాడు. దీనినే మనం నిత్య జీవిత పోరాటంలో పాఠంగా మలచుకోవాలి. ఆ పాఠం మనల్ని సత్యసంధులుగా, న్యాయవేత్తలుగా, నీతిపరులుగా తీర్చిదిద్దుతుంది. మనో నిగ్రహం అలవడితే సద్గుణ సంపన్నులు అవుతారు. భక్తి, జ్ఞాన, వైరాగ్య భావనలు కలిగి, సమద ృష్టి అలవడుతుంది. అయితే ఆత్మ నిగ్రహానికి, ఆత్మస్థైర్యానికి అవినాభావ సంబంధం ఉంది. ఆత్మ స్థైర్యం ఉన్న మనిషికి ఆత్మ నిగ్రహం ఏర్పడుతుంది. ఆత్మ పట్ల నమ్మకం, విశ్వాసం ప్రోది చేసుకున్న వ్యక్తి ఆత్మ స్థైర్యాన్ని సంపూర?ంగా కైవసం చేసుకోవచ్చు. స్వార్థరహితమైన మనసు, ప్రవత్తి, వ్యాపకం వంటివి మనిషి ధీరోదాత్తతకు ఉపకరణాలు. ఏ ప్రలోభాలకూ లొంగని స్వభావం వల్ల మనిషి ఆత్మస్థైర్యాన్ని సంతరించుకుంటాడు. దైవం పట్ల ప్రత్యేక శ్రద్ధ లేకపోయినప్పటికీ తన పట్ల గురి, నమ్మకం ఉన్న వ్యక్తి ఆత్మస్థైర్య సంభూతుడే అవుతాడు. ఆత్మ స్థైర్యం మనిషి శక్తి సామర్థ్యాలను ద్విగుణీక ృతం చేస్తుంది. పిరికితనాన్ని పారదోలుతుంది. విద్యార్జనకు, ఆరోగ్య సాధనకు తోడ్పడుతుంది. భిన్నత్వం గల సమాజంలో ఏకతాభావన సాధించేందుకు బలం ఇస్తుంది. ఆధ్యాత్మిక అంశంలో సైతం ముందుకు సాగేందుకు తోడ్పడుతుంది. అందువల్ల జీవితంలో ఉన్నత సోపానాలను అధిరోహించాలనుకునే ప్రతివ్యక్తి ఆత్మస్థైర్యం పెంపొందించుకుంటే ఆత్మనిగ్రహం దానికదే సొంతమవుతుంది. మనోనిగ్రహం ఆధ్యాత్మిక సాధనకు అత్యవసరం. లౌకిక విషయాల సాధనకు కూడా మనో నిగ్రహం అవసరం. అలాంటపుడే మనిషి సజ్జనుడుగా నలుగురిలో కీర్తింపబడతాడు. చంచల చిత్తమైన మనస్సును, విషయలోలత్వం నుంచి మరల్చి ఆత్మయందే స్థాపితం చేసి ఆత్మకు సర్వదా అధీనమై ఉండేటట్లు చేయాలని భగవద్గీత కూడా స్పష్టం చేసింది.

### స్మార్ట్‌ఫోన్స్‌తో 12 ఏళ్లలోపు పిల్లలపై తీవ్ర ప్రభావం
### పొంచి ఉన్న మానసిక అనారోగ్యం, ఊబకాయం
### చుట్టుముడుతున్న నిరాశ, నిద్రలేమి సమస్యలు
### స్క్రీన్ వినియోగం తగ్గించాలంటున్న నిపుణులు

# ఫోన్.. సమస్యల జోన్

తిండి, బట్ట, నీడ.. వాటి సరసన స్మార్ట్‌ఫోన్ కూడా వచ్చి చేరింది. ఎంతలా అంటే ఈ ఉపకరణం లేకుంటే జీవితమే లేదన్నంతగా. టీనేజ్‌కు రాకముందే పిల్లల వద్ద స్మార్ట్‌ఫోన్లు ఉంటున్నాయంటే అతిశయోక్తి కాదు. 12 సంవత్సరాల కంటే తక్కువ వయసు ఉన్న పిల్లలు స్మార్ట్‌ఫోన్ కలిగి ఉండటం హానికరమని ఒక కొత్త అధ్యయనం తెలిపింది. చంటి పిల్లలు ఏడవకుండా ఉండేందుకు తల్లిదండ్రులు వారి స్మార్ట్‌ఫోన్లలో వీడియోలను చూపిస్తున్నారు. పిల్లలకు నడక మొదలైన నాటి నుంచే వారికి మొబైల్ ఫోన్లు అలవాటు చేస్తున్నారు. 'ఫోన్ ఇస్తే చాలు.. స్క్రీన్ స్క్రోల్ చేస్తూ ఓ మూలన కూర్చుంటారు. వాళ్లతో ఎటువంటి ఇబ్బంది ఉండదు'అనే ఆలోచనతో బలంగా అమలు చేస్తున్నారు. చదువు, విజ్ఞానం కోసం పిల్లలు స్మార్ట్ ఫోన్స్‌తో వెచ్చించే సమయం పిసరంత అయితే.. వీడియో గేమ్స్, రీల్స్, చాటింగ్‌కు సమయం కొండంత ఉంటోంది. అయితే పిల్లలకు స్మార్ట్‌ఫోన్స్ ఇవ్వడం స్వయంగా అనారోగ్యాన్ని తెచ్చిపెట్టినట్టేనని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. పీడియాట్రిక్స్ జర్నల్‌లో ప్రచురితమైన అధ్యయనం ప్రకారం 12 ఏళ్లలోపు పిల్లలు స్మార్ట్‌ఫోన్ కలిగి ఉండటం వల్ల మానసిక అనారోగ్య సమస్యలు, ఊబకాయం వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉందని తేలింది. అంతేకాదు.. ఇతరులతో పోలిస్తే స్మార్ట్‌ఫోన్స్ ఉన్న పిల్లల్లో నిరాశ, నిద్రలేమి వంటి ఇబ్బందులు ఎక్కువగా ఉన్నాయని వెల్లడైంది.

#### ఎవరు విశ్లేషించారంటే..

యూఎస్‌లో 2018 నుంచి 2020 మధ్య కాలంలో అడాల్‌సెంట్ బ్రెయిన్ కాగ్నిటివ్ డెవలప్‌మెంట్ (ఏబీసీడీ) అధ్యయనంలో 10,588 మంది కౌమారదశ పిల్లలు పాలుపంచుకున్నారు. నేషనల్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ హెల్త్ నిధులు సమకూర్చిన ఈ అధ్యయనం యూఎస్‌లో 'మెదడు అభివ ృద్ధి, పిల్లల ఆరోగ్యం'పై అతిపెద్ద దీర్ఘకాలిక అధ్యయనంగా నిలిచింది. చిల్డ్రన్స్ హాస్పిటల్ ఆఫ్ ఫిలడెల్ఫియా, బర్కిలీలోని కాలిఫోర్నియా విశ్వవిద్యాలయం, కొలంబియా విశ్వవిద్యాలయ పరిశోధకులు ఈ అధ్యయన సమాచారాన్ని విశ్లేషించారు. వారి కంటే మెరుగ్గా..: ఏబీసీడీ అధ్యయనంలో పాల్గొన్న వారిలో 63.6% మందికి స్మార్ట్‌ఫోన్స్ ఉన్నాయి. సగటున 11 ఏళ్లకే వారు ఈ ఉపకరణాన్ని దక్కించుకున్నారు. ఆ డేటా ఆధారంగా చిన్న పిల్లల వద్ద స్మార్ట్‌ఫోన్ ఉండటం వల్ల నిద్రలేమి, ఊబకాయం వంటి ప్రమాదాలు పెద్దవారి కంటే ఎక్కువగా ఉన్నాయని పరిశోధకులు నిర్ధారించారు. స్మార్ట్‌ఫోన్ కలిగి ఉన్నవారిలో తక్కువ వయసున్న పిల్లల్లో ఆరోగ్య ఫలితాలు మరింత దిగజారుతున్నాయని వెల్లడైంది. 12 సంవత్సరాల వయసులోపు స్మార్ట్‌ఫోన్ పొందిన పిల్లలను, స్మార్ట్‌ఫోన్ లేని పిల్లలను కూడా ఈ అధ్యయనం పోల్చింది. ఒక సంవత్సరం తరువాత స్మార్ట్‌ఫోన్‌లు లేనివారు వాటిని కలిగి ఉన్న వారి కంటే మెరుగైన మానసిక ఆరోగ్యాన్ని అనుభవిస్తున్నారని పరిశోధకులు కనుగొన్నారు.



పిల్లల దగ్గర ట్యాబ్లెట్ పీసీలు లేదా ఐప్యాడ్స్ వంటి ఇతర పరికరాలు ఉండవచ్చని.. వాటి వినియోగం వల్ల కూడా ఫలితాలు ఇలాగే ఉంటాయని తెలిపారు. ఓ కన్నేసి ఉంచండి..: అయితే స్మార్ట్‌ఫోన్లు కౌమారదశలో ఉన్న అందరి ఆరోగ్యానికి హానికరమని తాము చెప్పడం లేదని పరిశోధకులు స్పష్టం చేశారు. సానుకూల, ప్రతికూల పరిణామాలను సమతౌల్యం చేస్తూ అధిక స్క్రీన్ వినియోగం వల్ల తలెత్తే అనారోగ్య సమస్యలను జాగ్రత్తగా పరిశీలించాలని వారు సూచిస్తున్నారు. పిల్లలకు ఫోన్ ఇచ్చే ముందు ఎంత సమయం వాడాలనే అంశాన్ని స్పష్టంగా వివరించాలన్నారు. బెడ్‌రూమ్‌లో, భోజనం, హోంవర్క్ సమయంలో ఎలా వాడాలో తెలియజేయాలని... ప్రైవసీ, కంటెంట్ సెట్టింగ్స్‌ను మార్చాలని సూచిస్తున్నారు. పిల్లలు వారి ఫోన్లలో ఏమి చేస్తున్నారో పర్యవేక్షించాలని... అనుచితమైన కంటెంట్‌కు వారు గురికాకుండా, స్మార్ట్‌ఫోన్లు నిద్రకు అంతరాయం కలిగించకుండా చూసుకోవాలని చెబుతున్నారు.

ప్రపంచవ్యాప్తంగా 12 ఏళ్లలోపు పిల్లల్లో 71%, 10 ఏళ్లలోపు చిన్నారుల్లో 42% మంది వద్ద సొంత స్మార్ట్‌ఫోన్ ఉంది.

ప్యూ రీసెర్చ్ ప్రకారం 2024లో 13-17 ఏళ్ల టీన్స్‌లో 95% మంది స్మార్ట్‌ఫోన్ కలిగి ఉన్నారు.

12 ఏళ్లలోపు వారిలో 42% మంది ప్రతిరోజూ సగటున 2-%4 గంటలు డిజిటల్ తెరల ముందు గడుపుతున్నారు.

## ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు తప్పనిసరి

# ఎమ్మెల్యే చింత ప్రభాకర్



లోకల్ గైడ్ /సంగారెడ్డి: సదాశివపేట పట్టణంలోని పాత ప్రభుత్వ ఆసుపత్రి లో గొల్లగూడెం గ్రామంలోని పాఠశాల ఆవరణలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పాల్గొని ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పోలియో వంటి ప్రమాదకర వ్యాధిని పూర్తిగా నిర్మూలించేందుకు పల్స్ పోలియో తప్పని సరి అన్నారు. ప్రతి తల్లిదండ్రి తమ ఐదేళ్లలోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి వారి ఆరోగ్యాన్ని కాపాడాలని సూచించారు. ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కలకు దూరం కాకుండా చూడటం సమాజం మొత్తానికి బాధ్యత అని అన్నారు. ఆరోగ్య శాఖ సిబ్బంది గ్రామంలోని ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు అందేలా ప్రత్యేక చర్యలు తీసుకున్నారని తెలిపారు. ఇంటింటికీ వెళ్లి అర్హులైన చిన్నారులను గుర్తించి పోలియో చుక్కలు వేయాలని ఆరోగ్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు చీల మలన్న, నజీర్, అక్బర్ హుస్సేన్, లతీఫ్, మల్లేశం , గొల్లగూడెం సర్పంచ్ సర్పంచ్.శ్రీ. మునిగే సుజాత నవీన్ కుమార్ ఉపసర్పంచ్. కొల్కూరి అశోక్ కుమార్. వార్డ్ మెంబెర్స్. వీ. శోభ గోపాల్. సంగీత కళ్యాణ్. అనిత అశోక్. సర్వేశం.దీ=ూ పార్టీ గ్రామ అధ్యక్షులు మరియు నర్సిములు. మల్లేష్ నరేష్ అశోక్ సురేష్ భాను శంకరయ్య , వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, అంగన్వాడీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాసర జ్ఞాన సరస్వతీ అమ్మవారిని దర్శించుకున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

ఆలయ అభివృద్ధి పనులపై సమీక్ష

టెండర్ల ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశం



నిర్మల్ జిల్లా ప్రతినిధి బాసర, జూన్ 28 (లోకల్ గైడ్): పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదివారం బాసరలోని శ్రీ జ్ఞాన సరస్వతీ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న మంత్రికి ఆలయ అధికారులు, అర్చకులు మంగళవాయిద్యాలు, పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఇటీవల చోరీ జరిగిన మహంకాళి అమ్మవారి ఆలయాన్ని మంత్రి సందర్శించి ఘటనపై ఆరా తీశారు. ఆలయ భద్రతా ఏర్పాట్లపై అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అంతకుముందు ఇంద్రప్రస్థ గెస్ట్ హౌస్లో బాసర శ్రీ జ్ఞాన సరస్వతీ అమ్మవారి ఆలయ అభివృద్ధి పనులు, టెండర్ల ప్రక్రియ పురోగతిపై జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, ఎస్పీ జానకి, ఆలయ ఈవో అంజనాదేవితో మంత్రి సమీక్ష నిర్వహించారు. టెండర్ల ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి, భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్రావు పటేల్, బాసర సర్పంచ్ వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రమ దోపిడీ కి వ్యతిరేకంగా ఉద్యమించాలి. లేబర్ కోడ్ లు రద్దు చేయాలి. ఏఐటియుసి కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి పిలుపు.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ .కేంద్ర పాలకులు కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబించడం వల్ల మారిన కార్మిక చట్టాల నేపథ్యంలో శ్రమ దోపిడీ పెరుగుతుందని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి తెలిపారు. ఆదివారం మిర్యాలగూడ ఎన్ ఎస్ పి క్యాంప్ లో జరిగిన ఏఐటియుసి మిర్యాలగూడ నియోజక వర్గ 11వ మహాసభ లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ పాలక వర్గాలు కార్పొరేట్ శక్తులకు తొత్తుగా మారాయని అనేక దశాబ్దాల పాటు పోరాడి సాధించుకున్న హక్కులు ఇప్పుడు కనుమరుగై మోడీ సర్కార్ కబంధ హస్తాల్లో చిక్కుకున్నాయని ఆయన ఆరోపించారు. ఎన్డీఏ పాలనలో కార్మిక హక్కులు హరించబడుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక చట్టాల సవరణ పేరుతో యాజమాన్యాల క్రింద కార్మికులు బానిసలుగా పనిచేయాల్సిన పరిస్థితి దాపురించిందన్నారు. మోడీకి కార్పొరేట్ల రక్షణ తప్ప కార్మిక సంక్షేమం తెలియదని ఆయన తెలిపారు. సంఘటిత, అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు తమ హక్కుల కోసం పోరాడాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ప్రపంచీకరణ, మతోన్మాదం, కార్మిక చట్టాల సవరణ ఇప్పుడు -అత్యంత వేగంగా ఈ ప్రభుత్వం అమలు చేస్తుందని దీనిని ప్రతిఘటించేందుకు సమరశీల పోరాటాలకు కార్మిక -వర్గం సిద్ధం కావాలన్నారు. 44 కార్మిక చట్టాలను సవరణ చేసి నాలుగు లేబర్ కోడ్ లుగా తీసుకు రావడం కార్మికులకు శాపంగా మారాయని అన్నారు. పాలకులు కార్మికులను కాదని యాజమాన్యాలకు వత్తాసు పలుకుతున్నాయనిశ్రమకు తగిన వేతనం ఇప్పించడంలో విఫలమవుతున్నాయన్నారు. గతంలో కార్మిక చట్టాలు అత్యంత పదునుగా ఉండడంతో శ్రమకు తగిన రీతిలో కాకపోయినా కనీసం సగమైనా వేతనం లభించేదని ఇప్పుడు ఆ పరిస్థితి లేదన్నారు. కార్మికుల సంక్షేమాన్ని చూడాల్సిన పాలకులు యాజమాన్యాల సంక్షేమాన్ని చూస్తున్నారనియాజమాన్యాలకు వేల కోట్ల రాయితీలు ప్రకటిస్తున్నా ప్రభుత్వాలు కార్మికుల గురించి ఆలోచించడం లేదన్నారు. పాలకులు ఆవలంబిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధాం కావాలని పిలుపునిచ్చారు. నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుంతుంటే అదుపు చేయడంలో పాలకులు విఫలమయ్యారని, ధరలు పెరగడం వల్ల కార్మికులు మధ్యతరగతి వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు,ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఎన్ రామస్వామి మాట్లాడుతూ కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ వ్యవస్థను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. గత ఎన్నికల ముందు రాష్ట్ర ప్రభుత్వం కార్మిక వర్గానికి ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటా లకు సిద్ధం కావాలని అన్నారు. పెట్రోల్ డీజిల్ వంట గ్యాస్ ధరలు పెంచడం వలన పేద మధ్య తరగతి వర్గాలు తీవ్ర ఇబ్బందుకు ఎదుర్కొంటున్నారని అన్నారు. జులై 19వ తేదీన నల్లగొండ జిల్లా ఏఐటీయూసీ మహాసభ గుర్రంపోడ్ లో జరుగుతుందని అన్నారు. ఈ మహాసభకు లిబంటు రాజేశ్వరి అధ్యక్షత వహించగా ఆర్ టి సి ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి తన్నీరు పాండు రంగారావు ఏఐటీయూసీ డివిజన్ నాయకులు జిల్లా యదగిరి , బి బాలకృష్ణ గోగుల యాదగిరి, కే బిక్షం, గోపనాయక్ ,ఎం రాము, షమీమ్, పుల్లారావు,ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## కొండాపూర్ మండలం తెర్పోల్ గ్రామంలో ఓపెన్ డ్రైన్ పనులకు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ శంకుస్థాపన



లోకల్ గైడ్/ సంగారెడ్డి :కొండాపూర్ మండలం తెర్పోల్ గ్రామంలో (ఎంజీ ఎన్ ఆర్ జిఎస్) కింద రూ. 8 లక్షల వ్యయంతో చేపట్టనున్న ఓపెన్ డ్రైన్ నిర్మాణ పనులకు సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ గ్రామ సర్పంచ్ సతీష్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. గ్రామ అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించడంపై గ్రామ ప్రజలు ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు నిరంతరం కృషి చేస్తానని, అధికార--ప్రతిపక్ష భేదం లేకుండా నియోజకవర్గ అభివృద్ధే తన లక్ష్యమని పేర్కొన్నారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ఎల్లప్పుడూ అండగా ఉంటానన్నారు. అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న నిరెడి బిక్షపతి నివాసం వెళ్లి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పరామర్శించారు .చెల్లగోపులారంలో పోలియో చుక్కల కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సతీష్, మండల పార్టీ అధ్యక్షులు మ్యాకం విఠల్, ఉప సర్పంచ్ మల్లేశం, మాజీ ఎంపీటీసీ మోహన్ గౌడ్, సదాశివపేట మండల పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు, డాకూరి శేఖర్, మన్సూర్, సర్పంచ్ రామ్ చందర్, మోహన్, కృష్ణ, మాజీ సర్పంచ్ ప్రకాష్, మాజీ ఎంపీటీసీ అనంత రాములు గౌడ్, వార్డు మెంబర్ శివయ్య, రాజు, మాజీ ఎంపీటీసీ రామదాసు, శ్రీను, విష్ణు, శివరాములు, శ్రీకాంత్ రెడ్డి, మహేనుబ్, మహుమద్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఐదేళ్లలోపు చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి

టీజీఐఐసీ చైర్పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి



లోకల్ గైడ్/ సంగారెడ్డి :పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు అందించడం అందరి బాధ్యత అని టీజీఐఐసీ చైర్పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి అన్నారు. జాతీయ పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆదివారం సంగారెడ్డి పట్టణంలోని ఇందిరానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆమె ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్మల జయప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ, పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రజల సహకారం ఎంతో అవసరమని అన్నారు. చిన్నారుల ఆరోగ్యవంతమైన భవిష్యత్తుకు రెండు పోలియో చుక్కలే రక్షణ కవచమని అన్నారు. జిల్లాలోని ప్రతి ఐదేళ్లలోపు చిన్నారికి పల్స్ పోలియోకార్యక్రమంలో తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించా లన్నారు. చిన్నారుల ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం తల్లిదండ్రులందరూ బాధ్యతగా తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. పోలియో రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. లలిత కుమారి, మున్సిపల్ చైర్పర్సన్ వనితా సంతోష్, కౌన్సిలర్లు, వైద్యులు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఐక్యతతో పని చేసి చిన్నకోడూరును ఆదర్శ మండలంగా తీర్చిదిద్దాలి: హరీష్ రావు



లోకల్ గైడ్ సిద్దిపేట జూన్ 28: చిన్నకోడూరు మండలం నూతనంగా ఎన్నికైన ఉప సర్పంచ్ల ఫోరం సభ్యులు మాజీ మంత్రి, ఎమ్మెల్యే టి. హరీష్ రావును సిద్దిపేట క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి శాలువాలతో సన్మానం చేసి అభినందించిన హరీష్ రావు, ఉప సర్పంచ్ల ఫోరం ఏకగ్రీవంగా ఎన్నిక కావడం అభినందనీయమన్నారు. గ్రామాల అభివృద్ధిలో ఫోరం సభ్యులు ఐక్యతతో, సమిష్టిగా పనిచేయాలని సూచించారు. సర్పంచ్లతో సమన్వయం చేసుకుంటూ ప్రజలకు చేరువై అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని, చిన్నకోడూరు మండలంలోని గ్రామాలను మరింత ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలన్నారు. సిద్దిపేట నియోజకవర్గం అభివృద్ధిలో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిందని, అదే స్ఫూర్తితో వినూత్న కార్యక్రమాలు చేపట్టి గ్రామాభివృద్ధికి ఉప సర్పంచ్ల ఫోరం పనిచేయాలని పిలుపునిచ్చారు. గ్రామాల అభివృద్ధికి తన సంపూర్ణ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు కన్నారెడ్డి, ఉపాధ్యక్షులు రాకేష్, మహేందర్, గౌరవ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, కార్యదర్శి యాదవరెడ్డి, జాయింట్ సెక్రటరీ రాజిరెడ్డి, సభ్యులు ఐలయ్య, ఆంజనేయులు, దేవరాజ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం.....

ఎమ్మెల్యే గడ్డం వినోద్...



బెల్లంపల్లి (లోకల్ గైడ్)విద్యార్థులకు నాణ్యమైన ఉన్నత విద్యను అందించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని,విద్యా మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు. బెల్లంపల్లి డిగ్రీ కళాశాల ఆవరణలో 2కోట్ల వ్యయంతో నూతన పీజీ కళాశాల భవన నిర్మాణానికి,అదేవిదంగా 2కోట్ల వ్యయంతో మహాత్మా జ్యోతిబా పూలే నూతన భవన నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు బెల్లంపల్లి ప్రాంత విద్యార్థులు ఉన్నత విద్య కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఆధునిక సౌకర్యాలతో విద్యా సంస్థలను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. విద్యా రంగాన్ని మరింత బలోపేతం చేసి,యువత భవిష్యత్తుకు బాటలు వేయడమే ప్రభుత్వ సంకల్పమని పేర్కొన్నారు. ఈ నూతన భవనాల నిర్మాణంతో విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం,అన్ని వసతులు అందుబాటులోకి వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దావ స్వాతి,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు బండి ప్రభాకర్ యాదవ్,ప్రిన్సిపల్ కాంపల్లి శంకర్,పలువురు కౌన్సిలర్లు,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## : రాయపోల్, అక్బర్పేట భూంపల్లి తహసీల్దార్ కార్యాలయాలకు రూ.4.50 కోట్ల నిధులు మంజూరు



లోకల్ గైడ్ దుబ్బాక జూన్ 28: రాయపోల్, అక్బర్పేట భూంపల్లి మండలాల్లో నూతన తహసీల్దార్ కార్యాలయాల నిర్మాణానికి ఒక్కో మండలానికి రూ. 2. 25 కోట్ల చొప్పున, మొత్తం రూ. 4. 50 కోట్ల నిధులు మంజూరు కావడంతో మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ నిధులను మంజూరు చేసిన తెలంగాణ రాష్ట్ర గిరిజన, మహిళా ౘ శిశు సంక్షేమ శాఖ మంత్రి దానసరి సీతక్క, రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణం ౘ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిలకు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఈ నిధుల మంజూరు కోసం నిరంతరం కృషి చేసిన దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డికు మండల ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. నూతన తహసీల్దార్ కార్యాలయాల నిర్మాణంతో రెవెన్యూ సేవలు మరింత మెరుగుపడి, ప్రజలకు వేగవంతమైన పరిపాలనా సేవలు అందుబాటులోకి వస్తాయని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## అన్నారం లో సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన మండల అధ్యక్షులు రాయికల్ శ్రీనివాస్

ఎన్ఆర్ఈజిఎస్ నిధులతో అన్నారం గ్రామంలో అభివృద్ధి పనుల ప్రారంభం

రూ.10 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ



( లోకల్ గైడ్ షాద్ నగర్ )ఫరూక్నగర్ మండలంలోని అన్నారం గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ( ఎన్ఆర్ఈజిఎస్ ) కింద రూ. 10 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు గ్రామ సర్పంచ్ లావణ్య రామకృష్ణ అధ్యక్షతన ఫరూక్నగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాయికల్ శ్రీనివాస్ భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా రాయికల్ శ్రీనివాస్ మాట్లాడుతూ...గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. గ్రామ ప్రజలకు మెరుగైన రహదారులు, అవసరమైన సౌకర్యాలు కల్పించే దిశగా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. చేపట్టిన అభివృద్ధి పనులను నాణ్యతతో, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శివ శంకర్ యాదవ్, మాజీ సర్పంచ్ రాములు గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రఘు గౌడ్, రాములు యాదవ్, దేవేందర్ గౌడ్,ప్రశాంత్ గౌడ్, గ్రామ ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్నదాతలకు అండగా ప్రజా ప్రభుత్వం.. రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

ఈనెల 30న చింతకాని మండలంలో రైతు ఆశీర్వాద సభ

చింతకాని మండలంలో నిర్వహించే రైతు ఆశీర్వాద సభ ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి



ఖమ్మం, జూన్ - 28:లోకల్ గైడ్ :రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి సాహసోపేత నిర్ణయాలతో అన్నదాతలకు కొండంత అండగా నిలుస్తోందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఖమ్మం జిల్లా చింతకాని మండలం జగన్నాథపురం గ్రామంలో ఈనెల 30వ తేదీ మంగళవారం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్న 'రైతు ఆశీర్వాద సభ' ఏర్పాట్లను ఆదివారం ఆయన వ్యవసాయ శాఖ కార్యదర్శి కే. సురేంద్ర మోహన్, కమిషనర్ గోపి, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, ఉమ్మడి జిల్లా ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సభా ప్రాంగణం, హెలిప్యాడ్, వాహనాల పార్కింగ్ ప్రాంతాలను అధికారులతో కలిసి సమగ్రంగా పరిశీలించిన మంత్రి, భారీ వర్షాలు కురిసినా కార్యక్రమానికి ఎలాంటి అంతరాయం కలగకుండా జర్మన్ హ్యాంగర్లు, తగిన భద్రత, ట్రాఫిక్ నియంత్రణ తదితర ఏర్పాట్లను అత్యున్నత ప్రమాణాలతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, వర్షాకాలం నేపథ్యంలో భారీ వర్షాల సూచనలు ఉన్నప్పటికీ ప్రభుత్వం అన్ని ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టిందని, ఎలాంటి పరిస్థితులు ఎదురైనా రైతు ఆశీర్వాద సభ అనుకున్నదానికంటే మరింత ఘన విజయాన్ని సాధిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. భారీ సంఖ్యలో రైతులు సభకు హాజరవుతారని, ఈ సభ రైతు సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. ప్రజా ప్రభుత్వం గత రెండున్నరేళ్లలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తూ రైతు పక్షపాత ప్రభుత్వంగా నిలిచిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి నాయకత్వంలో తీసుకున్న సాహసోపేత నిర్ణయాల వల్ల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని కూడా రైతులకు నష్టం కలగకుండా ప్రభుత్వం కొనుగోలు చేసిందని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన చెల్లింపులను వారం రోజుల్లోనే రైతుల ఖాతాల్లో జమ చేసి ప్రభుత్వం రైతుల పట్ల తన నిబద్ధతను చాటుకుందని పేర్కొన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కల సమన్వయంతో, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాంగం అందరూ కలిసి ఈ రైతు ఆశీర్వాద సభను రాష్ట్ర చరిత్రలో నిలిచిపోయే విజయవంతమైన కార్యక్రమంగా నిర్వహించనున్నట్లు మంత్రి వెల్లడించారు. ఇందిరమ్మ రాజ్యం లక్ష్యాలతో ప్రజా ప్రభుత్వం పేదలు, రైతులు, మహిళలు, యువత సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. కేవలం రెండేళ్లలోనే రికార్డు స్థాయిలో 72 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామని, త్వరలో మరిన్ని వేలాది ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు విడుదల చేస్తామని చెప్పారు. కోటి మంది మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ఎలాంటి అవినీతికి తావు లేకుండా లబ్ధిదారుల ఖాతాల్లోనే నేరుగా నిధులు జమ చేస్తున్నామని, గ్రామీణ ప్రాంతాల్లో 2. 5 లక్షల ఇళ్లు, పట్టణ ప్రాంతాల్లో లక్ష ఇళ్ల నిర్మాణానికి అనుమతులు మంజూరు చేసినట్లు తెలిపారు. అసంపూర్తిగా ఉన్న కాళేశ్వరం, సీతారామ ప్రాజెక్టులను పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రాష్ట్ర రహదారుల అభివృద్ధి కోసం రూ. 22 వేల కోట్లను ముఖ్యమంత్రి మంజూరు చేయడం అభివృద్ధిపై ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు. ఈ ఏర్పాట్ల పరిశీలనలో ఎమ్మెల్యేలు మట్టా రాగమయి దయానంద్, రాందాస్ నాయక్, కోరం కనకయ్య, పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకట్రావు, జారే ఆదినారాయణ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతు ఆశీర్వాద సభకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి.. రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

జిల్లావ్యాప్తంగా భారీగా తరలివచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి



ఖమ్మం, జూన్ - 28:లోకల్ గైడ్ :ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం చింతకాని మండలం జగన్నాథపురం గ్రామంలో ఈ నెల 30న నిర్వహించనున్న రైతు ఆశీర్వాద సభ ఏర్పాట్లను రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం వ్యవసాయ శాఖ కార్యదర్శి కె. సురేంద్ర మోహన్, వ్యవసాయ శాఖ డైరెక్టర్ బి. గోపి, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జిల్లా వ్యాప్తంగా రైతులు భారీ సంఖ్యలో ఈ సభకు హాజరుకానున్న నేపథ్యంలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా పూర్తి చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. సభా ప్రాంగణం, ప్రధాన వేదిక, రైతుల కూర్చునే ప్రాంతాలు, పార్కింగ్ స్థలాలు, ట్రాఫిక్ నిర్వహణ, భద్రత తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలిస్తూ అధికారులకు పలు సూచనలు చేశారు. రానున్న రెండు మూడు రోజుల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో సభకు వచ్చే రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని మంత్రి స్పష్టం చేశారు. వర్షం వచ్చినా కార్యక్రమానికి ఆటంకం కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు, నీరు నిల్వ కాకుండా అవసరమైన చర్యలు సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పార్కింగ్ సదుపాయాలు, వాహనాల రాకపోకల నిర్వహణ, రైతుల ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు, ఇతర మౌలిక సదుపాయాలపై అధికారులను అడిగి తెలుసుకుని, అవసరమైన చోట తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైరా శాసనసభ్యుడు రాందాసు నాయక్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# “ఓటు హక్కు పరిరక్షణే ప్రజాస్వామ్య పరిరక్షణ”

## “ప్రతి అర్హుడి ఓటు.. ప్రజాస్వామ్యానికి బలమైన పునాది”

“ ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు రాయికల్ శ్రీనివాస్”



( లోకల్ గైడ్ షాద్ నగర్ )ఫరూక్‌నగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాయికల్ శ్రీనివాస్ అధ్యక్షతన, కేంద్ర ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో భాగంగా అన్నారం గ్రామంలో నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పరిశీలించారుఈ సందర్భంగా సంబంధిత అధికారులతో మాట్లాడిన ఆయన, సర్వే పురోగతి, కొత్త ఓటర్ల నమోదు, వివరాల సవరణ, ప్రజల భాగస్వామ్యం తదితర అంశాలపై సమగ్రంగా ఆరా తీశారు. ఓటరు జాబితాలో అర్హులైన ప్రతి ఒక్కరి పేరు తప్పకుండా నమోదయ్యేలా అధికారులు, బూత్ స్థాయి సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారుఈ సందర్భంగా రాయికల్ శ్రీనివాస్ మాట్లాడుతూ....“ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే గొప్ప ఆయుధం ఓటు హక్కు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువకుడు, యువతి తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకొని దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలి. కొత్త ఓటర్ల నమోదుతో పాటు, ఓటరు జాబితాలో ఉన్న పొరపాట్ల సవరణ, చిరునామా మార్పులు, పేర్ల చేర్పులు వంటి అంశాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి” అని అన్నారు.అలాగే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఆయన పిలుపునిస్తూ, “ప్రతి బూత్‌లో కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి అర్హత ఉన్న ప్రతి పౌరుడిని ఓటరుగా నమోదు చేయించాలి. అర్హత కలిగిన ఒక్కరి పేరు కూడా ఓటరు జాబితా నుంచి మిస్ కాకుండా క్షేత్రస్థాయిలో బాధ్యతాయుతంగా పనిచేయాలి. బలమైన ఓటరు జాబితానే బలమైన ప్రజాస్వామ్యానికి పునాది” అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఇన్‌చార్జులు జితేందర్ రెడ్డి, కరుణాకర్, బాదేపల్లి సిద్ధార్థ, గ్రామ సర్పంచ్ లావణ్య రామకృష్ణ, ఉప సర్పంచ్ శివశంకర్ యాదవ్, మాజీ సర్పంచ్ రాములు గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రఘు గౌడ్, రాములు యాదవ్, దేవేందర్ గౌడ్, ప్రశాంత్ గౌడ్, గ్రామ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, బూత్ స్థాయి ప్రతినిధులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# జిల్లాలో పల్స్ పోలియో కార్యక్రమం ప్రారంభం

ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలి: ఎంపీ రఘునందన్ రావు, కలెక్టర్ హైమావతి



లోకల్ గైడ్ సిద్దిపేట, జూన్ 28: సిద్దిపేట పట్టణంలోని నాసర్‌పుర పట్టణ ఆరోగ్య కేంద్రంలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని మెదక్ పార్లమెంట్ సభ్యుడు ఎం. రఘునందన్ రావు ప్రారంభించారు. ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆయన, ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. రెండు పోలియో చుక్కలు చిన్నారుల ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు రక్షణగా నిలుస్తాయని తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ కే. హైమావతి కూడా కార్యక్రమంలో పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. 1995 నుంచి దేశవ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోందని పేర్కొన్నారు. జిల్లాలో ఐదేళ్లలోపు 94,321 మంది అర్హులైన చిన్నారులకు పోలియో చుక్కలు వేయడానికి 568 పోలియో కేంద్రాలు, 32 ట్రాన్సిట్ పాయింట్లు, 37 మొబైల్ బృందాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, ఇటుక బట్టీలు, క్వారీలు, వలస కార్మికులు నివసించే ప్రాంతాల్లోని చిన్నారులకు ప్రత్యేక మొబైల్ బృందాల ద్వారా పోలియో చుక్కలు వేస్తామని చెప్పారు. ఈరోజు కేంద్రాలకు రాని చిన్నారులకు జూన్ 29, 30 తేదీల్లో ఆశా, అంగన్‌వాడీ, ఆరోగ్య కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలు వేస్తారని తెలిపారు.జిల్లాను పూర్తిస్థాయి పోలియో రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, విద్యాశాఖ, ఐసీడీఎస్, గ్రామపంచాయతీలు, ఇతర శాఖలు వైద్య ఆరోగ్యశాఖకు సహకరించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సీహెచ్ ధనరాజ్, ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ దీప్తి ప్రియాంక, డాక్టర్ వినోద్, డిప్యూటీ డీఎంహెచ్‌వోలు డాక్టర్ మహేందర్ రెడ్డి, డాక్టర్ శ్రీకాంత్ యాదవ్, డెమో నవీన్ కుమార్, హెచ్ఈ సత్యనారాయణతో పాటు వైద్య, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# బాల సదనంలో పిల్లలకు పూర్తి సౌకర్యాలు

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)బాల సదనంలో పిల్లలకు అవసరమైన వసతి,భోజనం,ఇతర సౌకర్యాలు కల్పించినట్లు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు.ఆదివారం జిల్లాలోని నస్పూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బాలసదనం భవనాన్ని మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు,జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్,మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని



మధుకర్,డిప్యూటీ మేయర్ సల్లా రమ్య,ఇతర అధికారులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతు మిషన్ వాత్సల్య పథకంలో 1కోటి 34లక్షల 93వేల రూపాయల వ్యయంతో బాలసదనం భవన నిర్మాణం చేపట్టి అతి తక్కువ సమయంలో పూర్తిచేసి వినియోగంలోకి తీసుకువచ్చినట్లు తెలిపారు.బాలసదనంలో 60మంది పిల్లలకు అవసరమైన సౌకర్యాలు,ఫర్నిచర్,వసతి గదులు,మూత్రశాలలు ఇతర కల్పించామని,వాచ్ మెన్,వంట మనిషి ఇతర సిబ్బందిని నియమించినట్లు తెలిపారు.బాల సదనంలో వసతి పొందుతు అర్హత గల బాలికలను కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలకు పంపించి విద్య అందిస్తామని తెలిపారు.బాల్యవివాహాల బాధితులు,లైంగిక వేధింపులకు గురైన పిల్లలు,అనాధలు,నిరాశ్రయులు,సంరక్షణ అవసరం ఉన్న పిల్లలకు సురక్షిత ఆశ్రయం కల్పించనున్నట్లు తెలిపారు.సంరక్షణ,విద్య,వైద్య సేవలు,కౌన్సిలింగ్,పునరావాస సేవలు అందిస్తామని తెలిపారు.అదేవిదంగా మంచిర్యాల ఎమ్మెల్యే మాట్లాడుతు అనాధలు,నిరుపేద పిల్లల సౌకర్యం కోసం ప్రభుత్వ ఆధ్వర్యంలో బాలసదనం ఏర్పాటు చేయడం జరిగిందని,పిల్లలకు ఎల్లప్పుడు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తు వారి పోషణ చూడనున్నట్లు తెలిపారు.బాలికలకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తామని,బాలసదనం పిల్లలకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు.మంచిర్యాల నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడం అందరి సమిష్టి కృషితోనే సాధ్యపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బాలల సంరక్షణ సమితి అధికారులు,బాలసదనం నిర్వాహకులు,సంబంధిత అధికారులు,వివిధ డివిజన్ల కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యవారి పేట లో ఘనంగా గ్రామ దేవతల పండుగ



వాజేడు, లోకల్ గైడ్ ప్రతినిధి :- వాజేడు మండల పరిధిలోని అయ్యవారిపేట గ్రామ పంచాయతీ లో ఆదివారం పోచమ్మ (గ్రామ దేవతల), పండుగను ఘనంగా నిర్వహించారు. వర్షాలు పడగానే వ్యవసాయ పను లకు సన్నద్ధం కావడం కోసం ముందస్తుగా ఈ పం దుగను నిర్వహిస్తారు. అదే విధంగా గ్రామంలోనికి ఎలాంటి దుష్టశక్తులు రాకుండా ఉండటం, పంటలు పుష్కలంగా పండటం కోసం తమ సంప్రదాయ పద్ధతుల్లో ఈ పండుగను చేపడుతారు. గ్రామ దేవతల గుడి వద్ద మొక్కులు చిన్న పూజల అనంతరం పండుగ నిర్వహిస్తున్న గ్రామస్తులు తీసుకువెళ్లి గ్రామాల చివరలో ఉంచారు. అనంతరం మొక్కులను సమర్పించి పంటలు పుష్కలంగా పండాలని కోరుకున్నారు.సందర్భంగా పోచమ్మ తల్లి గ్రామస్తులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. అయ్యవారిపేట గ్రామంలో ఒక సంవత్సరాల ఒక్కసారి పోచమ్మ తల్లి ఘనంగా నిర్వహిస్తుంటారు. మహిళలు ఎంతో భక్తి శ్రద్ధలతో ఒక్క పొద్దులు ఉంటూ పోచమ్మ తల్లి నిర్వహిస్తూ ఉంటారు. గ్రామంలోని గొడ్డు గోదా బాగుండి, పాడి పంట మంచిగా పొండాలని గ్రామం సుభిక్షంగా ఉండాలని పోచమ్మ తల్లి బోనాలను నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రతి అర్హుడి ఓటు నమోదయ్యే వరకు అప్రమత్తంగా ఉండాలి

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రాయికల్ శ్రీనివాస్





“ప్రతి అర్హుడి ఓటు... ప్రజాస్వామ్యానికి బలం -- ప్రతి ఓటరిని జాబితాలో చేర్చడమే మనందరి లక్ష్యం”

“ఓటు హక్కు పరిరక్షణలో కాంగ్రెస్ అప్రమత్తం... అర్హులైన ఒక్క ఓటరూ మిస్ కాకూడదు’

’( లోకల్ గైడ్ షాద్ నగర్ )ఫరూక్‌నగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాయికల్ శ్రీనివాస్ అధ్యక్షతన, భారత ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో భాగంగా చించోడు గ్రామంలో కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పరిశీలించారు.ఈ సందర్భంగా సంబంధిత అధికారులు, బూత్ లెవల్ అధికారులు ( బి ఎల్ ఓ లు), బూత్ లెవల్ ఏజెంట్లు ( బి ఎల్ ఎ లు)తో మాట్లాడి సవరణ ప్రక్రియ పురోగతిని సమీక్షించారు.ఈ సందర్భంగా రాయికల్ శ్రీనివాస్ మాట్లాడుతూ...ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటు హక్కే మూలస్తంభమని, అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు హక్కు పరిరక్షణకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త బాధ్యతాయుతంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాన్ని అత్యంత పారదర్శకంగా, నిష్పాక్షికంగా నిర్వహించి, అర్హులైన ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి మిస్ కాకుండా చూడాలని సూచించారుజూలై 24 వరకు కొనసాగనున్న ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో ప్రతి బూత్‌ను క్షుణ్ణంగా పరిశీలించి, జూలై 30న విడుదల కానున్న డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాలో ఎలాంటి లోపాలు లేకుండా ఇప్పటి నుంచే అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు.బూత్ లెవల్ అధికారులు ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలు సేకరిస్తున్నందున ప్రజలు పూర్తి సహకారం అందించాలని, కొత్తగా అర్హత పొందిన యువ ఓటర్లు తప్పనిసరిగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని, చిరునామా మార్పులు, పేర్ల సవరణలు, ఇతర వివరాల మార్పులను వెంటనే నమోదు చేయించుకోవాలని సూచించారు. అలాగే బూత్ లెవల్ ఏజెంట్లు ( బి ఎల్ ఎ లు), పార్టీ నాయకులు ప్రతి కుటుంబాన్ని సంప్రదించి అర్హులైన ప్రతి ఓటరు జాబితాలో ఉండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారుఓటర్ల జాబితాలో పేరు లేకపోవడం, వివరాల్లో పొరపాట్లు లేదా ఇతర లోపాలు గుర్తించిన వెంటనే ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకెళ్లి సరిచేయించాలని, ప్రతి బూత్‌లో పార్టీ నాయకులు, బూత్ కమిటీలు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి ప్రజల రాజ్యాంగబద్ధమైన ఓటు హక్కును కాపాడాలని పిలుపునిచ్చారు.“ఓటు హక్కు ప్రతి భారత పౌరుడికి రాజ్యాంగం కల్పించిన అత్యంత విలువైన ప్రజాస్వామ్య హక్కు. ఆ హక్కు ఒక్కరికీ కూడా దూరం కాకుండా చూడడం మనందరి బాధ్యత” అని రాయికల్ శ్రీనివాస్ స్పష్టం చేశారుఈ కార్యక్రమంలో ఎస్ ఐ ఆర్ మండల ఇన్చార్జిలు జితేందర్ రెడ్డి, కరుణాకర్, బాదేపల్లి సిద్ధార్థ, చించోడు గ్రామ సర్పంచ్ ఆర్. శ్రీనివాస్, ఎండి బాబా, శ్రీధర్, శ్రీధర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, ఎన్. రాజు, ప్రసాద్, శ్యాంప్రసాద్, జగదీష్, శేఖర్, రాజేందర్ రెడ్డి, రఘురాం, గిరిధ, గౌస్, ఆర్. శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# : ఘనంగా మాజీ జాయింట్ రిజిస్టర్ పుట్టినరోజు వేడుకలు.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)ఉస్మానియా యూనివర్సిటీ మాజీ జాయింట్ రిజిస్టర్ ఉప్పరి ఎల్లేష్ పుట్టినరోజు వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జన్మదిన వేడుకలకు ఆర్ట్స్ కాలేజ్ వైస్ ప్రిన్సిపల్ కొండ నాగేశ్వరరావు,ఉస్మానియా యూనివర్సిటీ చీఫ్ వార్డెన్ కురిమల శ్రీనివాస్,మాల మహానాడు చైర్మన్ మందాల భాస్కర్,ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర సహకార్యదర్శి గ్యార నరేష్ ముఖ్య అతిథులుగా పాల్గొని ఎల్లేష్ సేవలను కొనియాడారు.

# మూఢవ వార్డులో పల్స్ పోలియో విజయవంతం కు



నారాయణపేట జూన్ 28:నారాయణపేట పట్టణంలోని మూడవ వార్డులో పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం అయింది.చిన్నారికి మున్సిపల్ వార్డు కాకర్ల నారాయణమ్మ పోలియో చుక్కలు వేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెండు పోలియో చుక్కలతో సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందన్నారు.ప్రతి ఒక్కరు తమ 0బి 5 సంవత్సరాల వయసు గల పిల్లందరికీ పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజం నిర్మించేందుకు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# మానవత్వం చాటిన వాకర్స్ అసోసియేషన్...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని టేకులబస్తికి చెందిన ఆటో డ్రైవర్ కాటం రవికుమార్ భార్య స్రవంతి గత కొద్ది రజులుగా అనారోగ్యం పాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.ఆమెకు వచ్చిన వ్యాధికి చికిత్స చేయాలంటే పెద్ద ఖర్చుతో కూడుకోవడంతో బాధితులు పలువురు సహాయం కోరారు.ఈ విషయమై సమాచారం తెలుసుకున్న బెల్లంపల్లి పట్టణ తిలక్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పలువురి దాతల ద్వారా విరాళాలు సేకరించారు.వారిలో ముడిమడుగుల శంకర్ 5000,నాతరి స్వామి 3000,మహేందర్ చౌదరి1500,రంగ రామన్న 1200,ఎలక వెంకటేశ్వర్1000,శ్రీనివాస్ రాజు1000,దత్తాత్రేయ ట్రేడర్స్1000,బాల నాందేవ్ 600,రత్నం రాజం500,కంటెవాడ నాగేష్ కుమార్ 500,పాత భాస్కర్ 500,కుమ్మరి కుంట శ్రీనివాస్500,కలవేని నరసయ్య 500,గైని మల్లేష్ 500,సారం నర్సయ్య 500,బోనగిరి సుగుణాకర్ 500,గంట శ్రీనివాస్ 500,ఏనుగు నరేష్ 500,గరిగె రాజ్ కుమార్ 500,రామోజీ లక్ష్మణ్ చారి 500,కజ్జం రమేష్ 500,గెల్లి జయరాం యాదవ్ 500,పాండు 500,భోగ శ్రీనివాస్ 200,భీమిని కనకయ్యగౌడ్200,దేవరకొండ చంద్రశేఖర్ 200,గరిగె వేణు గోపాల్ 200,నాగుల లింగయ్య 200,ముత్తె వెంకటరాజం 200,డోలి సుకుమార్ 200,మెరుగు నరసింహ స్వామి 200,రత్నం ఐలయ్య 200లు అందజేసారు.కాగా ఆమెకు ఆపరేషన్ ఖర్చు 5లక్షలు అవుతాయని డాక్టర్లు చెప్పడంతో అంత స్థోమత లేక దాతల సాయం కోసం ఎదురుచూస్తున్న కుటుంబ సభ్యులకు వాకర్స్ అసోసియేషన్ సభ్యులు 33వేల 6వందలు అందజేశారు.దాతలు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# మత్స్యకారులకు వెంటనే

## ఉచిత చేప పిల్లలు, సబ్సిడీ వాహనాలు ఇవ్వాలి

లేకుంటే అసెంబ్లీ ముట్టడిస్తాం: కొరివి తిరుపతి ముదిరాజ్



లోకల్ గైడ్ సిద్దిపేట జూన్ 28: రాష్ట్రంలో గత రెండేళ్లుగా మత్స్యకారులకు ఉచిత చేప పిల్లలు, సబ్సిడీ వాహనాలు అందించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని ముదిరాజ్ హక్కుల పోరాట సమితి నాయకుడు కొరివి తిరుపతి ముదిరాజ్ ఆరోపించారు.ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రిగా కేసీఆర్, నీటిపారుదల శాఖ మంత్రిగా హరీష్ రావు మిషన్ కాకతీయ, కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా చెరువులను అభివృద్ధి చేసి, ఉచిత చేప పిల్లల పంపిణీతో మత్స్యకార కుటుంబాల ఆర్థికాభివృద్ధికి తోడ్పడ్డారని తెలిపారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రెండేళ్లుగా ఉచిత చేప పిల్లలు పంపిణీ చేయకపోవడంతో పాటు సబ్సిడీ వాహనాలు కూడా ఇవ్వకుండా మత్స్యకారుల జీవనోపాధిని దెబ్బతీస్తోందని విమర్శించారు.ప్రభుత్వం ఈ ఏడాది జూలై నెలలోనే రాష్ట్రంలోని అన్ని చెరువులు, చెక్‌డ్యామ్‌లలో ఉచిత చేప పిల్లలను విడుదల చేయాలని, సబ్సిడీ వాహనాలను వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం చేప పిల్లల పంపిణీ చేయలేని పరిస్థితిలో ఉంటే ఆ నిధులను నేరుగా మత్స్యశాఖ సహకార సంఘాల ఖాతాల్లో జమ చేయాలని కోరారు. తమ డిమాండ్లు నెరవేర్చకపోతే అసెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరించారు.

# పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం

## అదనపు కలెక్టర్ భుజంగరావు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), జూన్ 28 :ఐదేళ్లలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజాన్ని నిర్మాణానికి కృషి చేయాలని అదనపు కలెక్టర్ వి.భుజంగరావు పిలుపునిచ్చారు. ఆదివారం నిజామాబాదు జిల్లా కేంద్రంలోని దుబ్బ పట్టణ ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ లాంఛనంగా ప్రారంభించి చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో నిర్దేశించిన లక్ష్యం మేరకు ప్రతి ఒక్క చిన్నారికి పోలియో చుక్కలు వేయాలన్నారు. ా నుంచి 5 సంవత్సరాల లోపు ఉన్న చిన్నారులందరికీ తప్పకుండా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు సూచించారు. జిల్లాలో ఎంతమంది చిన్నారులు ఉన్నారు? అవసరమైన డోసుల వాక్సిన్ అందుబాటులో ఉందా అని ప్రోగ్రామ్ అధికారిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ ఉమారాణి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రాజశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# 4లక్షల 40వేల విలువైన

## సింగరేణి పైపులు స్వాధీనం...6గురిపై కేసు నమోదు.

మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియా సింగరేణికి సంస్థకు చెందిన 4లక్షల 40వేల విలువైన ఐరన్ పైపులు అక్రమ రవాణా చేస్తున్న సింగరేణి సంస్థ సివిల్ సూపర్ వైజర్,స్క్రాప్ వ్యాపారి సహా ఆరుగురు అరెస్టు చేసినట్లు శ్రీరాంపూర్ సిఐ అశోక్ తెలిపారు.సిఐ తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 25న సింగరేణి సివిల్ కార్యాలయానికి చెందిన సుమారు 4లక్షల 40వేలవిలువైన110ఐరన్ పైపులను ఎటువంటి అనుమతులు లేకుండా వాహనంలో లోడ్ చేసి తరలిస్తున్నారనే విషయమై జెట్టి నాగమల్లేశ్వరరావు అనే వ్యక్తి ఫిర్యాదు మేరకు శ్రీరాంపూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.దర్యాప్తులో భాగంగా సింగరేణి సివిల్ సూపర్ వైజర్ గంగల్ల సందీప్ సింగరేణి సంస్థ నుండి ఎలాంటి అధికారిక అనుమతులు లేకుండానే తనకు పరిచయం ఉన్న స్క్రాప్ వ్యాపారులతో కుమ్మక్కై,ఎవరికీ అనుమానం రాకుండా ఐరన్ పైపులను వాహనంలో లోడ్ చేసి అక్రమంగా తరలించినట్లు పోలీసులు గుర్తించారు.ఐరన్ పైపులతో పాటు వాటిని తరలిస్తున్న డీసీఎం వాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.సింగరేణి సంస్థ సివిల్ సూపర్ వైజర్ గంగల్ల సందీప్,ప్రైవేట్ సివిల్ ఆఫీస్ ఉద్యోగి ముప్పు రాజు,డీసీఎం వాహన డ్రైవర్ మహమ్మద్ హకీమ్,తూర్పటి జంపయ్య,చింతల సమ్మయ్య,బత్తిని నరేష్ గౌడ్ లపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరచగా న్యాయమూర్తి ఆదేశాల మేరకు వారిని రిమాండ్ కు తరలించినట్లు సిఐ తెలిపారు.

# సీఎం సభకు మిడ్జిల్ సిద్ధం..

## సభవేదిక, హెలిప్యాడ్ స్థలాల పరిశీలన

మిడ్జిల్ జూన్ 28(లోకల్ గైడ్ ):ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో మిడ్జిల్ మండల కేంద్రంలో నిర్వహించనున్న బహిరంగ సభ ఏర్పాట్లను ఎస్పీ జానకి, డీఎస్పీ వెంకటేశ్వర్లు, సీఐ కమలాకర్, ఎస్సై శ్రీనివాస్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం సంయుక్తంగా పరిశీలించారు.ఇండియన్ పెట్రోల్ బంక్ వెనుక భాగంలోని వెల్జాల్ రోడ్డును సభా వేదికగా ప్రతిపాదించి అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అలాగే మండలకేంద్రం నుండి మర్ల బాయి తండా వెళ్లే రోడ్డు సమీపంలో హెలిప్యాడ్ స్థలాన్ని సందర్శించి భద్రతా ఏర్పాట్లు, రాకపోకల మార్గాలు, వాహనాల పార్కింగ్‌కు అనువైన ప్రాంతాలను గుర్తించారు. సభకు పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, అత్యవసర సేవలు, భద్రతా చర్యలపై సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.రానున్న నాలుగో తేదీన నిర్వహించనున్న ముఖ్యమంత్రి సభకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\\\